


# బామ్మ చెప్పిన
# బంగారు నీతి కథలు

శైలి



# బామ్మ చెప్పిన

# బంగారు నీతికథలు




**శ్రీ షణ్ముఖేశ్వరి ప్రచురణలు**

28-3-51, అరండల్‌పేట, విజయవాడ - 2.

ఫోన్ : 2434320, సెల్ : 94401 72936

**BAMMA CHEPPINA**
**BANGARU NEETHI KHADALU**

Written by :
**SHAILI**

Publisher

1st Edition :
**APRIL, 2013**

Price : **60/-**

Cover Design & Type Setting :
**Madhulatha Graphics,**
Vijayawada-2

Printer :
**Vijaya Santhi Offset Printers,**
Vijayawada.

Published by :
**Sree Shanmukeshwari Prachuranalu**
28-3-51, Sanjeevaiah Colony,
Arundalpet, Vijayawada - 520 002
Ph : 2434320 (O) Cell : 94401 72936

# కథల్లోకి వెళ్ళేముందు ఒక్క నిముషం...!

డియర్ రీడర్స్...!

కథలంటే చెవులుకోసుకోనిదెవరు? పళ్లురాని పాపాయి నుండి పళ్ళురాలిన తాతాయి దాకా కథలంటే అందరికీ ఇష్టమే. చందమామ కథలు వింటూ పాలబువ్వ తింటాననంటుంది పాపాయి, రాకుమారుడు, రాకుమార్తె కథలు చెప్తేనే జడ వేయించుకుంటాననంటోంది. బడికెళ్ళే అమ్మాయి, నవల తీసుకొస్తేనే వంట చేస్తా నంటుంది. అర్ధాంగి, సిన్మాకి పంపిస్తానంటేనే పప్పు ఒరుబ్బుతానంటోంది. పనిమనిషి, పురాణం చదవందే నిద్రరాదంటుంది. బామ్మ, డైలీ సీరియల్ ప్రచురిస్తున్న వార్తాపత్రికనే కొంటానంటాడు రీడర్...ఇలా మన నిత్య జీవితంలో ఓ భాగమైపోయిందీ కథ. తెలుగుకథది ఓ ప్రత్యేకత, కథ ఎప్పుడు పుట్టిందో...ఎలా పుట్టిందో చెప్పడం కష్టమే. కారణం మనిషికున్నంతా చరిత్రవుంది కథకి.

కథ విననివాడు, కథ చెప్పలేనివాడు, మనదేశంలో భూతద్దంతో వెదికినా దొరకడు, ఆరోజు పుస్తకాల్లో మూలుగుతున్న కథలు పూర్వం నాయికలపై ఆడేవి. నిజానికి మనసులో నిలిచేకథ. మనసుకి హత్తుకుపోయేదే కథ. కథకి కొలతలు, కొలమానాల్లేవు. ఎవరి పద్ధతిలో వాళ్ళురాస్తారు. ఒక్కొక్కరూ ఒక్కోవిధంగా ఆకట్టుకుంటారు. కొందరు రైటర్ ప్రతిపాదించే విషయం, పట్టుకున్న సిద్ధాంతం మనకినచ్చినా, వారిశైలి, కథాకధనం లేదా శిల్పం మనలను ఆకట్టుకుంటుంది. కథలు వ్రాయడం చాలా సులభం అనుకొంటారు. కొందరు, ఉదయాన్నే ఓ కథ, మధ్యాహ్నానికో కథ. రాత్రికి మరొకటిరాసి పారేయగల మహానుభావులున్నారు, కానీ ఒకటి మాత్రం నిజం. మనమెంత తేలిగ్గా వ్రాస్తే అంత తేలికగానే వుంటుంది కథ. కారణం కథలు వ్రాయడం సులభమేకావచ్చు. కానీ, వ్రాస్తే అంత తేలికగానే వుంటుంది కథ. కారణం కథలు వ్రాయడం సులభమేకావచ్చు. కానీ, మంచికథలు వ్రాయడం మాత్రం కాదు. అదోతపస్సు, దానిపై నిరంతరపఠనం, పరిశీలనా, లేఖనం  అవసరం.

కథని ఏ విధంగా మల్చుకోవాలన్నా మల్చుకోవచ్చు. అందులో నుండి కన్నీటిని దించవచ్చు. మంటలురేపవచ్చు. పాఠకులతో కితకితలు పెట్టించవచ్చు. కథ రచనలోని మంత్రరహస్యాన్ని ఏ గురువు బోధించినా కథారచనకి శీలం అబ్బే విద్యకాదు. ఎక్కాలొస్తే లెక్కలు వస్తాయనుకోవడం ఎంతభ్రమో ఇదీ అంతే! దానికై అంతర్మధనం కావాలి. అహోరాత్రుళ్ళు తపించాలి. ఆ తపస్సుల్లోంచి అంతరంతాల్లోంచి పుట్టి, పుష్పించి పరిమళించ్చే ఊనమే కథ.

నేను వ్రాసిన ఈ కథల్లో ఏ ఒక్కటైనా పాఠకుల్ని ఆకట్టుకోగలిగితే మనస్సుకు హత్తుకోగలిగితే నేను ఈ కృషి సఫలంగా భావిస్తాను, సహృదయులైన పాఠకుల నుండి విమర్శకుల నుండి సలహాల్ని విమర్శలను, అభిప్రాయాలను కోరుకుంటూ...

కళాన మనస్సులతో..

**మీ శైలి**

# విషయసూచిక


వ.నెం. కథపేరు .............. పేజీనెం


1. రాజ్య రక్షణ .......................... 5
2. గడ్డిపువ్వుల విలువ .................. 7
3. అంతామన మంచికే ............... 8
4. పరిష్కారం .......................... 9
5 తెలివి.............................. 11
6 ప్రేతాత్మతెచ్చిన మార్పు .......... 13
7. దానఫలం........................ 14
8. సమర్పణ.......................... 16
9. చల్లని దీవెనలు .................... 17
10. చెడిన యువత .................... 19
11. దేవుడున్నాడు ...................... 21
12. స్నేహమంటే! ...................... 22
13. దురాశ........................... 23
14. ప్రత్యక్షదైవాలు ..................... 24
15. మార్పు ........................... 26
16. గాడిద సలహా .................... 27
17. రాంబాబు-రామచిలుక ........... 29
18. ప్రేమించి-సాధించు ............... 30
19. నిజాయితీ విలువ ................ 32
20. పేరాశ............................. 33
21. చేతిలో విద్య ....................... 35
22. మానవసేవే మాధవసేవ......... 36
23. దుర్బుద్ధి .......................... 37
24. పనివాడు నేర్పిన పాఠం .......... 39
25. అదృష్టం తెచ్చిన పొట్టితనం..... 40
26. చెప్పుడుమాటలు ................. 42
27. రెండికి చెడ్డరేవడి! ................. 43
28. ఆనందబాష్పాలు ................. 44
29. స్వయంకృషి....................... 45
30. చదువుతో సార్థకత ................ 46
31. మంత్రిపదవి ....................... 48

వ.నెం. కథపేరు .............. పేజీనెం

32. చేటు తెచ్చిన అత్యాశ ............. 49
33. పరివర్తన ........................... 51
34. చెట్టుమీద పిల్లి-చెట్టు క్రింద పులి ... 52
35. ఇంటిదొంగ ......................... 54
36. మూఢనమ్మకాలు................... 55
37. మట్టిలో మాణిక్యాలు .............. 57
38. దేవునితో ఆట ..................... 58
39. వ్యాపారంలో కిటుకు ............... 59
40. గుర్రాలతో సేద్యం ................. 61
41. పెంపకం ........................... 62
42. కనువిప్పు .......................... 64
43. గొప్పలకు పోతే! .................. 65
44. మార్పు ............................ 66
45. చెరపకురా చెడెదవు ............... 67
46. తగిన శాస్తి......................... 69
47. స్వయం వరం ..................... 70
48. రాజు-సేవకుడు .................. 71
49 ఎవరు పనివారు చేయాలి ........ 73
50. ఒకే మాట ......................... 74
51 తారతమ్యం ........................ 75
52. కల్తీ పండితులు.................... 77
53. అవసరానికే నీతులు .............. 79
54. లంచం తీసుకునేవాడు............ 80
55. దెయ్యం చేసిన మేలు ............. 82
56. రాము ఔదార్యం .................... 84
57. జంటను కలిపిన దెయ్యాలు ...... 86
58. పారని పథకం ...................... 88
59. కలిప్రభావం ....................... 89
60. మతృభాష........................... 90

# రాజ్య రక్షణ

కాంచనపురాన్ని పాలించే శ్రీధరుడు ఒట్టి వ్యసనపరుడు,రాజ్యాన్ని మంత్రులకు, సేనాధిపతులకు అప్పగించి మందు, మగువలతో ప్రొద్దస్తమానం కాలం గడిపేవాడు, ప్రజా సంక్షేమాన్ని పట్టించుకునేవాడు కాదు. ఐతే రాజ్యరక్షణను మాత్రం మరువలేదు.




తన స్థితి గమనించి ఏ శత్రురాజన్నా రాజ్యంపైకి దండెత్తివస్తే దేశం గతి, తన పరిస్థితి అధోగతే అని గ్రహించి శ్రీధరుడు సైన్యాన్ని విశేషంగా పెంచాడు. దాంతో ఖజానాలోని సొమ్మంతా సైన్యం జీతభత్యాలకే సరిపోయేది. మిగిలిన కాస్త తన విలాసాలకే ఖర్చవసాగింది. ఇంకేముంది... దేశభివృద్ధి కుటుంటుపడింది. దేశాభివృద్ధి కుంటుపడింది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలన్నీ మూలపడ్డాయి. ప్రజలకు తమ కష్టసుఖాలను గురించి రాజు విన్నవించుకోవాలన్నా వీలుండేదికాదు. రాజదర్శనమే కరువైంది. రాజు రాజసభకిరావడమే మానుకున్నాడు.

ఓ సారి వర్షాభావం వల్ల దేశంలో క్షామ పరిస్థితులు ఏర్పడ్డాయి. వర్షాధార పంటలు వేసిన రైతులు చెరువులో నీళ్ళు చాలకపోవడంతో అందివచ్చిన పంటకాస్త ఎండిపోవడంతో అప్పులపాలయ్యారు. తిండిగింజల్లేక అలోలక్షణా అంటూ ఆకలి దప్పులతో అలమటించసాగారు. పొట్టచేతపట్టుకుని పొరుగు దేశాలకు వలసపోసాగారు. చేతివృత్తులవారు సైతం తగిన పనుల్లేక పరాయి దేశాలకు పరుగులు తీయసాగారు. కళాకారులు శ్రమకి ఆదరణ లేక పొరుగు దేశాలకు వెళ్ళసాగారు.

అదే సమయంలో అవినీతిపరులైన అధికారులు ప్రజలపై పన్నులభారం పెంచి వేధించసాగారు. వారికున్న ఆస్తిపాస్తి, గొడ్డుగోడలను పన్నుల క్రింద తీసుకునిపోతున్నారు. దాంతో రాజదర్శనం కరువైన ప్రజలు మహామంత్రి నాశ్రయించి "మంత్రివర్యా! మీరే మా కష్టాలను తొలగించగల సమర్థులు. పన్నులభారం నుండి కాపాడండి, రాజుగారి దృష్టిని ప్రజాసంక్షేమం వైపు మరలించండి. ఏముందని ఈ దేశంలో సుఖంగా బ్రతకగలం? మీరే ఆలోచించండి. నదీజలాలను పంటపొలాలవైపు మళ్ళించే ప్రయత్నాలు అసలే జరుగలేదు. విద్యా, వైద్య సౌకర్యాలుగానీ, రవాణా సౌకర్యాలుగానీ, పారిశుద్ధ్య పరిస్థితులు గానీ చక్కబడలేదు. రైతులు పంటలు పండక అల్లాడుతుంటే, కళాకారులు, వృత్తిపనివారు ఆదరణలేక మ్రగ్గిపోతున్నారు. కొందరైతే దేశం వదిలి పోతున్నారు కూడా", అని అందరూ కన్నీళ్ళు పెట్టుకున్నారు.

ప్రజలు కష్టాలను అర్థం చేసుకున్న మంత్రి ఎలాగైనా మహారాజు దృష్టికి వారి సమస్యలను తీసుకురావాలని ఆక్షణమే నిర్ణయించుకున్నాడు. సమయం కోసం ఎదురు చూడసాగాడు. ఆ సమయం కూడా రానేవచ్చింది. ఓ రోజు మహారాజు ఏదో అంతరంగిక వ్యవహారం గురించి చర్చించడానికి మంత్రిని పిలిచాడు, అదే అదునని మంత్రి "మహారాజా! ప్రజల ప్రజాసంక్షేమ కార్యక్రమాలను తమరు అసలు పట్టించుకోవట్లేదని వాపోతున్నారు" అన్నాడు.

మరుక్షణం కోపోద్రిక్తుడైనా రాజు మంత్రీ! నీకు మతిగానిపోలేదు కదా, ప్రజాసంక్షేమం కోసమేకదా సైన్యాన్ని విపరీతంగా పెంచాను. ఎలాంటి చోరభయం గాని, శత్రుభయంగాని లేకుండా ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారు. ఇంతకు మించిన ప్రజాసంక్షేమం ఏముంది? రాజుకి ప్రజారక్షణే ముఖ్యమని తెలుసుకో! అదెలాగో కలిగించాను కదా! ఈ ప్రజలను ఎవరూ తృప్తి పరచలేరు. దేవుడైనా ఇస్తూపోతే మరీ మరీ అడుగుతారు" అన్నాడు మారు మాట్లాడలేదు మంత్రి కాలమే రాజులో మార్పుతేవాలి. తొందరిపడితే ఏ పనీ సజావుగా కాదు అనుకున్నాడు మనసులో.... బుద్ధిగామేతవెయ్యి" అన్నాడు కోపంగా అంతే! తప్పు తెలుసుకున్న మహారాజు రాజ్యరక్షణతోపాటు ప్రజాసంక్షేమం కార్యక్రమాలను చేపట్టాడు. దాంతో ప్రజలు సుఖించారు. రాజులో మార్పుకి కారణమైన పశువులదొడ్డి తండ్రికొడుకుల పాత్రలు మంత్రి సృష్టే అని ఎవరికీ తెలియదు.

# గడ్డిపువ్వుల విలువ

మాస్టార్‌గా పనిచేసే రవికి చిన్నప్పట్నుండి పూలమొక్కలను పెంచడమంటే ఎంతో ఇష్టం. సంతలో ఎప్పటికప్పుడు దొరికే వివిధ రకాల పూలమొక్కల్ని తెచ్చి, ఇంటిముందు భాగంలో ఖాళీస్థలంలో నాటి, ప్రతీమొక్కకి ప్రత్యేకపాదునివేసి,



నీరుపోసి, ఎరువువేసేవాడు. చీడాపీడాసోకకుండా అప్పుడప్పుడు తగిన మోతాదులో పురుగు మందులను పిచికారి చేసి వాటిని కంటికి రెప్పలాగకాపాడేవాడు.

గులాబీ, సంపెంగ, నందివర్ధనం, కనకాంబరం, బంతి, చేమంతిపూలతో కలనేతగా శోభాయమానంగా వుండేదావనం. ఇంటిచుట్టూవున్న ప్రహారిగోడ ఆ పూల మొక్కలకు రక్షణవలయం లాగా నిలిచింది. రోజూ సాయంత్రం వేళ రవి తోటమధ్యన కూర్చీవేసుకుని ఆహ్లాదకరమైన ఆ వాతావరణంలో గడిపేవాడు. చిరుగాలికి పూలమొక్కలన్నీ తలలూపుతుంటే వాటినుండి వెలువడే సుగంధ పరిమళాలను ఆస్వాదిస్తూ తన్మయత్వంలో మునిగిపోయేవాడు. దాంతో రవిలో కించిత దర్పం కూడా చోటుచేసుకుంది.

అన్ని రకాల పూలతోపాటు యాధృచ్ఛికంగా కొన్ని గడ్డిపూలు కూడా వికసించాయి. రవి వాటినిచూసి వెంటనే పీకిపారేశాడు. కొద్దిరోజులకు అవి తిరిగి యధాస్థానంలో మొలిచాయి. ఆకర్షణీయమైన రకరకాల పూలమధ్య అందం, ఆకర్షణ, పరిమళం లేని

ఆ గడ్డిపూలు నిష్ప్రయోజనమని తలచి రవి మళ్ళీ వాటిని పేకేశాడు. కొద్దిరోజులకు గడ్డిపూలు మళ్ళీపూశాయి. ఈసారి వాటిని సమూలంగా నాశనం చేయాలనుకున్నాడు. రవి వ్రేళ్ళతో సహా పీకి పారేస్తుండగా ఓ వృద్ధుడు తన మనవడి కాలికిగాయమై రక్తస్రావంతో కుంటుతూ తీసుకెళ్తున్నాడు. రవి పీకిరోడ్డుమీద పడేసిన చెట్టును చూసి దాని ఆకుల్ని త్రుంచి నలిపి వచ్చిన రసాన్ని మనవడిగాయంపై పిండాడు. దాంతో రక్తస్రావం ఆగిపోయింది. తన మనవడ్ని వెంటబెట్టుకుని రవి దగ్గరకెళ్ళి "ఏమండీ! మీతోట చాలాబాగుంది. మీ తోటలో నుండి మీరు పీకిపారేసిన మొక్కల ఆకులు రక్తగాయాలకు బాగాపనిచేస్తాయి" అన్నాడు. అప్పు రవి "ఆ మొక్కపూలు వాసన, అందంలేనివని పీకిపారేస్తున్నాను. ఇప్పుడుమీరు ఆకులు రక్తగాయాలకు బాగా పనిచేస్తాయని రుజువుచేశారు. దీనివల్ల సృష్టిలో ఏ వస్తువు వృధాగాలేవని ఇప్పుడే గ్రహించాను" అన్నాడు.

ఆ రోజునుండి రవి మిగతా పూలతో పాటు గడ్డిపూల మొక్కలను కూడా తోటలో పెంచసాగాడు. దాంతో ఆ తోట మరింత అందంతో శోభాయమానంగా కాంతులు విరజిమ్మసాగింది.

# అంతా మన మంచికే...!

కోసల దేశాన్ని కీర్తివర్మ సురక్షితంగా పాలిస్తోన్న రోజులవి. ఆయనవద్ద సుబుద్ధి అనే మంత్రివుండేవాడు. రాజ్యపాలనలో రాజుకి తగిన సలహాలిస్తూ వుండేవాడు. కానీ అతడికో చిత్రమైన గుణం వుండేది. అది మాన్పించడానికే రాజు చాలా ప్రయత్నాలు చేసేవాడు. దానివల్ల తన రాజ్యానికి ఎదైనా ఆపదరావచ్చునేమో! అని ఆందోళనపడేవాడు కీరివర్మ.

మంత్రికున్న విచిత్రగుణం పోగొట్టాలనే తలంపుతో ఓ రోజురాత్రి ఎవరికి తెలియకుండా మంత్రి ఇంటివద్ద మేలు జాతి మామిడి చెట్టుని నరికించేశాడు రాజు. తెల్లారి మంత్రి తన సహజ ధోరణిలో " ప్రభూ! ఏది జరిగినా మనమంచికే అంటుంటాను కదా రాత్రెవరోమాదోడ్లో మామిడిచెట్టు నరికేశారు" అన్నాడు ఆనందంగా. "అదేంటి మంత్రీ! నిక్షేపంలాంటి చెట్టునునరికేస్తే అది మనకి మంచి ఎలా అవుతుంది?" ప్రశ్నించాడు రాజు. "అవునుప్రభూ! దాని స్థానంలో మరోచెట్టు నాటుదామని గొయ్యిత్రవ్వుతుంటే బంగారు నాణాలున్న లంకెబిందెలు దొరికాయి". అని చెప్పాడు మంత్రి అది విన్నరాజుకి పట్టుదల, కోపం పెరిగాయి. మంత్రికున్న
ఆ ఆలోచన పోగొట్టాలన్నకసి పెరిగింది.

ఓరోజు రాజు మంత్రిని తీసుకుని అడవిలో వేటకి బయల్దేరాడు. అన్ని ఏర్పాట్లు ముందుగానే చేసుకున్నాడు. మంత్రిని ముందునడవమని తాను వెనుక నడుస్తున్నాడు. అడవి దార్లో నడుస్తోన్న మంత్రిముందుగా తీయించినట్లున్నగోతిలో పడ్డాడు. గోతిలో




పడ్డ మంత్రిని చూస్తూ "ఇదీ మనమంచికేనా?" అన్నాడు నవ్వుతూ రాజు, ఔనన్నట్లు చూశాడు. మంత్రి అమాయకంగా, అంతలోనే అటుగా బందిపోటు దొంగలు రావడం చూశాడు. రాజు, శక్తి కూడాదీసుకుని పరిగెత్తాలనిచూశాడు. కానీ దొంగల వేగానికి దొరికిపోయాడు. విలువైన వస్తువులు కోసం రాజు పోరాడాడు. దొంగలు, అందిన నగలన్నీ తీసుకుని పారిపోయారు. ఈ లోగా తంటాపడి గోతిలోనుండి బైటకొచ్చిన మంత్రి రాజుని ఓదారుస్తూ "ఏది జరిగినా మన మంచికే వెధవ నగలుపోతేపోయాయి, ప్రాణాలుదక్కాయి. విలువైన నిజం తెల్సింది" అన్నాడు. ఈ సంఘటన రాజు కళ్ళు తెరిపించింది. మంత్రిని ఆర్తిగా కౌగిలించుకున్నాడు. "మనిషికి తృప్తి అవసరం. తనకి జరిగిన దానికి తృప్తిపడుతూ అది తనమంచికే అనుకుంటూ ముందుకునడుస్తూ మన కర్తవ్యాన్ని నిర్వర్తించుకోవాలి గానీ ప్రతీదానికి అసంతృప్తితో కుమిలిపోకూడదు. ఆకాశంలో చంద్రుడులేడని ఏడుస్తూ కూర్చుంటే కన్పించే చుక్కలుకూడా కనబడకుండాపోతాయి. కాదంటారా ప్రభూ!" అన్నాడు తన సహజ ధోరణి మంత్రి ఔనంటూ రాజు తలూపాడు.

# పరిష్కారం

సైన్స్ మాస్టార్‌గా పనిచేస్తున్న గోపి ట్రాన్స్‌ఫర్ మీద దువ్వ వచ్చాడు. కొడుకు తేజ ఇంటర్ చదువుతున్నాడు. కూతురు రాధ మెడిసిన్ చేస్తూవుండడం వల్ల భార్య లతను వారికి తోడుంచి వారానికోసారి భార్యపిల్లల్ని చూసి వచ్చేవాడు. దువ్వలో భోజనానికి



రామయ్య ఇంట్లో ఏర్పాటు చేసుకున్నాడు. రామయ్య శాంతమ్మలకి పిల్లలులేరు. కొద్దిరోజుల్లోనే గోపి వారిద్దరి అభిమానాన్ని సంపాదించుకున్నాడు.

గ్రామ ప్రజలెక్కువమంది వ్యవసాయదారులు, సారవంతమైన నేలలున్నప్పటికీ వ్యవసాయం పైన శ్రద్ధచూపకుండా ఇంటరుగులుపై కూర్చుని పనికిరాని రాజకీయాల గురించి మాట్లాడుకోవడం లేదా టి.వి. చూడటం, మధ్యాహ్నం 3 గంటలకు టౌన్ బస్సెక్కి ప్రక్కనున్న టౌన్‌కెళ్ళడం . ఎప్పుడో రాత్రి 11 గంటలకి ఇంటికి రావడం వారి దినచర్యగావుంది. దీన్ని గమనించిన గోపీ శాంతమ్మను అడిగాడు. “నిజమే నాయనా! ఊరు బాగాలేదు. వర్షాలు సరిగ్గా పడటం లేదు. ఆపడిన నీరు చెరువులోనికి చేరటం లేదు” అని బాధగా చెప్పిందామె. “పూడికతీయించవచ్చు కదా!” ఊర్లో పెద్ద మనుష్యులు లేరా? అనడిగాడు గోపి. “ఊర్లో అందరూ పెద్ద మనుష్యులు లేరా? అనడిగాడు గోపీ. “ఊర్లో అందరూ పెద్ద మనుష్యులే రాజకీయాలు ఊరిని రెండుగా విడగొట్టింది” చెప్పింది శాంతమ్మ. ఈ సమస్యకు తానే ఓ పరిష్కారం కనుక్కోవాలనుకున్నాడు. గోపీ మస్టారు.

మావుళమ్మతల్లి జాతరరానే వచ్చింది. ప్రతి ఇల్లు చుట్టాలతో, మిత్రులతో నిండిపోయింది. మావుళ్ళమ్మగుడిని, గ్రామాన్ని విద్యుద్దీపాలతో వేపమండపాలతో అలంకరించారు. మావుళ్ళమ్మతల్లి దర్శనానికి శాంతమ్మ రామయ్యతో వచ్చింది. పూజారి

మావుళ్ళమ్మతల్లికి హారతిస్తున్నప్పుడు శాంతమ్మగట్టిగా కేకలేస్తూ ప్రక్కనేవున్న రెండు వేపమండలందుకుని పూనకం వచ్చి ఊగిపోయింది. అక్కడున్నవారంతా ఆశ్చర్యంతో చుట్టూ గుమ్మిగూడారు. గుంపులో ఒకడు ''శాంతమ్మని మావుళ్ళమ్మతల్లి అవహించిందోయ్!" అని అరిచాడు. పూజారి శాంతమ్మకి హారతిఇచ్చి "తల్లీ! నీకేం కావాలో చెప్పుతల్లీ"! అని భయంతో నమస్కరిస్తూ అడిగాడు.

"రే....యి... నన్ను చేరువులో పాతేశారురా, నన్ను బైటికితీసి చెరువుగట్టుపై గుడికట్టించండిరా! లేదా ఈ ఊర్నే బూడిదచేస్తానురా!" అని శాంతమ్మ కళ్ళెర్రజేస్తూ అరిచింది. "శాంతించుతల్లీ! నీవు చెప్పినట్లే చేస్తాం" అని ఊరి వారంతా లెంపలేసుకున్నారు. కాసేపైన తర్వాత శాంతమ్మ నేలమీదపడిపోయి, తర్వాత లేచి ఏమీ ఏరుగనట్లు ఇంటికెళ్ళింది.

మర్నాడు ఊరు ఊరు రచ్చబండవద్ద సమావేశమై, చెరువుత్రవ్వి, మావుళ్ళమ్మను బైటకి తీయాలనుకున్నారు. రాజకీయాలు కట్టిపెట్టి చెరువు త్రవ్వేపనిని ప్రారంభించారు. ఓనెల తర్వాత పెద్దకళ్ళుపొడవైన నాలుక చెక్కిన ఓరాతి బొమ్మ బైటపడింది. ఆ దేవతే మావుళ్ళమ్మని వూరి ఊరంతా తేల్చి చెరువుగట్టుపై ప్రతిష్టించి గుడికట్టించారు. కొద్దిరోజులకే ఆ ప్రాంతంలో పెద్ద వర్షం కురిసింది. చెరువు నిండింది. గ్రామ ప్రజలు పొలం పనులు ప్రారంభించారు. ఊరు వూరందరికీ చేతినిండా పని దొరికింది.

ఓరోజు శాంతమ్మ రామయ్యలు బుట్టనిండా మామిడిపళ్ళతో గోపి ఇంటికొచ్చారు. " ఏం రామయ్యా! ఏమిటీ విశేషం? పళ్ళతో వచ్చావు" అనడిగాడు గోపీ. మీకోసమేనయ్యా! మీరిచ్చన ఆలోచనతో మా చెరువు, ఊరు రెండూ బాగుపడ్డాయి. యిప్పుడు ఊర్లో ఒక్క సోమరికూడా కన్పించడంలేదు. అంతా మీ దయ అంది. శాంతమ్మ నమస్కరిస్తూ.

మీరు పెద్దవారు, ఆ రోజు ఆలోచన నాదే కావచ్చుకాని దాన్ని ఆచరణలో "మీరే కదా! ఆ రోజు నిన్ను దేవత ఆవహించినట్లు నటించావు. చెరువులోరాయిని పాతిపెట్టింది మీ ఆయన. ఓ మంచిపనికోసమే మనం ఆ పనిచేశాము. మానవసేవయే మాధవసేవ కాబట్టి మావుళ్ళమ్మతల్లి ఆశీర్వాదం మనపైనవుండి అంతా మంచే జరిగింది" అన్నాడు గోపీ మాస్టారు నవ్వుతూ.

# తెలివి

చంద్రయ్యనే సంపన్నుడికి ఇద్దరు భార్యలు. ఓ ఇంట్లోనే ఇద్దరు భార్యల్తో సంసారాన్ని నడుపుకుంటూపోతున్నాడు చంద్రయ్య. ఓ రోజు వున్నట్లుండి చిన్నభార్యకో ఆలోచన కలిగింది. తనెంతో తెలివిగలదని పెద్దభార్యతో అంది. అందుకు పెద్దభార్య అదేమీకాదు.



నీకన్నా నేనే తెలివిగల దాన్ని అంది చిన్నభార్యతో ఐనా చిన్నభార్య విన్పించుకోలేదు. అలా ఇద్దరూ రోజు ఘర్షణపడమేగాక కొట్టుకోసాగారు. ఇద్దరిభార్యల గొడవ విన్న చంద్రయ్య మీరు కోట్లాడుకోవచ్చు. మీ ఇద్దర్లో తెలివిగల వారెవరో నేను నిర్ణయిస్తాను అన్నాడు. పెద్దభార్యను ఓ ఇంట్లో, చిన్నభార్యను మరో ఇంట్లో పెట్టిన చంద్రయ్య మొదట పెద్దభార్యతో నేనర్జంట్ పనిమీద ప్రక్క ఊరికెళ్తున్నాను. రేప్రొద్దున్నే వస్తాను. రాత్రికి నువ్వు జాగ్రత్తపడుకో, నీమెళ్ళోవున్న హారం జాగ్రత్త అని, చిన్న భార్య ఇంటికెళ్ళి పెద్దభార్యతో చెప్పినట్లే చెప్పి వెళ్ళిపోయాడు. ఆ రోజు రాత్రే గుర్తు తెలియని వ్యక్తి పెద్దభార్య ఇంటికొచ్చి మీ ఆయనగారు ఊళ్ళోవున్నారా లేక మరేదైనా ఊరెళ్ళారా?అన్నాడు. పెద్ద భార్య బాగా ఆలోచించి మా ఆయన ఊర్లోనేవున్నారు. ఓ గంటలో వస్తారు, అసలు మీరెవరు? అంది. ఆ వ్యక్తి మరేం మాట్లాడక సరాసరి చిన్న భార్య ఇంటికి కూడా వెళ్ళి పెద్ద భార్యను అడిగినట్లే అడిగాడు. అందుకు చిన్నభార్య మావారేదోపనిమీద ఊరెళ్ళారు. రేప్రొద్దున్నేవస్తారు అని చెప్పింది. అమె చెప్పిందివిని ఆ వ్యక్తి వెళ్ళిపోయాడు.

తెల్లవారింది ఐతే చిన్నభార్య మెళ్ళోవుండాల్సిన హారం కనబడలేదు. రాత్రి ఏ దొంగోవచ్చి హారాన్ని దొంగిలించుకుపోయాడని ఏడ్వసాగింది. అప్పుడే ఊర్నుండి వచ్చిన చంద్రయ్య మొదట పెద్దభార్య ఇంటికెళ్ళాడు. అప్పుడామె నిన్న రాత్రి ఎవరో గుర్తుతెలియని వ్యక్తి వస్తే తానబద్ధ చేప్పిన సంగతి భర్తతోచెప్పింది. వెంటనే చంద్రయ్య చిన్నభార్య ఇంటికొచ్చాడు. ఆపరిచితవ్యక్తి గురించి భర్తకంతా చెప్పి రాత్రి జరిగిన దొంగతనం

గురించి కూడా చెప్పి భోరున ఏడ్వసాగింది చిన్నభార్య. అప్పుడు చంద్రయ్య ఓసిపిచ్చిదానా? నీ కన్నా మీఅక్కే తెలివిగలది అన్నాడు. ఎలాగ? అడిగింది. చిన్నభార్య. నా కోసం ఎవడో అపరిచుడొస్తే నేను ఊర్లోలేకపోయినా ఊళ్ళోనేవున్నట్లు తన జాగ్రత్తకోసం అబద్ధమాడింది. నేను ఊరికెళ్ళినట్లు అదేవ్యక్తితో నీవు నిజం చెప్పావు. ఇది నీకు అజాగ్రత్తయ్యింది. ఎప్పుడైనా క్రొత్తవ్యక్తి ఎందుకొస్తాడంటే ఇంటి పరిసరాలు పరిశీలించి, ఇంట్లోమగాడు లేనట్లు తెల్సుకుని సులభంగా ఆడవాళ్ళ ఆభరణాల్ని దొంగలించుకుపోతాడు. అలాంటి దొంగ వెధవలెందరోవున్నారు. ఈ సంగతి నువ్వు ఎప్పటికైనా గుర్తుంచుకో. నేను ఊరుకెళ్తున్నట్లు చెప్పి, నా మిత్రుడితో ఈ నాటకం ఆడించానని తన జేబులో నుండి హారం తీసి ఇచ్చాడు చంద్రయ్య. ఆ సగంతి తెల్సిన చిన్నభార్య ఆశ్చర్యపడింది. తనకన్నా పెద్దామెకే చాలా తెలివివుందని తెల్సుకుని చిన్నభార్య సిగ్గుపడింది.

# ప్రేతాత్మ తెచ్చిన మార్పు

మణిపురాన్ని పాలించే చంద్రవర్మ విలాసపురుషుడు, భోగలుడవటంతో ప్రజలనుండి నానారకాలుగా పన్ను వసూలు చేసి విలాసాలకు ఖర్చుపెట్టేవాడు. ప్రజాక్షేమం గురించి ఏమాత్రం పట్టించుకోకుండా వుండటంతో రాజ్యప్రజలు నానా ఇబ్బందులకి గురయ్యేవారు. చంద్రవర్మ ఓ రోజు వేటకివెళ్ళాడు. కానీ అతడికి ఒక్కజంతువైనా దొరక్కపోవడంతో అలిసి ఓ సెలయేరు ప్రక్కన చల్లని చెట్టుక్రింద విశ్రాంతిగా కూర్చున్నాడు. ఆయనకి దాహమేసింది. దాహం తీర్చుకోవడానికి ప్రక్కనేవున్న సెలయేటి నీరు త్రాగసాగడు. ఆఏటి ప్రవాహంలో ఓవింతశబ్దం చేస్తూ పురాతన కాలం నాటి పాత్ర కొట్టుకొచ్చి రాజుగారి చేతుల్లోకి చేరింది.

ఇదేంటీ చాలా చిత్రంగావుందే! అనుకుని మూతతెరిచాడు. అంతే! ఒక్కసారి విచిత్రశబ్దంతో ఓప్రేతాత్మబైటకొచ్చి అహ్హాహ్హా నన్ను బైటికితీసినందుకు కృతజ్ఞతలు. ఎవరు మహానుభావా మీరు ? అని అడిగింది. నేను మణిపురిరాజును. నా పేరు చంద్రవర్మ అనిచెప్పి నువ్వెవరు? ఎందుకిలా ఈ పాత్రలో బంధీవయ్యావు? అని అడిగాడు. మహారాజా! నేను గత జన్మలో ఓ పిసినారి వర్తకుడ్ని నేనేమ్మే ప్రతీవస్తువుని అధికధరలకమ్మి ప్రజల్ని పీడించుకు తినేవాడ్ని ఇతరులు బాధపడటం చూసి నేనానందిచేవాడ్ని ఆ విధంగా వచ్చే డబ్బుల్తో విలాసాలు, వినోదాలు చేసేవాడ్ని, ఓ రోజు ఓ సముద్రమార్గం ద్వారా సరుకులు తెస్తుండగా పడవ ప్రమాదానికి గురై మరణించాను. అంతటితో ఊరుకోక చచ్చిదెయ్యానై నాలోని హింసాప్రవృత్తి నశించక మరింత విజృంభించాను. అందులో భాగంగా వచ్చీపోయే పడవల్ని ముంచి వాటిలో ప్రయాణీకులు భయంతో చనిపోతుంటే నేను హాయిగా నవ్వుకునేవాడ్ని. ఓ రోజు ఓ పడవని ఎప్పటిలాగే ముంచాలని సుడిగాలి రూపంలో చుట్టిముట్టాను. అది చూసి అందులో ప్రయాణించే ఓ మాంత్రికుడు నన్నుపట్టి




ఇన్ని ప్రమాదాలకు కారణమైన నన్ను ఈ పాత్రలో బంధించి తగినశాస్త్రి చేస్తానని నీటి ప్రవాహంలో వదిలేశాడు. అలాకొట్టుకుని వస్తూ మీ చేతిలోకి చేరి బంధవిముక్తుడనయ్యాను అని చెప్పింది ప్రేతాత్మ.

చంద్రవర్మకి జ్ఞానోదయమై నేనోరాజ్యానికి రాజునై ప్రజాసంక్షేమం కోరాల్సిన నేను వారిని విస్మరించి నాభోగ భాగ్యాలకు వారిని సమిధలుగా చేయటం మంచిదికాదని ఆక్షణం నుండి ప్రజలకు మంచిపాలన అందించసాగాడు. ప్రజలంతా రాజులో వచ్చిన మార్పుకెంతో సంతోషించి ఆనందంగా జీవించసాగారు.

# దానఫలం

కృష్ణాపురంలో ధర్మయ్య, గంగయ్యలనే వారున్నారు. ధర్మయ్య ధర్మదాత అనేక మంది పేదలకి అన్నదానం, వస్త్రదానం, ధనసాయం లేదనకుండా చేసేవాడు. గంగయ్య పరమపిసినారి ఎంగిలిచేత్తో కాకినికూడా తోలేవాడుకాదు. పిల్లికి బిచ్చం పెట్టనికరం. వ్యాపారంలో మోసాలుచేసి, అధికవడ్డీలకి అప్పులిచ్చి బాకీదారుల్ని ఎంతోబాధించి డబ్బుకూడబెట్టేవాడు. ధర్మయ్య, గంగయ్య ఇద్దరూ ధనవంతులేగాక మిత్రులు కూడా! ధర్మయ్యనందరూ దేవునిగా భావించి గౌరవించేవారు. కానీ గంగయ్యను మాత్రం అంతా పిసినారి అని తిట్టుకుంటూనే అవసరానికి అప్పుకోసం గంగయ్యవద్దకెళ్ళేవారు. అదను కనిపెట్టి గంగయ్య భారీవడ్డీవసూలు చేస్తూ కూడా బంగారం, పొలం, ఇట్ల ఏదైనా తాకట్లు పెడితేగాని డబ్బుఇచ్చేవాడుకాదు.




ధర్మయ్యచాలాసార్లు మిత్రుడైన గంగయ్యను డబ్బేలా సంపాదించినా ధర్మం, దానం చేయమని దానిఫలితం ఊరికేపోదని ఇహంలో, పరంలోనూ సాయపడుతుందని దానం చేయడంతో కీర్తిపొందవచ్చు. స్వర్గం లభిస్తోందని హితబోధ చేస్తూండేవాడు. కానీ, గంగయ్య అతడి మాటలు లెక్కచేసేవాడు కాదు. పైగా నీలాగ దానధర్మాలు చేస్తే చివరికి బిచ్చమెత్తుకోవాలి. వున్నన్నాళ్ళు హాయిగాతిని, సుఖంగా బ్రతుకుతానని దాన ధర్మాల కోసం నీలాగ డబ్బులు ఖర్చుచేయలేనని ముఖానే ఖరాఖండిగా చెప్పేవాడు. మిత్రుడి మూర్ఖత్వానికి ఎలా మార్చాలా అని ఆలోచిస్తూ ధర్మయ్య గంగయ్య అనే మాటలకు బాధపడేవాడు. కానీ కర్తవ్యం బోధపడలేదు.

ఇలావుండగా కొన్నాళ్ళకి ధర్మయ్యకున్న ఆస్తంతా దానధర్మాలకి హారతికర్పూరంలాగా కరిగిపోయింది. ఆయనకి పూటగడవటం కూడా కష్టమైంది. కుటుంబపోషణకై కట్టెలుకొట్టి అమ్ముదామని దగ్గర్లోవున్న అడవికెళ్ళాడు. అడవిలో చెట్టెక్కి కట్టెలు కొడుతున్న ధర్మయ్య పొరపాటుగా కాలుజారి క్రిందపడ్డాడు. ఆ సంగతి తెల్సి ఆ ఊరి జనమంతా పరుగునవచ్చి ధర్మయ్యను తీసుకుని వచ్చి వైద్యం చేయించారు. బాగా వున్నన్నాళ్ళు ధర్మంచేశాడని, ధర్మదాతకి పాపం గడ్డురోజులొచ్చయని తలంచి అంతా సానుభూతి చూపించడమేగాక ఆయనవల్ల ఉపకారం పొందినవారంతా తలా కొంత ధనసాయం చేసి ధర్మాదాతను నిలబెట్టారు.

ధర్మయ్యకు ఆరోగ్యం కుదుటపడింది. ప్రజలనుండి చాలా ధనం వచ్చింది. మళ్ళీ వ్యాపారం చేస్తూ పూర్వస్థితికొచ్చిన ధర్మయ్య పూర్వంలాగా దానధర్మాలు చేయటం మాత్రం మానలేదు. ధర్మదాతగా ఎప్పటిలాగే మంచిపేరు సంపాదించు కొన్నాడు. గంగయ్యమాత్రం ఇంకా అక్రమార్జన చేస్తూ, బాకీదారుల్ని హింసిస్తూ డబ్బు కూడబెడుతున్నాడు. ఓ రోజు రాత్రి దొంగలుపడి గంగయ్యసొమ్ము, నగలు దోచుకుపోగా మరికొందరు గిట్టనివాళ్ళు ఇంటికి నిప్పుపెట్టారు. ఆ విధంగా ఆస్తినంతా పోగొట్టుకున్న గంగయ్య పిచ్చివాడై దిక్కులేక జోలేపట్టుకుని వీధుల్లో తిరగసాగాడు. అతడ్ని చూసి అందరూ తగిన శాస్తి జరిగిందనంటూ దారి తప్పుకుపోయేవారు. ఈ సంగతి తెల్సుకున్న ధర్మయ్య మిత్రుడ్ని కల్సుకుని గంగయ్య ఇప్పుడైనా తెల్సిందా దానఫలం యొక్క విలువ. నేనూ నీలాగే వీధుల్లో తిరిగినవాడ్నే, కానీ ఈ వూరివారే నన్నాదుకుని రక్షించారు. నా దానఫలమే నన్ను రక్షించింది. అని చెప్పి కొంత ధనసాయం చేసి నీతిగా, నిజాయితీ వ్యాపారం చెయ్యి. లాభంలో కొంత ధర్మం చేసే అలవాటు చేసుకోలేని వానికి పెట్టి, తర్వాత నువ్వుతిను. మనిషి చనిపోయిన తర్వాత కీర్తి మాత్రమే బ్రతికుంటుంది. నీవు చేసిన దానధర్మాలు అందరూ శాశ్వతంగా చెప్పుకుంటారు. లేకుంటే ఇహంలో అపకీర్తి, పరంలో నరకం తప్పవు అని హితబోధ చేశాడు.

దాంతో గంగయ్యకు కనువిప్పు కలిగింది. ఆ తర్వాత గంగయ్య ధర్మంగావుంటూ పేదవారికి సాయం చేస్తూ ప్రజల్లో దాతగా గంగయ్య కూడా మంచిపేరు తెచ్చుకున్నాడు.

# సమర్పణ

10వ తరగతి పరీక్షలు ఆ రోజుతో ముగిశాయి. విద్యార్థులంతా పెద్దభారం నుండి విముక్తులమయ్యామని తమలో తామనుకొంటున్నారు. కేరింతలతో పరీక్షా కేంద్రం నుండి తమ ఇళ్ళకి అల్లరిచేస్తూవెళ్ళారు. ఏరా రాముా! పరీక్ష బాగారాశావా? సంతోషంగా ఇంటికి చేరిన కొడుకుని అడిగాడు తండ్రి. బాగా వ్రాశాను నాన్నా చెప్పాడు రాము. సరే భోజనం చేద్దాంరా! భోజనాలు ముగించి వారు కొంచెంసేపు విశ్రమించే సమయంలో నాన్నగారు! నేను మీతో విషయం మాట్లాడాలి అన్నాడు రాము. సరే చెప్పు అన్నాడు తండ్రి. నాన్నగారూ! నేను పరీక్షలయ్యాక ప్రథమశ్రేణిలో పాసైతే కొండెక్కి స్వామికి తలనీలాలిస్తానని మ్రొక్కుకున్నాను. కాబట్టి వచ్చే ఆదివారం స్వామివారి సన్నిధికి వెళ్దామనుకొంటున్నా అన్నాడు రాము. ఆదేంట్రా! ఎవరైనా పరీక్షా ఫలితాలొచ్చిన తర్వాత తమకానుకల్ని, మొక్కల్ని సమర్పిస్తారు. కానీ నువ్వుముందే ఎందుకు సమర్పించాలనుకొంటున్నావ్? అడిగాడు తండ్రి.

నాన్నగారూ! ఫలితాలొచ్చిన తర్వాత మనకనుకూలంగా మార్కులొస్తేనే మొక్కును తీర్చుకుంటాం. ఓవేళ మనకి ప్రతికూలంగావస్తే మొక్కును గూర్చి మర్చిపోయి అశ్రద్ధచేస్తాం. మనకృషిని బట్టి ఫలితాలుంటాయి. అవి మనపైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. కనుక





మన మనసు నిర్మలంగా వున్నప్పుడే దైవదర్శనం చేసుకుని మొక్కుని సమర్పించుకోవాలి. అప్పుడే మనభక్తి. విశ్వాసం పరిపూర్ణమౌతుంది.. అందుకు తార్కాణం పూర్వం ఓసారి శ్రీ కృష్ణుడు కర్ణుడి దానశీలతను పరీక్షించాలని అతనింటికెళ్ళాడు. అప్పుడు కర్ణుడు తలంటుకొంటున్నాడు. మారువేషంలో కృష్ణుడు దానాన్ని ఆర్థించాడు కర్ణా! ఎడంచేత్తో దానం చేస్తే అది అపాత్రదానం అవుతోంది. కదా! అన్నాడు. ఓ మానవా! నేను దానాన్ని ఎడంచేతిలో నుండి కుడిచేతిలోకి మార్చుకునే లోపే నా మనసు మరోలా మారొచ్చునని నేను ఎడం చేత్తో దానం చేశాను అన్నాడు కర్ణుడు. కాబట్టి నాన్నగారూ! నేను కర్ణుడంత గొప్పవాడ్నికాకపోయినా గొప్పవారిని చూసి మనం గ్రహించాలి. కనుకనే నేను ఈ నిర్ణయం తీసుకున్నాను అన్నాడు రాము.

కొడుకు మాటల్లోని అంతర్యాన్ని చూసి తండ్రి ఆశ్చర్యపోతూ రాము నిర్ణయానికి ఎంతో సంతోషించాడు. కనుక పిల్లలూ! మీరూ కూడా దేవునికి కానుకలిస్తే మనస్ఫూర్తిగానే ఇవ్వండి సరేనా!

# చల్లని దీవెనలు

శ్రీపురంలో రోజా, రాధ అనే ఇద్దరక్కా చెల్లెళ్ళుండేవారు. వారు ఎలిమెఎంటరీ స్కూల్లో చదివే రోజుల్లో ఓ రోజు బడినుండి వస్తుండగా దార్లో ఓ పర్స్ దొరికింది. గుట్టుచప్పుడు కాకుండా దాన్నాలాగే ఇంటికి తీసుకొచ్చేశారు. ఇద్దరూ. ఇంట్లోకొచ్చిన



తర్వాత దొరికిన పర్స్‌ను వాళ్ళమ్మకి చూపిస్తూ, దార్లో పర్స్ దొరికిన సంగతి చెప్పారిద్దరూ. ఆ తల్లి వెంటనే పర్స్ తెరిచి చూసింది. అందులో వెయ్యిరూపాయలు, ఏవో రాతలున్న కాగితాలు కనబడగానే చూడండి పిల్లలూ! ఇది ఎవరి కష్టార్జితమో ఏమో! దీన్ని పోగొట్టుకున్నవారు ఎంతో బాధపడుతుంటారు. ఈ పర్స్ బహుశా దీన్లోవున్న అడ్రస్సు గల వ్యక్తిదే అయివుంటుంది. జాగ్రత్తగా దీన్ని తీసుకెళ్ళి వివరాలు తెల్సుకుని ఆయనకే ఇచ్చిరండి అని అందులోని అడ్రస్సుకాగితాన్ని వారికిచ్చి పంపించింది.


అక్కా చెల్లెళ్ళిద్దరూ తల్లిమాట ప్రకారం బయల్దేరివెళ్ళి అతికష్టంమీద ఆ ఇంటి అడ్రస్సుకనుకున్నారు. వాళ్ళక్కడికి వెళ్లేసరికి ఓ వృద్ధుడు బైట అరుగుపైన దిగులుగా కూర్చుని శూన్యంకేసి చూస్తున్నాడు. రోజా, రాధలిద్దరూ ఆయనను సమీపించి వివరాలు తెల్సుకుని పర్స్ అతనికిచ్చారు. పోగొట్టుకున్న పర్స్ చేతికి రాగానే గబగబదాన్ని తెరిచి తెగ సంబరపడిపోతూ అమ్మా! మీరు ఏ తల్లి కన్నపిల్లలో నా ఆయుష్షుకూడా పోసుకుని నిండునూరేళ్ళూ జీవించదమ్మా! నేను రిటైర్ట్ మాస్టారిని ఈరోజే పెన్షన్ తీసుకుని ఇంటికొసుతండగా జేబులోనుండి ఎలా జారిపడిపోయిందోగాని ఇంటికొచ్చి చూసుకునే సరికి జేబులో పర్స్‌లేదు. మళ్ళీ వెనక్కివెళ్ళి వెదుక్కున్నాను. కానీ దొరకలేదు. ఇక ఈ నెలంతా ఎలా బ్రతకాలా అని దిగులుతోవుండగా దేవమాతల్లాగమీరిద్దరూ వచ్చి నా డబ్బు నాకందజేసినందుకు కృతజ్ఞుడ్ని అని అందులోనుండి ఓ వంద తీసివారి చేతిలోపెట్టబోయాడు. అప్పుడు ఆ అక్కాచెల్లెళ్ళిద్దరూ ఓ అడుగు వెనక్కివేసి, వద్దండి...వద్దు

ఇది మీకిచ్చి మీ చల్లని దీవెనలు తీసుకొని వచ్చేయమంది మా అమ్మ. మమ్మల్ని మనసారా దీవించండి అన్నారు.

వాళ్ళనిజాయితీకి పరమానంద భరితుడైన ఆ ముసలి మాస్టర్ గొప్ప చదువులు చదివి, మంచి బుద్ధిమంతులై, ఉన్నత పదవులను అలంకరించండమ్మా! అని మనసారా దీవించాడు. నాటి ఆయన ఆశీస్సులు ఫలించి రోజా, రాధలిద్దరూ గొప్ప చదువులు, చదివి, కాలక్రమంలో ఉన్నత పదువులు చేపట్టారు.

# చెడిన యువత

శ్రీరాం, విశ్వం ఇరుగుపొరుగు గృహస్థులు. వారిద్దరికీ ఒకే వయసుగల ప్లిలలున్నారు. శ్రీరాం కొడుకు వంశీ విపరీతమైన చెడు అలవాట్లుకలవాడు. చదువుని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, ఎప్పుడూ 10మంది మిత్రుల్ని వెంటేసుకుని షికార్లు చేస్తుండేవాడు. సిగరెట్లకి, గుట్కాలకి డబ్బుని నీళ్ళలాగ ఖర్చుపెట్టేవాడు. వీధిరౌడీలాగ ప్రవర్తిస్తూ ఇతరులతో గొడవలకిదిగి ఎవరో ఒకర్ని చితకబాదేవాడు. బాధితుడు తాలూకు చుట్టాలు తండ్రి శ్రీరాంతో చెబితే అతడు వినికూడా అశ్రద్ధచేసేవాడు. కొడుకు చర్యల్ని ఎక్కువగా పట్టించుకునేవాడుకాదు. విశ్వం కొడుకు గిరిబుద్ధిమంతుడు, క్రమశిక్షణగల వ్యక్తి. ఎప్పుడూ పుస్తకాలతోనే గడుపుతూ ఫస్టుర్యాంక్‌లో వచ్చేవాడు.




ఓ రోజు ఆకతాయి యువకుడైన వంశీ, గిరితో గొడవపడి బాగాకొట్టాడు. ఒళ్ళంతా దెబ్బలు తగిలి, మోకాళ్ళు కొట్టుకుపోయి, రోడ్‌పై మూర్ఛపోయిన గిరిని చుట్టూ ప్రక్కలవాళ్ళు గమనించి వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్ళడంతో ప్రాణాపాయం తప్పింది. విశ్వం వెంటనే శ్రీరాం వద్దకెళ్ళి కోపంగా మీవాడు చేసిన గొప్పపని చూశారా? మా గిరిని ఎంత దారుణంగా కొట్టాడో తెలుసా? క్షణం ఆలస్యమైతే ప్రాణాలుపోయేవి. మీవాడు వీధిరౌడీలాగ ప్రవర్తిస్తోంటే కేకలువేయరా! అల్లరి పనులు చేస్తోంటే తిట్టరా? కొడుకుని అదుపులో పెట్టుకోలేనినువ్వు తండ్రివేనా? అన్నాడు. ఐతే శ్రీరాం మాత్రం నిర్లక్ష్యంగా చిన్న నవ్వునవ్వి ఊరుకున్నాడు. పెదవిసైతం విప్పలేదు. తన కొడుకుని తిట్టే ప్రయత్నం కూడా చేయలేదు దాంతో సమయ మొచ్చినప్పుడు శ్రీరాంకి హితబోధ చేయాలని నిర్ణయించుకున్నాడు విశ్వం.

ఓ రోజు పోలీసుజీపు వచ్చి శ్రీరాం ఇంటిముందాగింది. జీపులోని పోలీసులు ఇంట్లోకొచ్చి వంశీని అరెస్ట్‌చేశారు. కారణం వంశీ ఎవరినోకొడితే అతనక్కడే తలపగిలి చనిపోయాడు. అందువల్ల హత్యానేరానికి అదుపులోకి తీసుకున్నారు. హత్యానేరానికి ఎంతలేదన్నా 25 సంవత్సరాలు జైలుశిక్షపడటం ఖాయం. పోలీసులు వంశీని తీసుకెళ్తుంటే శ్రీరాం ఏడ్వసాగాడు. అతనరుపులకి విశ్వంతోపాటు చాలామంది జనం వచ్చారు. విశ్వం శ్రీరాం వద్దకెళ్ళి మీ అబ్బాయి మావాడ్నికొట్టినప్పుడు చెబితే మీరస్సులు పట్టించుకోలేదు. నిర్లక్ష్యం చేశావు. కాని అప్పుడు నువ్వు మీ వాడ్ని తిట్టివుంటే, సరైనదార్లో పెట్టడానికి ప్రయత్నించుంటే చెడు అలవాట్లకి, దుడుకుచర్యలకి పాల్పడివుండేవాడుకదా. నేడు హత్యానేరానికి పాల్పడివుండేవాడుకదా. యవ్వనాన్ని జైలుగొడల మధ్య గడపాల్సి వచ్చేదికాదు. భావిజీవితం అంధకారమైంది. అందుకే పిల్లల్ని చిన్నప్పట్నుంచి క్రమశిక్షణతో పెంచాలి... వాళ్ళు చెడు అలవాట్లకి లోనవుతున్నట్లు మనదృష్టికొస్తే మొదట మందలించాలి. అప్పటికి వినకపోతే దండించాలి. ఈ మధ్య యువకులెక్కువగా సిగరెట్లు, గుట్కా, డ్రగ్స్, మధ్యపానం వంటి చెడుమార్గలకు బానిసలై రోడ్లపై తిరుగుతూ, అమ్మాయిల్ని వేధిస్తూ అరాచకంగా కాలం వెళ్ళబుచ్చుతున్నారు. అట్లా మన సంతానం ప్రవర్తిసుంటే తగిన చర్య తీసుకోవాలి. లేకపోతే ఇలాగే రౌడీలుగానో, హింతకులుగానో మారతారు అని అన్నాడు.

విశ్వం మాటలతో తన తప్పు తెల్సుకున్న శ్రీరాం కన్నీళ్ళుకార్చాడు. కానీ చేతులు కాలాకా ఆకులు పట్టుకుని ఏం లాభం?

# దేవుడున్నాడు

హరి, సూరిలిద్దరూ మంచి మిత్రులు. 4వ తరగతి చదువుతున్నారు. అన్ని విషయాల్లో వారిది ఒకే మార్గమైనా ఓ విషయంలో మాత్రం ఇద్దరికీ కుదిరేదికాదు. హరికి దైవమంటే నమ్మకం, సూరికి దైవంమీద నమ్మకం లేదు. ఓరోజు హరి సూరితో మనకి కష్టనష్టాల్లో



సాయపడేది దేవుడొక్కడే. కనుక నామాట విని దేవుడ్ని స్మరించు ఈ సృష్టంతా ఆయనచలువే! అన్నాడు. హరివిసుగ్గా ఆపునీగోల. దేవుడూలేదు, దెయ్యంలేదు. అంతాభ్రమ ప్రజలందరి మూడనమ్మకం. మరికొన్నాళ్ళకి మానవ మేధస్సు పెరిగి ఆ దేవుడ్నే నిలదీసే రొజులొస్తాయి చూడు గర్వంగాచెప్పాడు. పెరుగుట విరుగుట కొరకే! మనపెద్దలన్నారు. కష్టాల్లోగానీ కన్నీళ్ళురావు. దేవుడ్ని మాత్రం నిందించకు చెప్పాకు హరి.


కొన్ని రోజులు గడిచాయి. ఓరోజు బళ్ళో ఒకబ్బాయి సార్ సూరి నాపెన్ను దొంగిలించాడు. అని చెప్పాడు. అతని పెన్నుతీశావా? అడిగారు. మాస్టార్. నేను తియ్యలేదండి. భయం ఆశ్చర్యం కలగలిపిచెప్పాడు సూరి. నేను బైటకెళ్ళే సమయంలో ఈ సూరి నా పుస్తకాలు క్రిందపడిపోతాయని పట్టాను కానీ పెన్ను సంగతి నాకు తెలీదుసార్! ఏడ్చినంత పనిగా చెప్పాడు సూరి. అబద్ధాలుకూడా నేర్చుకొంటున్నావా? బెత్తంతో నాలుగు తగిలిస్తే, నిజం బైటకొస్తుంది. అని మాస్టార్బెత్తం కోసం వెతకసాగారు. సూరికి చెమటలుపట్టాయి. మంచికిపోతే చెడు ఎదురైందేంటి దేవుడా? నీవే నన్ను రక్షించాలి.

భయంతోవణుకుతూ మనసులో దేవుడ్ని స్మరించాడు. ఏడుకొండలవాడా వెంకటేశా ఆపదమొక్కులవాడా ఆదుకో అని పదేపదే మననం చేసుకున్నాడు. బెత్తంతో మాస్టారొచ్చారు. మాస్టార్ని చూస్తూ సూరి మరింత భయపడి మనసులో దేవుడా! ఈ కష్టం నుండి గట్టెక్కిస్తే రోజూ నీ నామస్మరణ చేసుకుంటాను అనుకున్నాడు.

అప్పుడే ఓ అబ్బాయి సార్ ఈపెన్ క్రిందపడివుంది అని అందిచారు. మస్టార్కోపం తగ్గి అయ్యో! అనవసరంగా సూరి శిక్ష అనుభవించాల్సి వచ్చేది. సూరి నిజాయితీపరుడే! అంతా సూరిని అభినందించండి అన్నారు. మనసులో సూరి ఈ అభినందలన్ని ఆ దేవునికే చెందాలి అనుకున్నాడు. తప్పుచేసినవాడు తప్పించుకుని అతడిమూలంగా వేరెవరికో శిక్షపడితే అది మరీతప్పు. వాళ్ళను ఆ దేవుడు క్షమించడు. కనుక పిల్లలూ! తప్పు నిర్భయంగా ఒప్పుకున్నప్పుడు సన్మార్గులవుతారు. మాస్టార్ పిల్లలకి బోధించారు. హరీ! నువ్వన్నట్లు దేవుడున్నాడురా! ఆ సమయంలో ఆ పెన్ను దొరక్కపోతే నావీపు విమానం మోత ఎక్కేది. నేటినుండి నీతో నేను ఏకీభవిస్తున్నాను అని సూరి ప్రొద్దునే దైవప్రార్థనచేయడం మొదలుపెట్టారు.

# స్నేహమంటే...!

రాం, శ్యాం బాల్యమిత్రులు ఒకరంటే ఒకరి ప్రాణం. రాం ఆర్థిక ఇబ్బందుల వల్ల చదవలేకపోయాడు. కనుక శ్యాం బాగా చదివిపైకి రావాలిని ఆశించాడు శ్యాంకి మాత్రం చదువంటేచేదుగా వుండేది పైగా జులాయిగా తిరుగుతూ దురవ్యసనాలకి బానిసైపోయాడు.



ఓరోజు శ్యాం తన మిత్రుల్తోకల్సి జల్సాగా సిగరెట్ త్రాగుతూ, జర్దా గుట్కానములుతూ రాం కంటపడ్డాడు. అంతే ఆవేశం పట్టలేక తన మిత్రుడి చెపం చెళ్ళుమన్పించి ఓరే ! బాగా చదివి నీ తల్లిదండ్రులకి మంచిపేరు తెస్తావని, నువ్వెంతో గొప్పవాడిగా ఎదుగుతావని ఆశించాను. కానీ నువ్వు నా ఆశల్ని నిరాశచేశావు. ఇక నీ ముఖం నాకు చూపించకు అని కోపంగా వెళ్ళిపోయాడు. రాం కొట్టిన చెపందెబ్బ శ్యాం జీవితంలో మార్పుని తీసుకొచ్చింది. కొన్నాళ్ళకి శ్యాం బాగా చదివి, కలెక్టరై అదే ఊరికొచ్చాడు. రాం ఆర్ధిక పరిస్థితి మరింత దిగజారి పేదవాడైపోయాడు.

కలెక్టర్‌గా వాళ్ళ ఊరొచ్చిన శ్యాంని ప్రశంశించడానికి ఆ ఊరి ప్రజలంతా కల్సి ఓ సన్మానసభను ఏర్పాటు చేశారు. సభలో ఊరి పెద్దలంతా శ్యాం గొప్పతనం గూర్చి మాట్లాడారు. కానీ శ్యాం కళ్ళుమాత్రం తన మిత్రుడికోసం వెదకసాగాయి. తైల సుస్కరంలేని జుట్టుతో, చిరిగినబట్టలతో, పీక్కుపోయిన ముఖంతో అందరికన్నా చివర్న ఓ మూల నిలబడి వున్న రాంని చూశాడు శ్యాం.

అంతే ఆనందంతో రాం నివేదికపైకి తీసుకొచ్చి నేను తప్పుదారి పడుతున్న సమయంలో నన్ను మందలించి నా ఉన్నత స్థితికి కారకుడైన నా ప్రాణమిత్రుడికి నిజంగా ఈ సన్మానం జరగాలి అని చెమ్మ గిల్లిన కళ్ళతో అతడ్ని హత్తుకున్నాడు.

అదృశ్యం చూసినా ఆ ఊరి జనం స్నేహమంటే ఇదేరా అని అనుకుంటూ అందరూ ఆశ్యర్యపోయారు.

# దురాశ

శివయ్య భార్య పార్వతి కొడుకు ప్రభు స్వగ్రామంలో అనవృష్టి సంభవించినందువల్ల పనుల్లేక చాలని ఆదాయంతో నికృష్ట జీవితాన్ని కొనసాగిస్తున్నారు. ఓ రోజు మధ్యాహ్నం నాలుగు గెనుసుగడ్డలు సంపాదించి వాటిని తినడానికి సిద్ధంగా వున్నారు. అంతలో లుపు ఎవరో తట్టినట్లయింది. శివయ్య వెళ్ళి చూశాడు. ఓ వృద్ధుడు తెల్లని బారు గడ్డంతో వుండి భిక్షాందేహి అన్నాడు. అయ్యా ! మేం భోజనం చేయడానికి సిద్ధంగా వున్నాం. సరైన సమయానికి మీరొచ్చాడు. మా ఆహారం స్వీకరించండి. మాది మాకే చాలీచానలి భోజనం అన్నాడు శివయ్య, ఫర్వాలేదు ముందు నా ఆకలి తీర్చండి. తర్వాత మీరు తినండి అని చెప్పి అతిధి నాలుగు గెనుసుగెడ్డల్లో ఓదాన్ని తీసుకుని తిని గడ్డలు రుచిగా వుందని చెప్పి మరో రెండు గెనుసుగడ్డల్ని తీసుకుని తిననారంభించాడు. శివయ్య మిగిలిన గెనుసుగడ్డని తీసుకుని మూడు సమభాగాలుచేసి, ముగ్గురు తిన్నారు.

వృద్ధుడు తృప్తిగా తిని శివయ్యా ! నీ అతిధ్యానికి సంతోషించాడు. మూడు కోరికలు కోరుకో తీరుస్తాను అన్నాడు. మేం ముట్టిందంతా బంగారంకావాలన్నాడు శివయ్య. వృద్ధుడు కోరినవరం ఇచ్చాడు. శివయ్య ముట్టిందంతా స్వరంగా మారింది. రెండో వరంగా పార్వతి స్వామీ! నేనేది ముట్టినా పొడవుగా మరాలని కోరింది. అతిధి సరేనన్నాడు.




మన ప్రభావం చూడాలని పార్వతికొడుకు వికారస్వరూపానికి భీతిల్లింది. ఏమైందే అని శివయ్య వచ్చి కొడుకుని తాకాడు. ప్రభు బంగారు బొమ్మగా మారిపోయాడు. శివయ్య పార్వతి గొల్లున ఏడ్చి వృద్ధునితో అయ్యా ! నా కొడుకుని బంగారు బొమ్మగా భరించలేము. మా మూడవ కోరికగా మా ప్రభు నిజస్వరూపాన్ని ప్రసాదించండి అని ప్రార్థించారు. మీ మూడవ కోరిక తీరుస్తాను. తర్వాత మీరు మీ శక్తుల్ని కోల్పోతాను అన్నాడు. అయ్యా ! మాకు ఏ శక్తులు వద్దు, మా కొడుకుని బ్రతికించండి అని బ్రతిమాలారు అతిధి ప్రభుకి ప్రాణం పోసి అంతర్ధానమయ్యాడు.

పార్వతి భర్తతో వృద్ధుడు సామాన్యుడు కాదు. దేవుడే దిగిమనింటికి నేరుగా వచ్చాడు. మనల్ని పరీక్షించాడు అంది. ఔనే ! మనం దారిద్రాన్ని భరించలేక దురాశతో గెంతెమ్మ కోర్కెలను కోరి మా ఇంటికి వెతుక్కుంటు వచ్చిన లక్ష్మిని దూరం చేసుకున్నాం. అది ప్రారబ్దం అని వారు వున్నద్దాంతో తృప్తి పడ్డారు.

# ప్రత్యక్ష దైవం

శ్రీనుకి చాలా టెన్షన్‌గా వుంది. కాలుగాలిన పిల్లిలాగా అటూ, ఇటూ తిరుగుతున్నాడు. కారణమేమిటంటే శ్రీను ఇంటికి భార్య సమేతంగా వస్తున్నట్లు సూర్య ఫోన్ చేశాడు. సూర్య, శ్రీను బాల్యమిత్రుడు క్లాస్‌మేట్ పెళ్లిచేసుకునిన ఉద్యోగరీత్యా కుటుంబంతో ఊరోదిలి చాలా దూరం వెళ్ళిపోయాడు. చాలాకాలం తర్వాత శ్రీనుని చూడడానికి వస్తున్నాడు. బాల్యమిత్రుడు చాలాకాలం తర్వా వస్తుండటంతో కాలోచోట నిలవడంలేదు. శ్రీనుకి,




సూర్య భార్యతో కల్సివచ్చాడు. .. శ్రీను... శ్రీను భార్య రజని ఆనందంతో వారిని ఆహ్వానించాడు. కుశల ప్రశ్నలయ్యాయి. సూర్య, భార్య గిరిజ స్నానం చేసి వచ్చారు. ఒరే సూర్యా ! మేమీరోజు పుణ్య క్షేత్రాలు దర్శించాలని ప్రయాణ ఏర్పాట్లు చేసుకున్నాం నిన్న నీ ఫోన్ రావడంతో క్యాన్సిల్ చేసుకున్నాం అన్నాడు శ్రీను. అందరూ వెళ్తున్నారా ? అమ్మా నాన్న ఎక్కడికెళ్ళారు ? అడిగాడు సూర్య, శ్రీను ఆ ప్రశ్నకి ఒలిక్కిపడి ఓక్షణం తడవబడి ఆశ్రమంలో వున్నారా, నెలనెలా డబ్బులు పంపిస్తాను అన్నాడు.

ఆ మాటలకు సూర్య ఉలిక్కిపడ్డాడు. ఒంటిమీద తేళ్ళు జెర్రులు పాకుతున్నట్లన్పించింది. లంకంతకొంప వుండగా ఆశ్రమంలో వుంచాల్సినంత గతి నీకేంపట్టిందిరా ? అన్నాడు సూర్య ఆదా అదే రజనీకి, వాళ్ళకీ పడదు. వారి మంచి చెడ్డలు చూడాలంటే కష్టంగా వుంటోంది అందుకని నసిగాడు శ్రీను, అందుకని కన్నవాళ్ళని ఆశ్రమంలో వదిలేశావన్న మాట. మళ్ళీ అడిగాడు సూర్య. వాళ్ళకేం బాగానే వున్నర్రా చెప్పబోయాడు శ్రీను. వాళ్ళకి ఈ సమయంలో కావాల్సింది కడుపుకి తిండి కాదురా ! పిడికెడు ప్రేమ. కొడుకు, కోడలు, పిల్లలు కళ్ళముందు తిరుగుతుంటే అంతకిమించిన ఆనందం వారికసరంలేదు. కుటుంబ సభ్యుల ఆప్యాయతానురాగాలు వారికక్కడ దొరకుతాయా ప్రత్యక్ష దేవాలైన తల్లిదండ్రుల్ని ఎక్కడో వదిలేసి గుళ్ళూ, గోపురా చుటూట తిరిగితే ఏం ప్రయోజనం ? ఏమ్మా రజనీ ఏమంటావ్ ? అన్నాడు సూర్య.

చూడు రజనీ ! మా అత్తామామ్యలు మావద్దేవున్నారు. దగ్గరండి అన్నీ నేనే చూసుకుంటాను. నీలాగా నీ అన్నవదినగారు, నీకన్నవాళ్ళని ఆశ్రమంలో వదిలేస్తే నీ మనసెలా వుంటుంది చెప్పు ? పెద్దలెవరైనా తల్లీదండ్రుల్తో సమానం వారికి ప్రేమాభిమానాలందించడం మన ధర్మం చెప్పింది గిరిజ. రజనీ సిగ్గుతో తలదించుకుంది. తర్వాత ఇద్దరూ ఓ నిర్ణయానికొచ్చి సారీ, రేపే వెళ్ళి వారిని ఇంటికి తెచ్చుకుంటాం అన్నారు శ్రీను, రజని.

# మార్పు

శాంతి అనుకోకుండా కొకు జేబులు చూసి తెల్లబోయింది. అప్పుడే నిద్రలేచిన వాసు ఎంటమ్మ చూస్తున్నావ్ ? అన్నాడు. తన కోపాన్ని దిగమింగుకుని జబులో గుట్కా పాకెట్టుంది. పాడు అలవాటు ఎప్పట్నుంచిరా ? పదేళ్ళ వయసులో నీకు గుట్కా తగునా



అంది నెమ్మదిగా మందలిస్తూ, వాసులేచి దగ్గరకొచ్చి మరేంలేదమ్మా? బడికి వెళ్ళివచ్చాక మరి ప్రెస్‌లో పనిచేసి సంపాదిస్తున్నానుగా.... ఇది నోట్లో వేసుకుంటే హుషారుగా, సువాసనాగా వుంటుంది అన్నాడు నవ్వుతూ కొడుకుని బుజ్జగిస్తూ రోజు కెన్ని తింటావేంట్రా ఇంట్లో తిండి తినడం తగ్గిపోతుంది కదా ! అంది. వాసు నసుగుతూ, పాకెట్ మూడు రూపాయలే రోజుకి 10 పైనే అవుతాయి. చంటిగాడితో అలవాటైంది. వాడే నాకి అలవాటు నేర్పాడు ఆ తర్వాత నాజేబులోనించే బలవంతంగానైనా గుట్కా కాజేస్తుంటాడు. ఏం చేసేదే అమ్మా ! వాడితో వేగలేకపోతున్నాననుకో ! అన్నాడు బాధగా.

శాంతి అప్పటికి అక్కడ్నుంచి తప్పుకుంది. కాని ఆవిడ మెదడు వేడెక్కిపోయింది. ఎలాగైనా కొడుకు నాటుకున్న ఆ దురలవాటును, చంటిగాడి చెడు స్నేహం నుండి ఎలా తప్పించాలా ? అని బాగా ఆలోచించింది.


తర్వాత వాసు జేబులో గుట్కా పాకెట్ల సంఖ్య పెరిగిపోవడం చూసి, వాసుకి గుట్కా వల్ల వచ్చే రోగాల గురించి చెప్పింది. ఎంత చెప్పినా లాభం లేకపోయింది. చివరికి తనే ఓ పథకం ప్రయోగించింది. మర్నాడు అలవాటు ప్రకారం చంటి వాసుని కల్సి కలవగానే చెరో ప్యాకెట్ నోట్లోవేసుకున్నారు. మరుక్షణమే నోరు మంటపుట్టగానే ఉమ్మివేశారు. బాగా నీళ్ళుత్రాగారు. చాలా సేపటికి ఉపశమనం కలిగింది. చంటికి తిక్కరేగింది. గుట్కాలమ్మేవాడి షాప్‌పై దాడికి దిగుదాం పదా ! అన్నాడు.

వాసు వాదించి ఎందుకొచ్చిందిరా , ఇవి కడుపునిండేదా ఆర్యోగంకుదిరేదా ? బలం వచ్చేదా ? ఆ క్షణం నుండి మనమిద్దరం వీటిని తినడం మానేస్తున్నాం అని గట్టిగా అరిచి, జేబులోని మిగతి పాకెట్లను చింపి మురుగుకాలవలోకి విసిరాడు. అంతటితో ఆ దురలవాటు పీడ వదిలిపోయింది. ఐతే గతరాత్రే శాంతి ఆ గుట్కా పాకెట్లలో కాసింత కారం నింపిన సంగతి వాసుకి మాత్రమే తెలుసు. అమ్మకి నచ్చని అలవాటు మరియు చంటిగాడి శని ఒక్కదెబ్బతో వదిలిపోయాయి. చివరికి దండించి అయినా పిల్లల్ని చెడు మార్గంల నుండి మళ్ళించడం కన్నవారి బాధ్యతకదా!

# గాడిద సలహా

ఓ గాడిద పచ్చికలో పడుకుని హాయిగా నెమరువేస్తోంది. గడ్డిమేసుకుంటూ అటువైపు వచ్చిందో వయసు మళ్ళిన ఎద్దు. దాని ఒంటిపైన వాతలు కన్పిస్తున్నాయి. విచారంగా వున్న ఎద్దుని చూసి ఏం మిత్రమా ! ఎందుకలావున్నావ్ ? అనడిగింది గాడిద. దాని పలకరింపుకి కన్నీరు పెట్టుకుంటూ ఏం చెప్పను నాబాధ ఓంట్లో శక్తిలేదు. ఉదయం సాయంత్రం అవక కొడుతున్నాడు మా యజమాని, కోడె ప్రక్కన కాడిలాగ లేకపోతుంటే ముల్లుకర్రతో చావబాదుతున్నాడు. ఇంకా రెండెకరాలు దున్నాల్సి వుంది. ఎన్ని దెబ్బలు తినాలో అంది. నీ బాధలు తప్పే ఉపాయమొకటుంది చెప్పనా ? అందిగాడిద.

ఈ శిక్ష తప్పిస్తే నువ్వే నా దేవుడివి అంది ఎద్దు. గతంలో నా యజమాని ప్రొద్దున్నా, సాయంత్రం నాపై బర్వులేసి ఊరంతా త్రిప్పేవాడు. సరిగా ఆమార వుండేది కాదు. ఓసారి జారి క్రిందపడ్డాను. నాలుగు రోజులు ఏదీ తినబుద్ధికాలేదు. కపుడులో గట్టి దెబ్బేదో తగిలిందనుకుని మా యజమానని నన్ను ఊరిబైటకు వెళ్ళగొట్టాడు. అక్కడ్నుంచి



నేనీ అడవిలోకొచ్చాను. క్రూరమృగాల్లేకపోవడంతో ఇక్కడెంతో బాగుంది. చక్కని పచ్చిక దొరకుతుంది స్వేచ్ఛాజీవితం నువ్వు కూడా నాలాగే ఏదోమకతో జబ్బువచ్చినట్లు నటించు నీ యజమాని నిన్ను వదిలేస్తాడు అంది గాడిద.

ఎద్దుకి ఆ సలహా నచ్చింది. మర్నాడు తెల్లవారు జామున అరకకోసం ఎద్దును లేపాడు రైతు. లేచినట్లే లేచి, నిలబడలేనట్లు కూలబడిపోయింది. ఎంతలేపాలని ప్రయత్నించినా లేవలేదు ముల్లుకర్రతో బాదాడు. దెబ్బలు భరించిందేకాని ఎటూ కదల్లేదు. రైతు బాధపడుతూ వెళ్ళి పశువుల డాక్టర్నీ పిలుచుకొచ్చాడు. ఇంజక్షన్లు చయించి బిళ్ళలు గొంతులో వేయించాడు. ఎద్దుకి కాస్త హుషారు వచ్చినట్లన్పించింది. లేస్తే అరక కట్టేస్తాడను కుని అలాగే శూన్యంలో చూస్తూ మేత తినకుండా కేవలం కాస్త నీళ్ళు త్రాగుతూ నటించ సాగింది మూడు రోజులు వైద్యం చేయించాడు, ఐనా ఎద్దులో మార్పు కన్పించలేదు. ఏదోకాని జబ్బొచ్చింది. ఇక ఇది బ్రతకదని నిర్ణయించుకుని ఆరోజే ఓ వ్యాపారికి రూ. 200/–లకు అమ్మేశాడు. ఎద్దుమాసం తినేవాళ్ళొచ్చి చుట్టూ తిరిగి చూసిదీని మాంసం మన గూడెం వాళ్ళందరికీ సరిపోద్దురా అని కత్తులు బైటకి తీశారు. అమ్మో ! ఈ కత్తుల్తో నన్ను చంపేస్తారు అనుకుని దిగ్గునలేచింది. అంబా అనరుస్తూ వాళ్ళ మధ్యనుండి పరిగెత్తి గాడిద మాసం ఈ పల్లెలో ఎవరై తినరేమో ! అందుకే దాని యజమాని వదిలేశాడు. కానీ మా ఎద్దు మాంసం ఇక్కడంతా తింటారు. ముందు ఆలోచనలేకుండా దాని మాట పాటించటం నాదే బుద్ధి తక్కువ తనం అనుకుని పొలంవైపు వెళ్లింది. గడ్డి మేస్తోన్న ఎద్దును చూసి రైతు ఎంతో సంతోషించి తిరిగి నాగలి కట్టాడు.

# రాంబాబు - రామ చిలుక

కొవ్వూర్లో వున్న రాంబాబుకు చిన్నప్పట్నుండి చిలుక జోస్యంపై మక్కువెక్కువ. ఆ కారణంగా అప్పుడప్పుడు చిలుక జోస్యం చెప్పించుకొంటే అతడికి చిలుకపై కూడా ఎనలేని ప్రేమపుట్టుకొచ్చింది. దాంతో రాంబాబు ఓ రామచిలుకను కొని లాలనగా



పెంచసాగాడు రాంబాబు భార్య లక్ష్మికి మాత్రం భర్త చిలుకను పెంచడం ఇష్టంలేదు. అందుకే ఆమె చిలుకని ఏ మాత్రం పట్టించుకునేదికాదు. రాంబాబు చిలకకోసం ప్రత్యేకంగా ఓ పంజరాన్ని తెచ్చి, అందులో దాన్నుంచి ఇంది వరండాలో వ్రేలాడ దీశాడు.

రాంబాబుకి రోజూ ఉదయం తన ముద్దుల చిలకకు ఏదో పండుని పెట్టి, త్రాగడానికి నీళ్ళను చిన్న గిన్నెలోపోసేవాడు. తన కుడిచేతిని ఊపి చికకకి వీడ్కోలు చెప్పడం రివాజు. అందుకు బదులుగా చిలుక కూడా తన మాటల్తో కిచ్కిచ్ మని అరిచేది. అప్పుడు రాంబాబు మొహంలో ఆనందం ఎక్కువయ్యేది. కొద్దిరోజులకి చిలుక రాంబాబుకి బాగా మాలిమి అయ్యింది. దాంతో అతడు చికలిక్క స్వాగతం, రండి, కూర్చోండి లాంటి చిన్న చిన్న పదాలు పలికిస్తూ తర్ఫీదు ఇచ్చాడు. తర్వాత ఓహో ! నమస్కారం, బాగున్నారా ! లాంటి సమాధానాల్ని కూడా వల్లించడం నేర్పాడు. ఇప్పుడా చిలుక పదాలన్నిటి అలవోకాపల్లెవేస్తూ, రాంబాబు మిత్రులెవరైనా ఇంటికొచ్చినప్పుడు చిలకపలికే స్వాగతం, రండి, కూర్చోండి లాంటి పదాల్ని విని వారు రాంబాబుని అభినందించినప్పుడు అతడి


మనసు పులకరించి పోయేది. దాంతో రాంబాబులో కించిత్ దర్పం కూడా చోటు చేసుకున్నది.

కొంతకాలం గడిచింది. ఓ రోజు సాయంత్రం రాంబాబు బాల్యమిత్రుడు శేఖర్ రాంబాబు ఇంటికొచ్చాడు. భోజనాలనంతరం పడకలపై చేరారిద్దరూ చాలా రోజుల తర్వాత కల్సుకోవడం వల్ల ఇద్దరి మధ్య మాటామంతీ కూడా చాలా సేపు కలిగింది. మాటల మధ్యలో రాంబాబు పెంపుడు చిలుకను గురించి విని వుండడంతో శేఖర్ దాని ప్రస్తావన తీసుకొచ్చాడు. ఆ మాట వింటుండగానే మతాబులాగ వెలిగిపోతుందనుకున్న రాంబాబు మొహం అంతలోనే మాడిపోయిన పెసరట్టులాగా మారిపోవడాన్ని గమనించాడు శేఖర్, కారణమేమిటని అడిగిన శేఖర్‌కి రాంబాబు నుండి ముందు మౌనమే జవాబైంది. బాల్యమిత్రునికి బదుల్వికపోతే బాగోదని చిన్నగా గొంతు పెగల్చుకుని నా పెంపుడు చిలకను ఎవరికైనా ఇచ్చేద్దామనుకొంటున్నాను అన్నాడు దిగుతులుగా, ఆ మాటకి రాంబాబు వైపు ఆశ్చర్యంగా చూశాడు శేఖర్. ఎంతో ముద్దుగా పెంచుకున్న చికలని వేరొకరికి ఎందుకివ్వాలనుకొటున్నావ్ ? అసలేం జరిగింది ? ఆశ్చర్యంగా రాంబాబు భుజాన్ని పట్టికుదుపుతూ అడిగాడు శేఖర్. రాంబాబు ఏమీ చెప్పలేకప నిట్టూర్చాడు. మ ఆవిడ ఇంట్లో లేనప్పుడు కోపంలో నేనన్న మటాలన్నీ ఆవిడ ముందు పొల్లుపోకుండా వల్లె వేస్తుంది. దీన్నేంచేయాలి ? అన్నాడు రాంబాబు. బాధగా రాంబాబు మాటలు విన్న శేఖర్‌కి నవ్వాగలేదు నీకో విషయం చెబుతాను. ఏమీ అనుకోవు కదా! అన్నాడు శేఖర్, అందేంటో చెప్పు ! అన్నాడు రాంబాబు.

చూడు రాంబాబూ ! నీకు తెలియందికాదు. తోటలో ఎంతో స్వేచ్ఛగా తిరగే చిలకను పంజరంలో బంధించి వుంచడం ఎంత మాత్రం సరికాదు. సృష్టిలో సకల చరాచర జీవులకి దేవుడిచ్చిననవరం సేచ్ఛ. ఆ స్వేచ్ఛని హరించే వారెవరికైనా సమస్యలు తప్పవు. ఇప్పుడు నీకొచ్చిన సమస్య కూడా ఆ కోవకి చెందినదే ఏమంటావ్ ? అన్నాడు శేఖర్, శేఖర్ మాటల్లోని నిజాన్ని గ్రహించిన రాంబాబు వెంటనే వెళ్ళి పంజరం తలుపు తెరిచాడు. అంతే ! ఒక్కసారిగా రామచిలుక బైటకొచ్చి రెక్కలు విదిల్చి థ్యాంక్యూబాబూ.... థ్యాంక్యూ.... అని రివ్వున ఆకాశంలోకి ఎగిరింది. శేఖర్ ద్వారా చిలకకి చెర తప్పింది. రాంబాబు భార్య లక్ష్మి శేఖర్‌తో పని చేయించిందన్న సంగతి నేటికి రాంబాబుకి తెలియదు.

# ప్రేమించి ... సాధించు.... !

వడ్లూరు అనే వూర్లో శీనయ్యనే కూలీ వుండేవాడు. తన తమ్ముడు మరదలు పెళ్ళైన కొంతకాలానికి కలరావ్యాధిసోకి మరణించాడు. వారి సంతానమే రామం, శీనయ్య. రామాన్ని ఎంతో ప్రేమతో పెంచాడు. తన కూలీపనికి తీసుకెళ్లి వ్యవసాయంతో మంచి సేద్యగానిగా తయారు చేశాడు. తన చేతి మీదుగానే వాడికి రాణి అనే అమ్మాయిని తెచ్చి వున్నంతలో బాగానే పెళ్ళి చేశాడు. వారికి ఏడాది తిరక్కుండానే ఓ మగపిల్లాడు పుట్టాడు.




ఇక తన శేషజీవితం రామం చేతులపైనే కడతేరిపోతుందని ఆశించాడు. కాని అనుకున్నది జరగకపోవడటమే జీవితం అంటారు కదా. రామం కూలీల్తో కల్సి త్రాగడం మొదలెట్టాడు. అదేమని రాణీ అడిగితే ఆబోతులాగపైనపడి కుమ్మేవాడు. అది చూసిన శీనయ్య ఒరే ! భార్య నెంతుకురా అస్తమానూకొడ్తావు త్రాగుడు అలావాటైతే మందులకు తగ్గనిరోంగరా! అని బాగా మందలించాడు. నీకు తెలీయదులేనాన్నా ! నామాటకెదురు చెబుతుంది దెబ్బకి దెయ్యం వదలదు. చూడు నా భార్యనెలా అదుపులో పెట్టుకుంటానో అన్నాడు రామం గర్వంగా.

రాణీకి ఆత్మాభిమానం ఎక్కువ, బిడ్డను చంకనెత్తుకుని పుట్టింటికి బయల్దేరింది. నాలుగు రోజులు అమ్మగారింట్లో వుంటే తిక్కకుదిరివస్తుందని సరిపెట్టుకున్నాడు రామం. శీనయ్యకు పాలిచ్చే పాడిగేదెవుంది. ఓ రోజు దూడకట్టు త్రాడు తెంచుకుని తల్లిపాలు కడుపునిండా త్రాగేసింది. అది తెల్సుకున్న రమానికి ఒళ్ళుమండి అది సరే బుద్ధిలేకుండా వచ్చి త్రాగింది. నువ్వు సిగ్గులేకుండా పాలన్నీ త్రాగించుకున్నావ్ ? అని గేదెను నాలుగు బాదులు బాదాడు. మర్నాడు పాలు పిండేందుకు ముంత తీసుకుని గేదె వద్దకకెళ్ళగా కాలుతో తన్ని పాలు ఎగచెపుకుంది. కర్రతో కొట్టినా పాలు రాలేదు రోకలి తీసుకుని బాదేందుకు సిద్ధమయ్యాడు. అది చూసిన తండ్రి మర్యాదగా రోకలి అవతలపారెయ్యిరా వెధవా ! నేను తీస్తాను చూడు అని తపుడు కలిపిన బుట్ట గేదెముందెట్టి, అతి తింటుంటే దాని మెడ నిమురుతూ లాలాంచాడు. వెంటనే పాలు రొమ్ముల నిండా నిండాయి. వెంటనే దుత్తనిండా పాలు

పిండుతున్నాడు రామం. ఓరే ! తెలివి తక్కువ దద్దమ్మ ! చూశావా కొట్టి మనుష్యుల్నేకాదు చివరకు పశువుల్ని కదా మార్చలేవు. ప్రేమతో, మంచితనంతో ఎంతపనైనా సాధించవచ్చు అన్నాడు. మర్నాడు రామం భార్య వద్దకెళ్ళి క్షమాపణలు చెప్పి, కాపురానికి తీసుకొచ్చాడు. జీవితంలో ఎప్పుడూ భార్యపై చేయిఎత్తలేదు రామం !

# నిజాయితీ విలువ

రాజమండ్రి రైల్వేస్టేషన్ ట్రైన్ దిగిన జనంతో రద్దీగావుంది. స్టేషన్ ముందు బేరాల కోసం పడిగాపులు పడి కూర్చున్న రిక్షావాళ్ళలో చైతన్యం కలిగింది బేరాలు పోతాయేమో అన్న భయంతో గిట్టుబాటు కాకపోయినా పోటీతో రిక్షాల్ని కట్టేస్తున్నారు. రామయ్య



కూడా అదే ఆవాటంలో వున్నాడు. ఇంతలో ఓ వ్యక్తి సూట్‌కేసు, మనీబ్యాగ్ తీసుకుని రామయ్య రిక్షాలో బేరమాడకుండానే ఎక్కేశాడు. రామయ్య దేవుడ్ని తల్చుకుని ఆ వ్యక్తి చెప్పినజాంపేట వైపుదారి తీశాడు. అడ్రసు సరిగ్గా తెలిని ఆవ్యక్తి, కాసేపు అటూ ఇటూ త్రిప్పించి చివరికి ఓ చోట దిగిపోయాడు. మంచి నీళ్ళు త్రాగడం కోసం రిక్షాని రోడ్ ప్రక్కగా వుంచబోతున్న రామయ్య కళ్ళు జిగేల్మన్నాయి. సీట్‌పై న తళతళలాడుతూ నల్లని మనీబ్యాగ్, రామయ్య నెమ్మదిగా దాన్ని తీశాడు. పాపం ఆవ్యక్తి అడ్రసు తెలేని హడావుడిలో సంచి పదిలేశాడనుకుంటూ జీవ్‌లాగాడు. నిండా వందనోట్లకట్టలు 20 వేల రూపాయలకు

తక్కువుండవు. సంతోషం, భయం రెండూ కలగల్సిపోయాయి. గుండెల్లో ఏదోగాబారా, చుట్టూ చూశాడు. ఎవరూ తనననిని చూడడంలేదు. ఆ డబ్బుతీసుకుంటే తన స్వంతంగా రిక్షా కొనుక్కోవచ్చు. భార్యాబిడ్డలకు మంచి బట్టలు కొనక్కోవచ్చు. కడుపునిండా మంచి తిండితినొచ్చు. తిండి సంగతి గుర్తుకురాగానే ఆకలితో కడపు నకనకలాడింది.

ఆ వ్యక్తి తన రిక్షలోనే డబ్బువదిలేడన్న సాక్ష్యంవేమిటి ? ఆలోచిస్తున్న రామయ్యకి ఒక్కసారిగా ఎవరో భళ్ళున వేపు చర్చినట్లున్పించింది. చమటోడ్చి కష్టపడినా ఇంతవరకూ నీతిగా, నిజాయితీగా వున్న తన బ్రతుకు తనను వెక్కిరించింది. ఛీ.... ఏమిటి ఇలా ఆలోచిస్తున్నాను అనుకున్నాడు. వెంటనే ఆ మనిషి ఎవరైతేనేం ? అతడు బ్యాగ్‌ని నా రిక్షాలో మర్చిపోయాడు. అది అతడికి అందివ్వడం నా ధర్మం, అంతేకాని దాన్ని తీసుకుని కిమ్మనకుండా ఊరెళ్ళిపోవడం అన్యాయం కాదా ! ఎవరూ చూడకపోతేనే దేవు చూస్తాడు. ఎంత వెధవ ఆలోచన వచ్చిందీరోజు అనుకున్నాడు. అనుకన్నదే తడవుగా పోలీస్ స్టేషన్ కెళ్ళాడు. అదే సమయానికి ఆ సంచిని పోగొట్టుకున్న వ్యక్తి ఎస్.ఐ.తో మాట్లాడుతూ కన్పించాడు. రామయ్య వాళ్ళవద్దకెళ్ళి సంగతి చెప్పి మనీ బ్యాగ్ ఇచ్చేశాడు. పెట్టింద పెట్టినట్లున్న ఆ బ్యాగ్‌ని చూడగానే ఆ వ్యక్తి ముఖం చాటయింది. ఎస్. ఐ. మంచితనాన్ని, నీతి నిజాయితీల్నెంతో మెచ్చుకున్నాడు. ఆ వ్యక్తి సంతోషంగా రామయ్యకి రూ. 20/–లు కానుకగా ఇచ్చాడు. ఐతే అక్కడే వచ్చింది చిక్కు ఆ రూ. 20/–లు రామయ్యల అలజడిని కల్గించాయి. అద్దె రిక్షా తీసుకొంటున్నప్పుడల్లా రామయ్యకి ఆ రూ. 20 వేలు గుర్తుకొస్తాయి. న్యాయంగా నీతిగా నిలబడినందుకు తనకి రూ. 20/–లు దక్కాయి. నీతి న్యాయం మర్చిపోయి అవినీతిని నిద్రలేపి, అధర్మానికి చోటిచ్చి తన గుట్టు చప్పుడు కాకుండా ఆ సంచిని దాచేస్తే అప్పుడు 20 వేలు తక్కేవికదా ! నిజాయితీ విలువ రూ. 20/–లు అన్యాయం విలువ 20 వేలే ? ఎంత చిత్రం, న్యాయానికి అన్యాయం జరిగిందని బాధపడ్డాడు రామయ్య.

# పేరాశ

కానూరులో శివ, జీవా, లవ అనే ముగ్గురు మిత్రులుండేవారు. అవూర్లో వానలు పడక కరువుతో ఆవూరి ప్రజలంతా బాధపడసాగారు. ఐతే ఆ వూరి ప్రజలు బ్రతుకు తెరువుకోసం పట్నానికి వలస వెళ్లిసాగారు. ఆ ముగ్గురు మిత్రులుకూడా జీవనోపాధికోసం పట్నానికి బయల్దేరారు. వారు ముగ్గురు కల్సి అడవిదార్లో వెళ్తుండగా ఓ మూట దొరికింది. వారు ఆ మూట విప్పి చూడగా వారికి కళ్ళు తిరిగినంత పనైంది. వాళ్ళు ముగ్గురు కల్సి దాన్ని సమానంగా పంచుకోవాలనుకున్నారు. కానీ, ఆముగ్గురిలో దురాశ మొదలైంది. ఈ సొమ్మంతా ఒక్కరికే దక్కితే బాగుంటుందన్న స్వార్థం వాళ్ళ మందిలో కల్గింది. ఆ ముగ్గుర్లో ప్రతి ఒక్కరూ ఎలాగైనా మిగిలిన ఇద్దర్నే కడుతేర్చాలని ఒకరికి తెలయికుండా ఒకరు దుష్ట పన్నాగాలు పన్నారు. వారిలో ఒకడు ఒరే ! రాత్రయింది. ఈ నగలమ్మి



సొమ్ము చేసుకోవాలంటే మనల్ని దొంగలేమోననని అనుమానిస్తారు. కనుక మనమీ రాత్రికి ఇక్కడే వుండి తెల్లవారగానే ప్రక్క ఊరికెళ్దాం ! అని సలహా ఇచ్చాడు. అందుక మిగిలిన ఇద్దరూ సమ్మతించారు. దార్లో మరొకడు ఔన్రా ! ఈ రాత్రికి మనమిక్కడే వుంటే భోజనాలు ఎలా ? అన్నాడు దానికి మరొకడు దాన్దేముంది ! మనలో ఎవరో ఒకరు ప్రక్క వూరికెళ్ళి భోజనాలు తీసుకొస్తారు మిగిలిన ఇద్దరు ఇక్కడేవుందాం అనే సలహా ఇచ్చాడు. ప్రక్క వూరెళ్ళడానికి ముగ్గురూ సంశయించారు. శివకల్పించుకుని మీరు సందేహపడ నక్కర్లేదు భోజనాని కెళ్ళిన వాడొచ్చే వారకు ఇద్దరం ఇక్కడే వుంటాం అన్నాడు ఓట్టు కూడా వేశాడు. ప్రక్క వూరేళ్ళి భోజనాలు తేవడానికి లవ అంగీకరించాడు.లవకీ ప్రక్క వూరెళ్ళి బోజనాలు తెస్తుండగా ఓ దురాలోచనకల్గింది. తన భోజనం పొట్లం ప్రక్కనెట్టి మిగిలిన ఇద్దరి పొట్లాల్లో విషం కలిపాడు. వారిద్దరూ ఈ విషహారం తిని చనిపోతే ఆ సొమ్మంతా తనకే చెందుతుంది అనుకుని సంతోషించాడు. అక్కడ శివ, జీవాలిద్దరూ కల్సి దుష్ట పన్నాగం పన్నారు. లవ వస్తూనే వాడ్ని కత్తెతో పొడిచిచంపేస్తేవాడి బాగం కూడా మనకే దక్కదుందనుకున్నారు. వీరి పథకం ప్రకారమే లవ వస్తుంటే వెనకనుండి దాడిచేసి పొడిచిచంపేశారు. హమ్మయ్య ! వీడిపీడ వదిలింది. ఇక ఈ సొమ్మంతా మనకే ! అని సంతోషిస్తూ, లవ తెచ్చిన విషహారాన్ని కడుపునిండా తిన్నారు. అంతే కొద్ది సేపటికీ వారు కూడా నురగలు, కక్కుకుని చనిపోయారు.

చూశారా ! దురాశకి పోయి ముగ్గురు మిత్రులు ఎలా బలైపోయారో.

# చేతిలో విద్య

ఆది స్కూల్ ఫైనల్ పాసయ్యాడు. ఆర్థిక పరిస్థితుల వల్ల తండ్రిపై చదువులు చదివించలేదని కొంతకాలం టైప్, షార్ట్‌హేండ్ నేర్చుకుంటే లాభం వుంటుందన్నాడు. ఆదికి ఇష్టంలేదు. నాతోటి వారంతా కంప్యూటర్స్ నేర్చుకొంటున్నారు. ఈ కాలంలో



టైప్‌కి విలువేది? టైప్ నేర్చుకున్నాలేకపోయినా ఒకటే? అని పెదవి విరిచి మాట్లాడాడు. ఆ మాటలు విన్న తండ్రి చూడుబాబూ! చేతిలో విద్యవుంటే ఎప్పుడూ పనికిరాకుండా పోదు. సమయం సందర్భం బట్టి ఆపని విలువవుంటుంది. గుర్తింపువస్తుంది. అన్నాడు. ఆదికిష్టం లేకపోయినా తండ్రి తృప్తికోసం టైప్ షార్ట్‌హ్యాండ్ నేర్చుకున్నాడు. 6 నెలలు గడిచాయి. ఆది టైప్ నేర్చుకోవడంలో స్పీడ్ పెరిగింది. తప్పులేకుండా చేయగల్గుతున్నాడు తన అదృష్టం వరించి ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. కొంతకాలం గడిచింది.

ఓ రోజు మేనేజర్ పిల్చి ఆరోజే పెండింగ్‌లో వున్న కరస్పాండెన్స్ అన్నిటికీ లెటర్స్‌ని తయారుచేసి పంపించాలి అన్నాడు. ఆది ఓ.కె.సార్ అని అన్నింటికీ లెటర్స్ వ్రాసి ప్యూన్‌తో కంప్యూటర్ సెక్షన్‌కి పంపికాపీలు తీసుకునిరమ్మనాడు. క్షణంలో ప్యూన్ తిరిగొచ్చి సార్! కంప్యూటర్స్ అన్నీ పాడయ్యాయట. మూడు రోజులైతేగానీ బాగుకావని చెప్పారు అని కాగితాలిచ్చి వెళ్ళిపోయాడు. ఆది సరాసరి బాస్‌వద్దకెళ్ళి ఆ సంగతిచెప్పాడు.

బాస్‌గుడ్డప్పగించి ఈరోజు ఈలెటర్స్ డిస్పాచ్‌కాకపోతే మన వుద్యోగాలువుండవు. టైపింగ్ సెక్షన్‌కు పంపి కనీసం టైపైనా చేయించుఅన్నాడు. అది తిరిగి కాగితాల్ని ప్యూన్‌కిచ్చి ఇవి టైపింగ్ చేయించుకుని తీసుకురా! అన్నాడు. ప్యూన్ వెంటనే తిరిగొచ్చి సార్ కంప్యూటర్స్ ఫెయిలవడంతో అక్కడ టైప్‌చేయాల్సిన స్రిప్స్‌లు చాలావున్నాయని హెడ్‌గారు చెప్పారు అన్నాడు. అది కల్పించుకుని టైపింగ్ సెక్షన్‌హెడ్ వద్దకెళ్ళి అవసరం గూర్చిచెప్పాడు.


ఆయన విని నాచేతిలో ఏముంది. చూస్తున్నావ్‌గా ఒక్కొక్కరు ఎన్ని స్రిప్స్‌లు పెట్టుకుని బాధపడ్తున్నారో నీకు టైప్‌వచ్చుంటే ఇదిగో నా మిషన్‌పై చేసుకో అన్నాడు. వెంటనే కూర్చునికాగితాలు తీసుకుని టకటకా టైప్‌చేశాడు. టైప్‌లో ఆది నేర్పరితనానికి హెడ్‌గారు ఆశ్చర్యంతో ముచ్చటపడి శభాష్ అన్నాడు. ఆది లెటర్స్‌లన్నీ బాస్ వద్దకు తీసుకెళ్ళి సంతకాలు చేయమన్నాడు. ఆయనకే ఏ లెటర్లోనూ ఒక్క చిన్న తప్పుగాని, సడలిన మార్జిన్‌గానీ కనబడలేదు. సంగతి తెల్సుకుని ఆది పేరును పర్సనల్‌ఫైల్లో వ్రాసుకుని ఆ సంవత్సరం వార్షికోత్సవం రోజున మంచిగుర్తింపున్న వ్యక్తిగా ప్రకటించాడు. దాంతో ఆది వుద్యోగానికి ఢోకాలేకుండాపోయింది. ఒకప్పుడుతన తండ్రి నేర్చుకున్న ఏ విద్య అయినా సరే అవసరాన్ని బట్టి గుర్తింపు తెస్తుంది. నేర్చుకున్న ఏ విధ్య వృధాపోతు అన్నామాటలు ఆదికి గుర్తుకొచ్చాయి. అదే ఇప్పుడెంతో ఉపయోగపడింది.

# మానవసేవే మాధవసేవ

బిక్కవోలులో ధనగుప్తుడనే వ్యాపారుండేవాడు. అతడెంతోన్యాయంగా వ్యాపారం చేస్తూ ప్రతీ సంవత్సరం తనకొచ్చిన లాభాల్లో నుండి కొంత దేవుని ముడుపుగా తిసేవాడు.

బిక్కవోలుకి కొద్ది దూరంలోవున్న గూడపర్తిలో ప్రతీ సంవత్సరం దేవుని తిరునాళ్ళు జరుగుతుండేవి. ధనగుప్తుడు ఆ తిరునాళ్ళకెళ్ళిన తనముడుపుడబ్బులు దేవుని హుండీలో వేసేవాడు. ఎప్పటిలాగే ఆ సంవత్సరం కూడా గూడపర్తి తిరునాళ్ళు మొదలయ్యాయి. ధనగుప్తుడు భార్యాపిల్లలతో గూడపర్తి వైపు నడవసాగాడు. ఊరు దగ్గరపడుతున్నా తిరునాళ్ళ సంబరాలు, హంగులు కన్పించకపోయే సరికి ఆశ్చర్యపోయాడు. ఇంతలో వ్యక్తి సంచితో ఎదురయ్యాడు. అతడ్ని ఆపి ఏమయ్యా! ఊళ్ళో తిరునాళ్ళ కోలహాలమేకాదు? ఆశ్చర్యంగా అడిగాడు ధనగుప్తుడు. ఇంకెక్కడి సంబరాలు బాబూ రాత్రినుండి ఈ ఊరి జనాలకి విషజ్వరాలు అంతా రోగాలతో మంచాలపాలయ్యారు. బ్రతికుంటే బలుసాకైనా తినొచ్చునని నేను వేరే ఊరు వెళ్తున్నాను.అన్నాడతను మరీ ఉర్లో వైద్యుడులేడా? ప్రశ్నించాడు ధనగుప్తుడు. ఎందుకులేదు ఒక్కడే అయినా ఎంతో శ్రమిస్తున్నాడు ఐతే మందులు తెప్పించేందుకు కొంతడబ్బుంది. పేదరికంతో అంతా అల్లాడిపోతున్నారు అన్నాడు ఆ వ్యక్తి.

వెంటనే గూడపర్తి వెళ్ళి వైద్యునితో మాట్లాడాడు ధనగుప్తుడు అత్యవసరంగా మందులు




తెప్పించకపోతే ఊరి ప్రజలు ప్రాణాల్తోవుండటం అంసంభవం అన్నాడు వైద్యుడు. ధనగుప్తుడు వేరే ఏమీ ఆలోచించకుండా తన దగ్గరున్న దేవుని ముడుపుడబ్బునిచ్చి పట్నం నుండి మందులు తెప్పించాడు. వైద్యుడు ఆమందుల్తో అందరి ప్రాణాలు కాపాడాడు.

"మానవసేవే మాధవసేవ" దేవుని సొత్తు బాధితులకు ఉపయోగపడినప్పుడే సార్ధకత ఆవిధంగా సేవచేసిన ధనగుప్తుడ్ని గూడపర్తి ప్రజలు వేనోళ్ళ పొగిడి ఎంతో కృతజ్ఞతను తెలియచేశారు.

# దుర్బుద్ధి

అనపర్తిలో వీరారెడ్డి అనే ధనవంతుడైన వ్యాపారివుండేవాడు. అతను నీతీనిజాయితీతోనే వ్యాపారం చేసి డబ్బు సంపాదించాడు. ఆయన వద్ద చాలా మంది సేవకులుండేవారు? ఊర్లో వర్మ, రంగి అనే దంపతులుండేవారు. అందరకు నమ్మకంగానే పనిచేసేవారు. అందుకే వ్యాపారి ఎక్కువ జీతాలిస్తూ సేవకుల్ని బాగా చూసుకునేవాడు. ఇలావుండగా ఓసారి వ్యాపారి మనవడి పుట్టినరోజు పండుగ జరిగింది. వ్యాపారి నగరంలోని పెద్దమనుష్యులందరికి విందు పెట్టించాడు. చిన్నబాబుకి చాలా కానుకలొచ్చాయి. అందులో ఒకరు ముచ్చటైన చిన్న వ్రజాలహారాన్ని కానుకగాఇచ్చారు. దాన్ని వ్యాపారం మనవడిమెళ్ళోవేశాడు. బాబు మెళ్ళోహారం చూసి దాన్నెలాగైనా కాజేయాలన్న దుర్బుద్ధి పుట్టింది రంగికి అదే సంగతి వర్మ చెవిలో చెప్పింది. వర్మవారించబోతే అడ్డుతగుల్తూ



హారం దొంగిలిస్తే వ్యాపారి ఆస్తి అవగింజంత కూడా తగ్గదు మనం జీవితమంతా హాయిగా గడిపేయవచ్చు అంది రంగి. సరే అలాగైతే  నేనొక నకిలీ హారం అటువంటిదే చేయించుకొస్తాను ఎవరూలేనప్పుడు దాని బాబుమెళ్ళోవేసి నిజమైన హారం మనం తెచ్చుకుందాం అన్నాడు.

మర్నాడే వర్మ ఎవరికీ సందేహం రానిచోట ఓ నకిలీ హారాన్ని చేయించాడు. దాన్ని తెస్తుండగా వ్యాపారింట్లోని తోటలోబాబు ఒక్కడే ఆడుకోవడం చూశాడు వర్మ. వెంటనే బాబు వద్దకెళ్ళి ఆడిస్తూ మెల్లగా హారం మార్చేసి ఇంటికొచ్చాడు వర్మ . ఇంట్లో రంగీ లేకపోవడంతో దాన్ని ఇంట్లో దాచిరంగికోసం బైటకెళ్ళాడు. ఇంతలో వ్యాపారి వద్ద జీతం తీసుకొని ఇల్లు చేరింది రంగి. జీతాన్ని దాయాలని పెట్టిమూతతెరవగా పెట్లో వజ్రాలహారం కన్పించింది. నకిలీహారం చేయించి తెచ్చిపెట్టాడనుకుని దాన్ని తీసుకుని వ్యాపారింటికెళ్ళింది రంగి. అరగంటలో మార్చిన హారంతో ఇల్లుచేరింది రంగి. అప్పుడే వర్మ ఇల్లుచేరాడు. వెంటనే వర్మ తొందరగా మూటముల్లెర్దుకుని రంగితో ఊరువదిలివెళ్ళాడు. కొద్దిసేపు ప్రమాణించి చాలాం దూరం  వెళ్ళి ఓ మండపంలో సేదతీర్చుకోవాలని ఇద్దరూ అక్కడ కూర్చున్నారు. అబ్బా! హారం మార్చడానికెంత భయపడ్డానోతెల్సా! ఎవరూ  లేకుండా చూసి ఎలాగోలాగా మార్చేశాను అన్నాడు వర్మ. ఏంటీ! హారం మార్చింది నేనైతే నీవు మార్చినట్లు చెబుతున్నావ్? అంది రంగి. ఆశ్చర్యంగా వర్మ కంతా అర్థమైపోయింది. నకిలీహారం తెచ్చి నిజమైన హారాన్ని మారిస్తే, దాన్ని రంగి

మళ్లీ మార్చి నకిలీ హారం తెచ్చింది. జరిగిన సంగతి రంగికి అర్థమయ్యేలాగా చెప్పాడు వర్మ. అయ్యో! ఎంతపని జరిగింది అంటూ బాధపడింది రంగి.

చూశావా రంగీ! దుర్బుద్ధి ఎంతపనిచేసిందో, దురాశకుపోయి దేవుడులాంటి యజమాని దగ్గర ఉద్యోగం పోగొట్టుకున్నాం. మనమనుకున్న పని జరుగలేదు. అన్నాడు ఆందోళనగా, నిజమే! అంది రంగి బాధగా.

# పనివాడు నేర్పిన పాఠం

మోర్తలో రాజు, చందు అనే ఇద్దరు మిత్రులున్నారు. వారిద్దరి స్నేహం బాగానే వున్నా మనస్తత్వాల్లో మాత్రం ఇద్దరికీ చిన్నమార్పువుండేది. వృత్తిరీత్యా రాజు వీడియో& మిక్సింగ్ వ్యాపారం చేస్తున్నాడు. రాజు వద్ద నలుగురు కుర్రాళ్ళు కూడా పనిచేస్తున్నారు.



వ్యాపారం బాగానే సాగుతుంది. చందు వ్యవసాయం చేసుకొంటున్నాడు. ఈ మధ్యనే ఖాళీగావున్న రెండెకరాల మెట్టభూమి దున్ని తోటవేశాడు. రోజూ సాయంత్రం మిత్రులిద్దరూ కల్సి మాట్లాడుకునేవారు. ఓ రోజు చందు, రాజు షాప్‌కెళ్ళాడు. అప్పుడు పనోళ్ళతో గొడవపడ్తున్నాడు. రాజు. గొడవకి మధ్యవర్తి అయ్యాడు చందు. వీళ్ళకి ప్రతీసారి అడ్వాన్స్‌లు, ఎప్పుడుపడ్తే అప్పుడు సెలవ్‌లు, ప్రతీసారి డబ్బులు సర్దడానికి నేనేమన్నా కుబేరినా? అన్నాడు రాజు. అవసరాలొచ్చిపడ్తుంటే ఎలా? ఐనా ఊరకనే ఇవ్వాలా? మా

జీతంలో కట్‌చేసి ఇస్తారు కదా! చెప్పారు పనోళ్ళు నిజమే! ఈ లెక్కలన్ని రాసుకోవడమేనా నాపని వ్యాపారాభివృద్ధి అక్కర్లేదా? ఎన్ననిరాసుకోవాలి? ఏమని రాసుకోవాలి? ఏ పని చూసుకోవాలి? ఆవేదనగా అన్నాడు రాజు, ఇరు పక్షాలవాదన విన్నాడు చందు.

సరిసరి చెప్పుకుపోతే వ్యవహారం సాగుతూనే వుంటుంది. రాజుతో నేను మాట్లాడతాను మీ పనిచూసుకోండి అనిచెప్పి వాళ్ళను పంపాడు. రాజూ పనోళ్ళను మనం చూడకపోతే ఎలా? మనల్నికాకపోతే ఎవర్ని అడుగుతారుచెప్పు? కోప్పడకుండా కొంచెం ఆలోచించు పనోళ్ళు వినకుండా రాజుకి సర్దిచెప్పాడు చందు . ఈ విషయంలో ఏ మాత్రం వినను. పనివాళ్ళ సంగతి నీకేం తెల్సు? తోటవేసి జీతానికి కాపలాపెట్టారు. కదా! అదే 10 మంది పనోళ్ళైతే నీకు తెలిసేది. నా బాధ. నచ్చితే వుంటారు. లేకపోతే మానేస్తారు. ఇక్కడితో వదిలేయ్ ఈ సంగతి నిక్కచ్చిగా చెప్పాడు రాజు. మరోమాట చెప్పలేక మిత్రుడ్ని మనసులో మరీ ఇంత కఠినమా? అనుకుని నడిచాడు చందు. చందు తోటకాపలా వాడ్నిపెట్టి నెలగడ్చింది. తర్వాత నుండి రెండ్రోజులకోసార రూ॥20/-లు ఇవ్వండి. రూ.॥50/-లు ఇవ్వండనేవాడు, వాడు జీతం తీసుకునే సరికి జీతం కన్నా వాడుక ఎక్కువైపోయేది, ఇలాగైతే ఎలా? జీతంనేనిచ్చినట్లులేదు. నువ్వు తీసుకొన్నట్లలేదు. కనుక మధ్యలో డబ్బులివ్వను అన్నాడు. అలాగంటే ఎలా? ఎదురు ప్రశ్నించాడు కాపలావాడు. ముందున్న వినయం వాడిలోకాదు. చందు మంచితనం వాడికి అలుసైంది. మధ్యలో డబ్బులివ్వను. ఏదైనా ఎక్కువ పనిచేస్తే దానికి తగ్గడబ్బులిస్తాను. అన్నీ చూడమంటే నావల్లకాదు చెప్పాడు చందు. ఐతే జీతం పెంచండి. లేకపోతే మానేస్తాను అన్నాడు కాపలావాడు ఇంతబాగావీడ్ని చూసుకుంటే ఇదా వీడునాకిచ్చే గౌరవం! ఆశ్చర్యపోయాడు చందు. మరో పనోడ్ని వెతకడం పెద్దపని జడిపిస్తున్నాడు. సరే నువ్వుమానేయ్ అని పనోడ్ని పంపేసి ఆలోచనలో పడ్డాడు.

అప్పుడు రాజుగుర్తొచ్చాడు. మిత్రుడిదారి సరియైంది. విలువైన సామాగ్రి ఇచ్చిపని నేర్పిన ఓనర్న్ మర్చిపొలాలలు పనినేర్చుకున్నామన్నా గర్వం చోటు చేసుకుంది. ఏదీ రాకపోతే బ్రహ్మవిద్య. వచ్చిన తర్వాత కూసు విద్య అనుకున్నాడు చందు. చందు తన మంచితనం వదిలి మరో పనోడ్ని వెతికి పెట్టుకున్నాడు. ఇప్పుడు రాజు కఠినాత్మడిలాకాక బ్రతకనేర్చిన మనిషిలాగ కన్పించాడు చందుకి.

# అదృష్టం తెచ్చిన పొట్టితనం

వీరవరంలో రుద్రయ్య, గంగ దంపతులకు కిరాణాషాపు నడుపుకుంటూ జీవితం వెళ్ళబుచ్చుతున్నారు. ఆవూర్లో ఎక్కువమంది వ్యవసాయం చేసుకున్నప్పటికీ, కొందరు కంపెనీల్లో పనిచేస్తున్నారు. రుద్రయ్య గంగలకు చాలాకాలం తర్వాత ఓ కొడుకుపుట్టాడు.



లేకలేక పుట్టినకొడుకు కనుక ఆ అబ్బాయిని వాళ్ళు వున్న దాంతోనే ఏలోటూ రాకుండా గారంగా పెంచారు. ఆ బాలునికి సిద్ధార్థ అనే పేరుపెట్టారు. సంవత్సర కాలం గడిచినా ఆ అబ్బాయిలో ఎదుగుదల కన్పించలేదు. ఆ దంపతులకు కంగారు పట్టుకుంది. దాంతో వారు ఆందోళనగా చాలా మంది డాక్టర్ల వద్దకు తీసుకెళ్ళి చాలా పరీక్షలు చేయించారు. చివరికి డాక్టర్లు ఇది మరుగుజ్జు తనం, ఇతడింక ఎత్తుపెరిగే అవకాశం లేదు అన్నారు.

20 సంవత్సరాల వయసు వచ్చినప్పటికి ఆ అబ్బాయి పొడవు 4 అడుగుల 6 అంగుళాలు మాత్రమే వున్నాడు. వెల్డింగ్ పన్లో నైపుణ్యం సంపాదించాడు. ఉద్యోగవేటలో పడ్డాడు. సిద్ధార్థ. పని కోసం ఎక్కడికెళ్ళినా ఎత్తు విషయంలో సమస్య వచ్చేది. ఐనప్పటికీ ఓపికగా ప్రయత్నాలు చేస్తున్నాడు సిద్ధార్థ. ఓ రోజు ఓడలు మరమ్మత్తులు చేసే ఫ్యాక్టరీలో ఖాళీలున్నాయని తెల్సి సిద్ధార్థ కూడా దరఖాస్తుచేశాడు. ఇంటర్వ్యూ రోజున అందరితోపాటే సిద్ధార్థ కూడా వెళ్ళాడు. అధికారుల ఇంటర్వ్యూలు చేస్తున్నారు. చిన్న చిన్న టాంక్‌ల్లో బదుల్ బాటంటాక్‌ల్లో పొడవుగా వున్న వాళ్ళైతే ఒంగొని వెల్డింగ్‌లు చేయాల్సి వస్తోంది. ఎక్కువసేపు అలా చేయలేరని అధికారులు తీర్మానించారు. పొట్టిగా వున్నవారైతే ఎక్కువసేపు నిల్చుని వెల్డింగ్ చేయగలరని సిద్ధార్థను ఆ పనికి ఎన్నుకుని ఉద్యోగం ఇచ్చారు. తనపొట్టితనమే తనక ఉద్యోగం రావడానికి కారణమైనందుకు సిద్ధార్థ ఎంతగానో సంతోషించాడు.

# చెప్పుడు మాటలు

కేశవరంలో లక్ష్మీపతి అనే వజ్రాల వ్యాపారి అంగట్లో ఓ వజ్రాలహారం పోయింది. ఆకొట్టును శుభ్రపరిచే రంగన్నపై సందేహం కలగడంతో ఇంటిని సోదాచేయగా హారం దొరికింది. అమాయకుడైన రంగన్నే దొంగతనం చేశాడంటే లక్ష్మీపతికి నమ్మశక్యం





కాలేదు. అసలు దొంగకోసం లక్ష్మీపతి పథకం ప్రకారం రంగన్నవద్దకెళ్ళి ఓరే రంగి? నువ్వే నిజంగా ఈ దొంగతనం చేశావా? లేదా ఎవరైనా నీతో చేయించారు? అనడిగాడు అది విన్న రంగన్న ముఖం చాటేసుకుని తలదించుకున్నాడు. వెధవా! దొంగతనం చేసినవాడివి అజాగ్రత్తగా హారాన్ని పట్టుకెళ్ళడం కూడా చేతకాదా? చూడు ఆహారం నుండి రెండు వజ్రాలు ఎలా పడిపోయాయో అని లక్ష్మీపతి రెండు వజ్రాలను లక్ష్మీపతి రంగన్నకిచ్చాడు. వెంటనే రంగన్న చిరుకోపంతో నేను సరిగ్గానే తీసుకోళ్ళాను బాబయ్యా! కానీ మొదట దాని దొంగిలించిన వీరయ్య దాన్ని నా చేతికి సరిగ్గా అందించక విసిరేశాడు. కనుక రెండు వజ్రాలు రాలిపోయుంటాయి అని నసుగుతూ చెప్పాడు.

మరి ఈ హారంతోపాటు మరో రెండు బంగారు గొలుసులు కూడా కన్పించడంలేదు. అవీనువ్వేతీశావా? ప్రశ్నించాడు లక్ష్మీపతి. ఊహూ! మన మేజనర్ శంకర్ వాటిని దొంగిలించి ముగ్గురు పంచుకుందాం! అన్నాడు అని అమాయకంగా చెప్పాడు రంగన్న అసలు నిజం తెల్సుకున్న లక్ష్మీపతి మర్నాడు శంకర్, వీరయ్యలను పోలీసులకు అప్పగించాడు. చెప్పుడు మాటలు విని తప్పుపని చేశానని లక్ష్మీపతి ముందు రంగన్న లెంపలేసుకోవడంత రంగన్నని క్షమించి తన కొట్లోనే వుంచేసుకున్నాడు లక్ష్మీపతి.

# రెంటికి చెడ్డరేవడి...!

పరమపిసినారైన గుర్వయ్య ఏదోపనిమీద పట్నం వెళ్ళి పని ముగించుకున్న తర్వాత విపరీతంగా ఆకలేయడంతో ఎదురుగా కన్పించిన హోటల్లోకి వెళ్ళాడు. అక్కడ గోడకేళాడుతున్న ధరలపట్టికచూసి ఆశ్చర్యంతో హోటల్ ఓనర్‌వద్దకెళ్ళి. మీ హోటల్లో




రేట్లన్నీ ఎక్కువగావున్నాయి. మరి ఇంత అధికరేట్లు పెట్టి జనాన్ని దోచుకుంటారా! ఇది అన్యాయం! అని చిందులేశాడు. అప్పుడు హోటల్ ఓనర్ శాంతంగా మేం సరైన ధరల్నే నిర్ణయించాం. ఇందులో అన్యాయం, దోచుకోవడం ఏమీలేదు. మేం తాజాగా వండినకూరలు, వేడి అన్నం వడ్డిస్తాం. పదార్థాలన్ని రుచిగా వుంటాయి. నిల్వవుంచిన పదార్థాల్ని వడ్డించం అన్నాడు. అయినా అలాంటి మాటలు పట్టించుకోకుండా మరో హోటల్‌కెళ్ళాడు గుర్వయ్య. ఆ హోటల్లో అతి తక్కువ ధరలుండటంతో ప్లేట్ అన్నం తెప్పించుకుని మొదటిముద్దనోట్లో పెట్టుకున్నాడు. వెగటుగా అన్పించింది. మరో ముద్దనోట్లో పెట్టుకోగానే కడుపులో దేవినట్లయింది. అవేవీ పట్టించుకోకుండా అబగా కడుపునిండా తిని, తక్కువ బిల్లు చెల్లించి ఇల్లుచేరాడు.

ఇంట్లోకి అడుగుపెట్టగానే ఆగకుండా వాంతులు ప్రారంభమయ్యాయి. వాంతులకి తోడు విపరీతంగా కడుపునొప్పిరావడంతో లబోదిబోమని ఏడుస్తూ డాక్టర్ వద్దకి పరిగెత్తాడు.

గుర్వయ్యని పరీక్షించిన డాక్టర్ అయ్యా కుళ్ళిపోయిన, చెడిపోయిన ఆహారం తినడం వల్ల వాంతులయ్యాయి. కడుపునొప్పివచ్చింది. కనుక నిల్వవుంచిన నిన్న మొన్నటి పదార్థాల్ని చౌకగాదొరికే ఆహారాన్ని అస్సలు తినకూడదు. అది ఆరోగ్యానికి హానికరం. తాజాగా వండిన వేడి వేడి అన్నం, కూరలను మాత్రమే తినాలి. అని చెప్పి కడుపులో గడబిడ తగ్గటానికి మందులిచ్చి తన ఫీజుగా పెద్దమొత్తంగా డబ్బుతీసుకుని పంపించాడు.

పాపం... డబ్బుకోసం కక్కుర్తిపడి అడ్డమైన ఆహారం తిన్న ఫలితంగా పెద్ద మొత్తంలో డబ్బు నష్టపోవడమే కాకుండా ఆరోగ్యం కూడా పాడుచేసుకున్నాడు గుర్వయ్య. అందుకే నాటి నుండి ఖరీదు ఎక్కువైనా తాజాగా వున్న తిండినే తింటూ ఆరోగ్యం, డబ్బును కాపాడుకోసాగాడు.

# ఆనందబాష్పాలు

చేబ్రోలులో రఘు అనే ధనికుడుండేవాడు. ఆయనకి దైవభక్తి ఎక్కువ రోజూ దైవధ్యానం చేయందే ఆహారం తీసుకునేవాడుకాదు. రోజు గీతాపారయణం చేస్తుండేవాడు. రఘు తనింట్లో ఓ పౌరాణికునితో పురాణ కాలక్షేపం చేయించాలని ఏర్పాటు చేశాడు. రోజూ



ప్రొద్దున 10 గంటల నుండి 12 గంటల వరకు అతడింట్లో పద్ధతి ప్రకారం భగవతాకాలక్షేపం జరుగుతోంది. ఆ కాలక్షేపానికి ఎందరోభక్తులు వస్తుండేవారు. ఓరోజు పౌరాణికడు భాగవతంలో ప్రహ్లాదోపాఖ్యానంను గూర్చి శ్రోతలక చక్కగా చెప్తున్నాడు.

శ్రోతలు భక్తిశ్రద్ధలతో వింటున్నారు. ప్రహ్లాద చరిత్ర భక్తిపూర్వకంగా, రసవత్తరంగా సాగుతుంది. మహాభక్తుడైన ప్రహ్లాదుని కథ వినడం వల్ల శ్రోతల్లో కృష్ణకి హృదయం కరిగి కళ్ళనుండి ఆనందబాష్పాలు వస్తున్నాయి. ఆ దృశ్యాన్ని చూడగానే రఘు మనస్సు ఆనందంతో పొంగింది. నాటి కాలక్షేపం ముగిసినా తర్వాత శ్రోతలు తమ ఇళ్ళకి వెళ్తుండగా రఘు ఆనందభాష్పాలు కురిపించిన కృష్ణని వుండమని చెప్పి పంచభక్ష్యపరమాన్నాలతో అతడికి భోజనం పెట్టి తాంబూలమిచ్చి పంపాడు. ఈ సంగతి ఊరందరికీ తెల్సింది. మర్నాడు రఘు సభలో ఓ ప్రకటనచేస్తూ ఎవరెవరికి పురాణం విని తన్మయత్వంతో ఆనందభాష్పాలోస్తాయే వారికి తనింట్లోనే భోజనమని ప్రకటించాడు.

ఈ వార్త ఊర్లో క్షణాల్లో వ్యాపించింది. ఓ సోమరి సోము పురాణం పేరుతో కన్నీళ్ళుకార్చేసి లక్షణంగా భోజనం చేసి వెళ్ళొచ్చని రఘు ఇంటికొచ్చాడు. పురాణ కాలక్షేపంలో పాల్గొన్నాడు. అతడు దయాహీనుడవడంతో హృదయ స్పందనకలగలేదు. భాష్పాలురాకపోతే భోజనానికి కూర్చోనివ్వం. బాగా ఆలోచించిన సోము వంటశాలలోకెళ్ళి వంటాయన్నడిగి కొన్ని మిరియాలు తీసుకుని పొడిచేసి ఆపొడిని కొద్దిగా కంట్లో వేసుకుని కూర్చున్నాడు. ఆకారం ఘూటుకి కళ్ళనుండి నీళ్ళురాసాగాయి. కన్నీరు రావటంతో సోముకి భోజనం లభించింది. ఈ సోమరి వల్ల తన మిత్రుల్ని మరికొందరి సోమరుల్ని తీసుకొచ్చాడు. వంటాయన్ని అడిగి మిరియాల పొడిచేసి కంట్లో పెట్టుకుని బాష్పాలురాల్చి భోం చేశారు సోమరిముఠా. కొన్ని రోజులకి మిరియాలు అయిపోగా వంటాయని రఘువద్దకెళ్ళి అయ్యా! మిరియాలు ఐపోయాయి. సగం కూరల్లో సగం ఆనందభాష్పాలకి వాడాను అని చెప్పాడు. అది విన్న రఘు ఆశ్చర్యపోయి శ్రోతల్లో కొందరికి దొంగభక్తి అని గ్రహించి, వంటవానితో మిరియాలపొడి భక్తులకి మాత్రం వాతలతో వడ్డించుమని చెప్పాడు. మర్నాడు దొంగభక్తులైన సోమరులందరికీ భోజనాలవద్దే వాతలతో వడ్డిస్తున్నాడు. అది చూసి దొంగభక్తులు పారిపోతుండగా రఘు వారినడ్డుకుని మీలాంటి దొంగభక్తులకి నేనే అలా చేయ్యమని వంటవానితో చెప్పాను అన్నాడు.

# స్వయంకృషి

మోహన్ పై చదువుల కోసం అమెరిక వెళ్ళినప్పుడు ఆకస్మత్తుగా ఓ చెప్పులుకుట్టే వాడివద్ద కెళ్ళాల్సివచ్చింది. తేగిపోయిన తన చెప్పుల్ని అతనెదుట వుంచి తర్వాగా బాగుచేయమన్నాడు. ఆ వ్యక్తి చెప్పులు బాగుచేసే పన్లో నిమగ్నమయ్యాడు. అతడు సూది, దారం మోహన్ ముందెట్టి అయ్యా! నాచేతి నిండా పనుంది. మీ పని వెంటనే చేయలేను మీరేకుటుకోండి అన్నాడు. మోహన్ అమెరికా వచ్చి కొద్దిరోజులే అయ్యింది. కనుక అక్కడి పద్దతులు బాగా తెలియవు. ఆయన వాడి వైపు కోపంగా చూసి నేనెంత చదువుకున్నానో తెల్సా? నన్ను చెప్పులు కుట్టుమంటావా? అన్నాడు. జోళ్ళుకుట్టే వ్యక్తి మోహన్ అభిప్రాయాన్ని గ్రహించాడు.




ఆ వ్యక్తి చిరునవ్వుతో తయరీ దేశానికి క్రొత్తగా వచ్చినట్లున్నారు, ఇక్కడి పద్ధతులు బహుశా మీకింకా తెలియకపోవచ్చు. చదువున్నవారై వుండి మీ జోళ్ళు కూడా మీరు కుట్టుకోలేని స్థితిలో వున్నారంటే ఆశ్చర్యమేస్తుంది. నేనీ దేశంలో చికాగో విశ్వవిద్యాయంలో ఎమ్.ఎ.విద్యార్థిని. నా తండ్రి వద్ద డబ్బుకిలోటుండదు. మాదేశంలోని విశ్వవిద్యాలయాల్లో మొట్టమొదట మా కాళ్ళపై మేము నిలబడటం నేర్పుతారు. కనుక ఖాళీగా వున్న సమయాల్లోనేనీ పనిచేస్తుంటాను అన్నాడు.

ఆ మాటలతో మోహన్ కళ్ళు తెరుసుకున్నాయి. తన స్వదేశం స్థితి ఆయనకి అప్పుడు అర్థమైంది. మనదేశంలో స్వావలంభన ఉండదు. చాలామందిలో కష్టించి పనిచేసే మనస్తత్వం అసలే లేదు. ప్రతీ ఒక్కరూ తమ పని తాము చేసుకున్నప్పుడే మనదేశం కూడా అభివృద్ధి పథంలోకి దూసుకెళుతుంది,

# చదువుతో సార్థకత

భక్తివుంటే ముక్తి వస్తుందని గ్రహించిన కొందరు భక్తులు షిర్డిసాయికి కిరీటం చేయించాలని భక్తుల నుండి చందాలు వసూలు చేశారు. స్వర్ణకారుడు కొలతలు తీసుకొని బంగారం కిరీటాన్ని తయారుచేశాడు. సుముహూర్తం రోజున ఊరంతా సందడిగావుంది. మేళతాళాలలతో ఊరేగింపుగా కిరీటాన్ని శుద్ధి చేయడం కోసం నదీ తీరానికెళ్ళారు.



స్వర్ణకారుడు కిరీటాన్ని పట్టుకుని మొలలోతు నదిలో మూడుసార్లు మునిగి శుద్ధి చేసినట్లు పెద్దలకి చెప్పి ఇచ్చాడు.

భక్తజనం షిర్డీసాయి నామంతో స్నానం ముగించి బయల్దేరారు. కిరీటాన్ని నదినుండి ఒడ్డుకితేస్తూ ఆగండి అన్నాడు పూజారి కొడుకు. కిరీటాన్ని తదేకంగా చూస్తూ, ఎందుకు ఆగమన్నావ్ అని అంతా ఆశ్చర్యంగా అడిగారు. ఇది అసలు కిరీటింకాదు అన్నాడుతను కాదా? అని అంతా చూస్తుండుగానే నది నుండి మరో కిరీటాన్ని తెచ్చి చూపాడు. అందరూ గుమ్మిగూడారు. అందులో ఏది అసలు-ఏది నకిలీలని పూజారి కొడుకునడిగాడు. ఆవూరి పెద్ద మీముందే చూపిస్తావుండండి? అన్నాడు.


ఓ వెడల్పుపాత్ర ఓ పెద్దగిన్నె తెప్పించాడు. ఇదంతా చూసి ఎప్పుడెళ్ళిపోయాడో స్వర్ణకారుడు, వెడల్పుపాత్రలో నీళ్ళులేకుండా వుంచాడు. పెద్దగిన్నెనిండా నీరు నింపాడు. నిదానంగా స్వర్ణకారుడు శుద్ధిచేసిన కిరీటాన్ని గిన్నెలోవేశాడు. అందరూ చూస్తున్నప్పుడ వెడల్పుపాత్రలో కొంతనీరు పెద్దగిన్నె నుండి జారిపడింది. ఆ నీటిని భద్రపర్చాడు. తర్వాత చెరువు నుండి తెచ్చిన కిరీటాన్ని మళ్ళీ గిన్నెలో నిండుగాముంచి అందులోవేశాడు. అదికొంత నీటిని నెట్టింది. చూశారా పెద్దలూ! అర్కెమెడిస్ సూత్రప్రకారం బంగారం కన్నా రాగి, వెండి వస్తువుల పరిమాణం ఆకారం ఒకటే ఐనా బరువు ఎక్కువ కనుక అవి ఎక్కువ నీటిని నెట్టాయి. ఇందాక మనం భద్రపర్చిన నీరు ఈనీరు చూసి చెప్పండి. ఏది ఎక్కువో అన్నాడు. పూజారిచ్చిన కిరీటమే ఎక్కువ నీటిని నెట్టింది. అని అంతా చెప్పారు.

జనమంతా అసలు కిరీటమేదో, నకిలీ కిరీటమేదో తెల్సుకున్నందకు ఆనందంతో పూజారి కొడుకుని అభినందించారు.

చదివిన సంగతి వెంటనే మర్చిపోయే నేటికాలంలో ఎప్పుడో చదువుకున్న సంగతి ఇప్పటికీ గుర్తుండి,గ్రామానికి ఉపయోగపడినందుకు అతడు చాలా తృప్తిపడ్డాడు. పెద్దలందరూ చదువుకున్న చదువు సార్థకమైందని పొగిడారు. పూజారి కొడుకు స్వంతగ్రామంలో సన్మానింపబడ్డాడు. అతడ్ని అందరూ ఆరాధానాభావంతో చూడసాగారు.

# మంత్రి పదవి

ఓ దట్టమైన అడవిలో రాజు సింహం వద్ద మంత్రి పదవి ఖాళీ అయ్యింది. తోడేలు, నక్క, కుక్క, వేర్వేరుగా సింహం వద్ద కెళ్లి మంత్రిపదవి తనక్వివ్వల్సిందిగా కోరాయి. రాజుపనుల తొందర్లో తర్వాత మాట్లాడుదామని వాటిని పంపేసింది. రెండు రోజుల



తర్వాత సింహం తోడేలుని తనవద్దకి పిలిపించుకుని అప్పగించిన విధులన్నీ ఒక్క తప్పుల్లేకుండా నిర్వర్తించగల సమర్థత నీకుందా? ఆనడిగింది. ఆ ప్రశ్నకి తోడేలు సంతోషంతో ఎగిరి వినయంగా రాజా! 10 సంవత్సరాలుగా నేనీ అడవిలో అన్ని జంతువుల్తో కల్సిమెల్సి వుంటున్నాను. పరిపాలనలో మీకు ఏ తప్పు జరక్కుండా చూడగలను. కావాలంటే నా విషయంలో మీరే జంతువునైనా పిల్చి అడగండి? అంది.

తోడేలుని పంపిన తర్వాత సింహం నక్కని పిల్చి అదే ప్రశ్న అడిగింది. దానికి నక్కరాజా! నేనొక్క తప్పు కూడా చేయకుండా నాకప్పగించిన పనుల్ని సమర్థవంతంగా చేయగలను. ఎందుకంటే ఇతర జంతువుల్లో జిత్తులమారి ఆలోచనల్ని పసిగట్టి వాటి ఆటలు కట్టించడంలో నాకు సాటి ఎవరూరారు. ఈ సంగతి మీకు తెలియనిదికాదు అంది. నీ జిత్తులమారి మాటల్తో నన్ను కూడా మోసం చేయగలవు ఔనా? అంది సింహం నవ్వుతూ. అమ్మమ్మా! ఎంతమాటన్నారు. నా తెలితేటల్తో ఒక తప్పుజరక్కుండా పరిపాలనలో మీకు ఉపయోగపడాలన్నదే నా ఆశ. అంతేగానీ మిమ్మల్ని మోసం చేసి ఈ అడవిలో బ్రతకగలనా? అంది నక్క అతి వినయంగా.

తర్వాత సింహం కుక్కనిపిల్చి అదే ప్రశ్న అడిగింది. దానికి కుక్కరాజా! ఒక్క పొరపాటుకూడా జరగకుండా పరిపాలన చేయడం మీకు సాధ్యం కాదు. ఈ విషయంలో మీకు హామీ ఇవ్వలేను అంది బెదరకుండా. అలాంటప్పుడు నువ్వింత పెద్ద ఉద్యోగానికి ఎలావచ్చావ్? ద్వారం వద్ద కాపలా కాసే వుద్యోగం చేసుకోవచ్చుకదా? అంది సింహం మన్నించండి రాజా! మనమేదైనా పన్లో తప్పుచేసినప్పుడు ఆపని అమలు చేస్తున్న దశలో గ్రహించవచ్చు. తర్వాత ఆతప్పుని సరిచేయవచ్చు. ఇందులో నాకు నేర్పుందని భావిస్తున్నాను. నా నేర్పు ఈ అడవిని పాలించడంలో మీకు శ్రేయస్కరమన్పించి వచ్చాను అంది. సింహం కుక్కని వచ్చి మర్నాడు వుద్యోగంలో చేరమంది. సింహం వద్ద దివాన్‌గావున్న పులికి ఇదంతా విడ్డూరంగా తోచింది. అదేంటి రాజా! తోడేలు, నక్కల్ని కాదని భయం, భక్తి లేకుండా మాట్లాడిన కుక్కకి మంత్రిపదవి ఇచ్చారు. యోచన నాకర్థం కాలేదు. అంది పులి సందేహం విని సింహం కుక్కవిశ్వాసానికి మరోపేరంటారు కదా! తప్పులు చేయ్యనని ఎవరైనా అంటే అది అబద్ధం.

ఈ విషయంలో కుక్కలో నిజాయితీ గమనించాను. వుద్యోగమిచ్చాను. కుక్కల్లో ధైర్యసాహసాలు కూడా వున్నాయి. అందుకే నాముందు నిజాయితీగా మాట్లాడింది అంది. ఔను! మీ నిర్ణయం బాగుంది సమర్థుడైన కుక్కని మంత్రిగా నియమించడం నాకెంతో సంతోషంగా వుంది అంది పులి తృప్తిగా, తనకి ఇవ్వబడిన విధుల్ని సక్రమంగా నిర్వహిస్తూ కుక్క సింహం మెప్పుపొందింది.

# చేటు తెచ్చిన అత్యాశ

సత్యం చాలాపేదవాడు. కూలిచేసుకుని కాలం నెట్టుకొస్తున్నాడు. పూటగడవటం కూడా కష్టంగా ఉండేది. దాంతో ప్రక్కవారి వద్ద అప్పులు చేయడంతో అవి తీరక తడిసిమోపెడై అప్పిచ్చిన వాళ్ళు సతాయించడంతో పూటగడవకపోవడంతో జీవితంపై విరక్తి కలిగి ఆత్మహత్య చేసుకోవాలని తలచాడు. ఓ రోజు రాత్రి తనింటిముందున్న మర్రిచెట్టుకు ఊరేసుకుందామని ప్రయత్నింస్తుండగా ఏం సత్యం! చావాలను కొంటున్నావా! చచ్చి నేను చూడు విముక్తిలేక తిరుగుతున్నాను అన్న మాటలు విన్పించడంతో ఏవరు?



ఎవరు కన్పించరే అని భయంగా అడిగాడు సత్యం. అనారోగ్యంతో చచ్చి కోరికలు తీరని చలం దెయ్యంగా మారి ఆ మర్రిచెట్టుపై ఎప్పట్నుండో కాపురముండి సత్యం బాధలు చూస్తున్నాడు. తనముందు ప్రత్యక్షమైన చలంతో నీపనే సుఖం. దెయ్యంగామారినా ఏ బాధల్లేవు నీకు అని తన బాధంతా చెప్పాడు సత్యం. ఏం సుఖం సత్యం.

ఇటు మనిషికాక అటు విముక్తి దొరక్క త్రిశంకు స్వర్గంలాగుంది నా పరిస్థితి అది సరేగానీ నేను నీకు ఓ సాయం చేస్తా మరెప్పుడూ ఇలాంటి పిచ్చిపనులు చేయకు అని చెట్టు తొర్రలోనుండి కొంత సొమ్మును సత్యానికిచ్చి అదృశ్యమయ్యాడు చలం.

తంతే బూరెలబుట్టలో పడినట్లుంది. దెయ్యమిచ్చిన డబ్బుతో చిన్న కిరాణ్‌షాప్ పెట్టాడు. కాలం కల్సిరావడంతో పరిస్థితులు చక్కబడ్డాయి. డబ్బు దగ్గరకు రాగానే మరింత ఆశ పెరిగింది. సత్యంకి మంచివాడైన చలం మళ్ళీ కన్పిస్తే లేని బాధలు చెప్పి మరింత డబ్బు గుంజాలన్న దుర్బుద్ధి పుట్టింది. ఓ రోజు రాత్రి సత్యం ముందు ప్రత్యక్షమై కుశల ప్రశ్నలేసిన సత్యం దెయ్యంఒ ఏం బాగోలేదు. వ్యాపారంలో నష్టమొచ్చింది. ఊరినిండా అప్పులు. ఏం చేయాలో తోచట్లేదు. అని దొంగకన్నీరుకార్చాడు. అసలే జాలిగుండె కల్గిన చలం మళ్ళీ ఎక్కువ మొత్తాన్నిచ్చి ఆదృశ్యమయ్యాడు. సత్యంలో చలం చేసిన సాయం మంచిబుద్ధి తేవడానికి బదులు డబ్బుపై మరింత ఆశపెంచిది. దెయ్యాన్ని శాశ్వతంగా తనవద్దేవుండేటట్లు చేసుకుంటే ఇంకా ధనవంతుడిగా మారొచ్చునన్న దురాశ కల్గింది. సత్యానికి వెంటనే ప్రక్క వృక్షంలో వున్న మంత్రగాడ్ని ఆ రోజు రాత్రి తీసుకొచ్చాడు.

దెయ్యాన్ని తనింట్లో బంధించడానికి మర్రిచెట్టు చుట్టూ ముగ్గులేసి నిమ్మకాయలు వేసి హంగామా చేశాడు. మాంత్రికుడు దెయ్యం మంచితం ముందు మంత్రగాడి ఆటలుసాగలేదు. అతడు ప్రయోగించిన మంత్రాలు వాద్నేత్రిప్పికొట్టడంతో పరుగులు తీశాడు మాంత్రికుడు.

సత్యం అత్యాశను పసిగట్టిన చలం కోపంతో సత్యం యావదాస్తిని సర్వనాశనం చేశాడు. సత్యాన్ని మొదటి స్థితి కన్నా ఘోరమైన స్థితికి తీసుకొచ్చాడు. సర్వం కోల్పోయిన సత్యం తన దుర్బుద్ధిని తల్చుకుంటూ బాధపడ్డాడు.

# పరివర్తన

తన అభిమానహీరో సిన్మా రిలీజై రెండు రోజులైంది. ఎలాగైనా సిన్మాచూడాలని ఆతృతగా వుంది తేజకి. చేతికి చిల్లిగవ్వలేదు. జీతమందుకోగానే ఖర్చుల నిమిత్తం తండ్రి ఇచ్చిన పాకెట్‌మని ఎప్పుడో ఖర్చయిపోతుంది. ఇప్పుడు నెలాఖర్లో సిన్మాకి డబ్బులడిగితే




సిన్మాచూడాల్సిందే కానీ ఎలా? ఆలోచిస్తుంటే తేజకి ఓ ఐడియా వచ్చింది. వెంటనే తల్లి దగ్గరకెళ్ళి నోట్‌బుక్స్ కొనుక్కోవాలని అబద్ధం చెప్పి రూ။ 50/లు అడిగాడు. నిజమేననుకుని రూ။ 50/-లు ఇచ్చింది. తల్లి. ఆ డబ్బులు జేబులోవేసుకుని ఆనందంగా హాల్‌కి

బయల్దేరాడు తేజ. థియేటర్‌కి చేరేసరికి హౌస్‌ఫుల్ బోర్డు పెట్టివుంది. గంటముందుగానే అడ్వాన్స్ టిక్కెట్స్ ఇచ్చేశారని తెలియడంతో ఒక్కసారిగా నీరుగారి పోయాడు తేజ. ఏం చేయడానికి పాలుపోక

నిరాశగా అక్కడే నిలబడివుండగా కొంచెం దూరంలో బ్లాక్‌లో టిక్కెట్లు అమ్ముతున్నవాడు కన్పించాడు. ప్రాణం లేచివచ్చింది. మళ్లీ రూ ။20/-ల టిక్కెటిని రూ။50/-లకి కొన్నాడు. డబ్బుపోతేపోయింది. టిక్కెట్ దొరికింది. అంతేచాలు అనుకుంటూ ఆనందంగా గేట్ కీపర్‌కి టిక్కెట్టిచ్చిలోపలికి వెళ్ళబోయాడు. గేట్‌కీపర్ టిక్కెట్ త్రిప్పి తేజకి ఇచ్చేస్తూ, ఈ టిక్కెట్‌నే బ్లాక్‌వాడు తనకిచ్చాడని తెల్సివాడు చేసిన మోసానికి కోపంతో రగిలిపోయాడు తేజ. వాడ్నిపట్టుకొని నిలదీద్దామని ఆవేశంగా బైటకొచ్చి ఎంతవెతికినా కన్పించలేదు.


వాడ్నితిట్టుకుంటూ చేసేదిలేక ఆలశ్యంగానైనా వెళ్దామనుకుని కాలేజీకొచ్చాడు. దిగులుగా వున్న మిత్రుడ్ని చూసి రవి పలకరించి సంగతేంటని అడిగాడు. బాధగా జరిగింది చెప్పాడు తేజ. నీకిలా కావాల్సిందే కటువుగా అన్నాడు రవి. ఆ బ్లాక్‌వాడిచేతిలో నేను మోసపోవడం నీకంత ఆనందంగా వుందా? కోపంగా అడిగాడు తేజ. రవి నవ్వి లేకపోతే నువ్వుచేసిందేంటి కాలేజీ విద్యార్థిని బైటకొన్న టిక్కెట్లు చెల్లవు అని హాలుముందే బోర్డు వుంటుంది.

జనం బ్లాక్‌వాళ్ళ చేతుల్లో మోసపోకూడదని వాళ్ళముందే బోర్డుపెడ్తారు. చదువుకున్న వాడివి నీబుద్ధి ఏమైంది? బ్లాక్‌లో ఎందుకు కొనాలి? బ్లాక్‌లో టిక్కెట్లుమ్మేవాళ్ళు అవకాశం చూసి చెల్లనివి కూడా అమ్మేస్తారు. నీలాంటివారుండబట్టే వాళ్ళఆటలు సాగుతున్నాయి. చదువుకున్న వాడివై ఇలా చేయడం బాగుందా? అన్నాడు.

తేజ బదులు చెప్పలేక తలదించుకున్నాడు. అది మాత్రమేకాదు. నోట్‌బుక్స్ అని అమ్మవద్ద అబద్ధం చెప్పి డబ్బు తీసుకుని మోసం చేశారు. తనబిడ్డే తనని మోసగించినందుకు నీతల్లెంత బాధపడ్తుందో ఆలోచించు! అన్నాడు రవి తేజ భుజం తల్లి. తేజకళ్ళు తెర్చుకున్నాయి. ఇకపై ఎన్నడూ ఇటువంటి పనికిమాలిన పనులు చేయకూడదని తేజ గట్టిగా నిర్ణయించుకున్నాడు.

# చెట్టుమీద పిల్లి- చెట్టుక్రింద పులి

ఓ అడవిలో పిల్లి, పులి వుండేవి. పిల్లికి చాలా తెలివితేటలున్నాయి. పులికి మాత్రం ఆకలెక్కువ. తెలివితక్కువ. అందుచేత పిల్లిని గురువుగా భావించి పులిగెంతడం, దూకడం, పరిగెత్తడం, వేటాడటం శ్రద్ధగా నేర్చుకుంది. పులిరోజూ వేటాడి, వేటాడిన మాంసంలో కొంత పిల్లికి గురుదక్షిణగా ఇచ్చేది. నక్కల, కుక్కల బారి నుండి గురువుగార్ని పులికాపాడుతుండేది. అలా చాలా వరకూ పిల్లికొచ్చిన విద్యలన్ని పులికొచ్చాయి. ఓరోజు పులికి ఎక్కడా ఏ చిన్న జంతువు దొరకలేదు. ఆకలికి తట్టుకోలేకపోతుంది. దానికో




దుర్బుద్ధి కల్గింది. పిల్లిని తినేస్తే ఈ పూటకి నా ఆకలి తీరిపోతుందనుకుని ఇంకా నేర్చుకోవాల్సిన విద్యలేమైనా వున్నాయేమోనని  సందేహించింది. ఎప్పట్లాగే పిల్లివద్దకెళ్లి గురూ! నాకన్ని విద్యలు వచ్చినట్లేనా? లేక ఇంకేమైనా వున్నాయా? అనడిగింది. ఆ .... నీకన్ని విద్యలొచ్చినట్లే అందిపిల్లి.

నాకురాని విద్యలు కాని చెప్పని విద్యలు కానీ నీవద్ద ఏమీ లేవుకదా! అంది పులి. లేవండిపులి ఇప్పుడు నీవు ఛస్తే అందిపులి. ఎందుకు ఛస్తాను? అందిపిల్లి, నే చంపితే? అందిపులి శిష్యుడు గురువుని చంపుతాడా? అందిపిల్లి. నే చంపితే? అందిపులి. శిష్యుడు గురువును చంపుతాడా? అందిపిల్లి.  ఆకలేస్తే ఆకలి తీరడానికి గురువునైనా చంపితే తప్పేమిటి? అని పులి పిల్లిమీద రాబోయింది. పిల్లి హడలిపోయింది.

పిల్లి గురూ! ఇంతకాలం నీ విద్యలన్నీ నీ పొట్టలోవున్నాయి. ఇకనేవు, నీ విద్యలన్నీ నా పొట్టలోనే వుంటాయి. నిన్ను సటుక్కున మ్రింగేస్తాను అందిపులి. ఎవరైనా చెట్టుకి కాసిన పళ్ళని తింటారు కానీ చెట్టును తింటారా? అని పిల్లి వెనక్కి కొంచెం కొంచెం జరిగి వెంటనే  ఓ పెద్ద చెట్టుఎక్కేసింది. చెట్టుమీద పిల్లి. చెట్టుక్రిందపులి. చెట్టెక్కుదామని పులి ప్రయత్నించింది. కానీ ఎక్కలేక తాటిపండులాగ జారింది. ఎముకలు విరిగి, ఒళ్ళు హూనమైంది. ఇక చెట్టేకే ప్రయత్నం మానుకున్న పులి పిల్లతో గురు! నాకు చెట్టెక్కడం రావడం లేదెందుకు? అంది. దానికో పద్ధతుంది. అలాగైతేనే చెట్టెక్కగల్గుతారు. ఎవరైనా

లేకపోతే ఎక్కలేరు అంది పిల్లి. ఏమిటీ పద్ధతి ఆ పద్ధతి నాకు నేర్పలేదా? అనడిగింది పులి. నీ దొంగబుద్ధి నాకు ముందే తెలుసు. గుట్టలు ఎక్కడం నేర్పాను తప్ప చెట్టెక్కడం నీకు నేర్పలేదు. గురుద్రోహివి. ఈ విద్య నీకు నేర్పినట్లైతే ఇప్పుడు నీవు చెట్టెక్కినన్ను మ్రింగేసేదానివి. కనుకనే నా ఆత్మరక్షణ కోసం ఈ చెట్టెక్కే విద్యను నావద్దే వుంచుకున్నాను అని పిల్లి చెట్టుమీద నుండి మరో చెట్టుమీదకి దూసుకుంటూ వెళ్ళిపోయింది పిల్లి. తెలివికి పులి తెల్లబోయి చూస్తూ నిలబడిపోయింది.

# ఇంటి దొంగ

ఆరోజు 10వ తరగతి పరీక్షా ఫలితాలొచ్చాయి. శర్మ ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యాడు. ఆ సంగతి తండ్రైన గోవింద్‌కి సంతోషంగా చెప్పి, డాడీ! ఏను మాఫ్రెండ్స్‌కి మంచి పార్టీ ఇవ్వాలనుకొంటున్నాను. ఐదొందలివ్వండి. అనడిగాడు గోవింద్. అదిరిపడి ఏంట్రా




నువ్వనేది? పాయ్యాప్ సంతోషం....ఓదో ఓ పదో, పాతికో తీసుకెళ్ళి పార్టీ ఇవ్వు అన్నాడు. ఐదొందలివ్వండి డాడీ! నేను ఫస్ట్‌క్లాస్‌లో పాసైతే ఘనంగా పార్టీ ఇస్తానని మాఫ్రెండ్స్‌కి చెప్పాను. ఇప్పుడు నేను వారిముందు అవమానంగా ఫీలవ్వాల్సి వస్తుంది అన్నాడు శర్మ. ఒకే శర్మ! అవమానంగా ఫీలవ్వాల్సినదేంలేదుగానీ ఇదిగో ఈ రూ॥50/-లు తీసుకెళ్ళి మీ ఫ్రెండ్స్‌కి పార్టీ ఇవ్వు అన్నాడు. అంతే శర్మ ఆనోట తీసుకోకుండా సర్రున ఇంట్లో

నుండి బైటకొచ్చేశాడు. అంతే ఇక మధ్యాహ్నం, రాత్రి క్కూడా ఇంటికి రాలేదు. తల్లితండ్రులిద్దరూ బెంబేలెత్తిపోయారు. వున్నది ఒక్కగానొక్కకొడుకు. వాడు కంటికెదురుగా లేకపోయేసరికి తల్లి అన్నం, నీళ్ళుమానింది. నీరసమొచ్చి మంచం పట్టింది. గోవింద్ కూడా చాలా బాధపడుతున్నాడు.


ఇక ఆలస్యం చేయకుండా తండ్రి పోలీస్‌స్టేషన్‌కెళ్ళి తనకొడుకు ఇంటినుండి వెళ్ళినట్లు పూర్తివివరాలు తెలిపారు. తర్వాత పత్రికల్లో శర్మఫోటీ వేయించి తల్లి మంచంపట్టినట్లు వెంటనే రమ్మని, శర్మ నెవరైనా తీసుకొనే రూ॥ 1000/లు బహుమతిస్తానని ప్రకటించాడు. ప్రకటన పేపర్లోవచ్చిన మర్నాడు ప్రొద్దున్నే శ్రీను అనే వ్యక్తి శర్మని గోవింద్ ఇంటికి తీసుకొచ్చి అయ్యా మీ అబ్బాయిని తెచ్చానండి అన్నాడు. ఆ మాటవిన్న తల్లి మంచం మీ్మద నుండి లేచివాచ్చి కొడుకునెత్తుకుని సంతోషించింది. పేపర్ ప్రకటన ప్రకారం రూ॥1000/-ల బహుమతి ఇచ్చాడు. గోవింద్ తల్లికొడుక్కి స్నానం చేయించి మంచి బట్టలేసి టిఫిన్ పెట్టింది. తర్వాత శర్మతల్లితో అమ్మా! నేనలా బైటకెళ్ళివస్తాను అని బైటకొచ్చి శ్రీను ఇంటికెళ్లాడు. శ్రీను శర్మను చూడగానే రూ॥1000/-లు చేతికిచ్చి ఏంటిబాబూ ఈ నాటకం? అన్నాడు.

శ్రీనూ! నేను మా ఫ్రెండ్స్‌కి పార్టీ ఇవ్వాలని మానాన్నని ఐదొందలడిగాను ఆయన ఇవ్వలేదు. కోపంతో పారిపోయివచ్చాను. మర్నాడు పత్రికలో నన్నువెతికి తీసుకొచ్చిన వారికి రూ॥1000/లు బహుమతి ఇస్తానని ప్రకటించాడు. అది చదివిన నేను ఆ డబ్బునెలాగైనా పొంది మా ఫ్రెండ్స్‌కి పార్టీ ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. నువ్వు తెల్సిన మనిషివి కనుక నీవద్దకొచ్చి నేను నీకు దొరికినట్లు నీవు నన్ను మా వాళ్ళకప్పగించినట్లు నాటకమాడాను. నీవు నేను చెప్పినట్లు నటించి ఈ డబ్బు నాచేతికొచ్చేలాగ చేశావ్ అందుకు నీకు వంద ప్రజెంటేషన్! అని వివరించి చెప్పాడు శర్మ.

ఓహో! ఇదొక ఇంటి దొంగనాటకమా? అని నవ్వి వంద తీసుకున్నాడు శ్రీను.

# మూఢ నమ్మకాలు

రుద్ర మూఢనమ్మకాలు, చాధస్తంగల వ్యక్తి, ప్రతీపనికి ముందు పంచాంగం, మంచి ముహూర్తం చూసుకుని కాని పని ప్రారంభించేవాడు కాదు. తరచు జ్యోతిష్యుల్ని ఇంటికి పిలిపించుకుని పెద్ద మొత్తంలో డబ్బిచ్చి జాతకం చెప్పించుకునేవాడు. ఓ రోజు రుద్ర ప్రక్కవూరి వ్యాపారి వద్ద చేసిన రూ॥50వేలు వరహాల అప్పు తీర్చడానికి బయల్దేరుతూ... డబ్బు మూటకట్టి ఇంట్లోంచి బైటకిరాగానే గుమ్మంలో నల్లపిల్లి ఎదురొచ్చింది. అంతే ఆక్షణమే ప్రయాణాన్ని మర్నాటికి వాయిదావేసి డబ్బుమూటతో ఇంట్లోకొచ్చేశాడు. అది చూసిన రుద్ర భార్య అతనికితో వాగ్వివాదానికి దిగింది. ఎందుకండి పిల్లి ఎదురొచ్చిందని, ఎవరోతుమ్మారని చేయాల్సిన పనులు వాయిదావేస్తారా? అలా చేయడం వల్ల విలువైన సమయాన్ని నష్టపోవడం తప్ప వచ్చే లాభమేమీ వుండదు. కనుక ఎప్పుడు చేయాల్సిన



పని అప్పుడే చెయ్యండి. ముహూర్తాలు చూసుకుని పనులు చేయడం శుద్ధదండగ. పనిపై చిత్తశుద్ధి, ఏకాగ్రత్త వుంటే ఎన్ని అడ్డంకులెదురైనా నెరవేరుతుంది. అని చెప్పింది. రుద్ర మండిపడ్తూ నీలాంటి దేభ్యపుమోహానికి ముహూర్తం, జాతకాల విలువ గూర్చి ఏం తెలుస్తుంది? మంచి ముహూర్తంలో పనిప్రారంభిస్తే సులువుగా మంచి ఫలితాలొస్తాయి. జ్యోతిష్యంద్వారా వచ్చే కాలంలో సంభవించే ప్రమాదాల్ని ముందే తెల్సుకుని జాగ్రత్తపడవచ్చు. పిల్లి ఎదురొచ్చిన, ఎవరైనా తుమ్మినా చేయబోయే పని విఫలమౌతుందని పెద్దలు ఎప్పుడో చెప్పారు. తెల్సిందా? అన్నాడు కోపంగా.

భర్తకెదురు చెప్పలేక మౌనంగా వుంది రుద్రభార్య. రుద్ర ఆ వరహాల మూటని పెట్లోపెట్టి ఇతర పనులు చేయడంలో నిమగ్నమయ్యాడు. రాత్రైంది. భోజనాలు చేసి భార్యాభర్తలిద్దరూ పడుకున్నారు. ఎతల్లారి కోడికూసేవేళ మేల్కొన్న రుద్రకి ఇల్లంతా చిందరవందరగా వుండటం, పెట్టి తెర్చి వుండటంతో గుండెజల్లుమంది. పెట్లో దాచిన 50 వేల వరహాలమూటతోపాటు విలువైన వస్తువులన్నీ దొంగలెత్తుకెళ్ళారని గ్రహించి ఏడుస్తూ కష్టపడి సంపాదించిన సొమ్మంతా దొంగలెత్తుకెళ్ళారు బాబో. ఇప్పుడు అప్పెలా తీర్చాలిరా అని ఏడ్వటం మొదలెట్టాడు. అప్పుడు తన భార్య మూఢనమ్మకాలు పట్టుకువ్రేలాడి పిల్లి ఎదురొచ్చిందని ప్రయాణాన్ని మానుకుని 50 వేల వరహాలు దొంగలపాలు జేశారు. మూఢనమ్మకాలు పట్టించుకోకుండా వుండుంటే నిన్నటితో అప్పుతీరిపోయుండేది కదా?మూఢనమ్మకాల వల్ల ఎంతటి అనర్థాలొస్తాయో నేటికైనా గ్రహించారా? అంది దెప్పిపొడుపుగా, అప్పట్నుండి మూఢనమ్మకాలు వదిలేశాడు రుద్ర.

# మట్టిలో మాణిక్యాలు

తేతలి గ్రామంలోని హైస్కూల్‌కి రామనాథ్ హెడ్మాష్టార్‌గా వచ్చారు. ఆ స్కూల్లో పిల్లలు చింపిరిజుట్టుతో పాతబట్టతలతో వున్నారు. వారి రూపురేఖలు వారి పేదరికాన్ని సూచిస్తున్నాయి. వారంతా వెనకబడిన తెగలకు చెందినవారు. ఆస్కూల్లో సువర్ణ అనే



ఆవిడ సహాయక ఉపాధ్యాయురాలిగా వుంది. రామ్‌నాథ్‌కి వారంలోనే ఆవిడంటే ఏమిటో అర్థమైపోయింది. ఎప్పుడూ పిల్లల్ని ఆమె దూరంగా వుంచేది. వుండమని కోప్పడేది. ఆమో ముఖమెప్పుడూ చిటపటలాడుతుండేది. ఆమె చెప్పేచదువు మొక్కుబడిగా చెబుతుండేది. ఓ రోజు ఆయన అమ్మా! పిల్లల్ని దగ్గరకు తీసుకుని, చేయి పట్టుకుని 1కి 4సార్లు ఎలా వ్రాయాలో చెప్పి దిద్దిస్తే తప్పురాతరాదు అని సలహా ఇచ్చాడు. ఈ పిల్లలెప్పుడూ మురికిగా దరిద్రంగా వుంటారండి. చూడగానే అసహ్యమేస్తుంది. ఎలాగోనెట్టుకొస్తున్నాను అందామె. తన ప్రవర్తనని మార్చుకోలేదు. ఆయన తర్వాత ఏమీ చెప్పలేదు. ఆ రోజు జీతాలరోజు రామనాథ్‌గారు పిలవడం తడవుగా వచ్చి ఎదురుగా కుర్చీలో కూర్చుంది సువర్ణ. ఆయన జీతం కట్టలు తీసి టేబుల్‌పై పెట్టాడు.

అన్నీ 50, 100 నోట్లు. మట్టికొట్టుకుపోయి చిరిగిపోయున్నాయి. పాతనోట్లు, దానికి తోడులెక్కపెడ్తుంటే జారిమట్టిలో పడ్డాయమ్మా! అన్నారాయన. ఫర్వాలేదుసారు.. దాన్దేముంది. మట్టేగా తుడిస్తేపోతుంది. అని రుమాలుతో తుడిచి విదిలించి క్లీన్‌చేసి బ్యాగ్‌లో పెట్టుకుంది.

చూడమ్మా సువర్ణా! డబ్బులు మట్టి అంటుకునివుంటే తుడిచేసి బ్యాగ్‌లోపెట్టావు. నీవు చదువుచెప్పే పిలల్లలూకూడా మట్టిలో మాణిక్యాలాంటివారు. వారికి శుభ్రతగూర్చినేర్పు. వార్లో మార్పు తీసుకురా! పిల్లలంతా అత్తర్లు, పౌడర్లు రాసుకుని, సాక్స్, షూ... కట్టుకుని నీట్‌గా, బొద్దుగా ముద్దుగా వుండాలంటే సామాన్యులందరికీ సాధ్యమేనా? ఎవరి ఆర్థిక పరిస్థితి వారిది. పిల్లల మనసుకంటని అపరిశుభ్రత, అజ్ఞానమనే మట్టిని వదిల్చే ప్రేమతో అక్కున చేర్చుకోమని చెబుతున్నాను. ఆ పిల్లల్లోనే ధనంకన్నా విలువైన మాణిక్యాలున్నాయని గుర్తుంచుకో! ఇంతకన్నా ఎక్కువ వివరణ అవసరం లేదనుకుంటున్నాను అన్నాడు హెడ్మాస్టార్.

ఆ సంఘటనతో, ఆయన మాటలతో సువర్ణకి జ్ఞానోదయమైంది. సారీ సార్, ఇన్నాళ్ళూ నాణానికి ఓ వైపే చూస్తూవచ్చాను. ఇప్పుడు మీరు నాకళ్ళు తెరిపించారు. అని తలదించుకుంది. ఆ రోజునుండి ఆమెలో మార్పును చూడగలిగాడాయన.

# దేవునితో ఆట

ఓవూర్లో సుబ్బయ్యనే పిసినారి వుండేవాడు. అనవసరంగా పైసాకూడా ఖర్చుపెట్టే వాడుకాదు. సరికదా అవసరమైనా ఖర్చుపెట్టేవాడు కాదు. అతడిభార్య సీత చాలా ఉదారంగా వుండేది. కానీ సుబ్బయ్య హన్మంతుని భక్తుడు. ఏ ఖర్చుపెట్టకపోయినా




టెంకాయలు మాత్రం ఎక్కువగా కొట్టేవాడు. ఏదైనా కష్టం వచ్చినా, కోరిక ఫలించినా టెంకాయ తప్పదు. పీనాశితనం వల్ల ముక్క కూడా వృథాకాకుండా వాడమనేవాడు.

దాంతో ఎప్పుడూ కొబ్బరి కూరలు, పచ్చళ్ళు, కొబ్బరుండలు తినీతినీ, వాటిని జబ్బలుపడేలాకోరి సీతకి కొబ్బరంటే విసుగొచ్చేసింది. ఓ రోజు ఎందుకు ఎప్పుడూ అన్నేసి టెంకాయలుకొడ్డావు. దేవునికంతా కొడ్తూనే వున్నారు కదా! కావాలంటే శాస్త్రానికి కొట్టి మిగతావి కొట్టే డబ్బుతో మరేదైనా మ్రొక్కుకోవచ్చుకదా. ఆకుపూజ, సింధూరం వ్రాయడమో! అంది సీత. మారుతికి టెంకాయలంటేనే మహాప్రీతికదా అన్నాడు సుబ్బయ్య. ఎందుకు సింధూరమంటే ప్రీతిలేదా? వడమాలలు, అప్పాలు, అరటిపళ్ళు ఎన్నిలేవు ప్రీతికరమైనవి. కనుక ఈసారైన అలాచెయ్యి అంది సీత. అప్పుడు మనస్సులోని మాట బైటపెట్టాడు సుబ్బయ్య. ఓసివెర్రిదానా!

వేరేవి ఏవిచేసినా మనకి తిరిగొచ్చేదిలేదు. వచ్చినా సగం మాత్రమే. సింధూరం రాస్తే ఏమీరాదు. అప్పాలు, వడలులాంటివి అందరూ చేయించరు. కనుక తిరిగొచ్చేవికొన్నే. అదే కొబ్బరికాయలైతే అందరూకొడ్తారు. కనుక దేవునివాటాకూడా ఎక్కువ మనకే ఇచ్చేస్తారు. అటు మ్రొక్కు తేలినట్లుంటుంది. ఇటు సొమ్ము మనకి చాలాభాగం వచ్చేస్తుంది. అన్నాడు. సీత సుబ్బయ్య మాటలకి బుగ్గలునొక్కుకుంది.

తర్వాత నుండి సుబ్బయ్య ఎప్పుడు టెంకాయలు కొట్టినా అవిక్రుళ్ళిపోవడం మనసుబాధపడి మళ్ళీ అవికొట్టాల్సిరావడం, దాంతో అనుకున్న దానికన్నా ఎక్కువ ఖర్చవడం మొదలైంది. కొంతకాలానికి సుబ్బయ్యకి టెంకాయలకన్నా చౌకగా, వడపప్పు, పానకం సింధూరం పూత, అప్పాలు మేలన్పించింది. దాంతో సీత చెప్పినట్లు మిగతా వాటినే మ్రొక్కుకోసాగాడు. ఖర్చు విషయంలో ఎవరిమాటా వినని సుబ్బయ్య తాను చెప్పినట్లు చెయ్యడం సీతకి ఆశ్చర్యమేసింది. గుచ్చిగుచ్చిఅడగ్గా కారణం చెప్పాడు సుబ్బయ్య.

అప్పుడు సీత పడిపడీనవ్వి దేవుడు నా మాట విన్నాడేమో, కోపమొచ్చి వుంటుంది. లేకపోతే దేవునితోనా నీ ఆటలూ? అంది. అది కాకతాళియమో లేక దైవ మహత్యమోకానీ మొత్తానికి సీత సమస్య తీరింది.

# వ్యాపారంలో కిటుకు

గిరీశం తణుకులో ఓ బట్టలషాపు ఓనర్. ఆయన నడిపేషాపుకంత పేరు ప్రతిష్ఠలేక పోయినా ఆ వ్యాపారంపై బాగానే లాభాలు గడిస్తుండేవాడు. గిరీశం ఇంటికి దూరంగావుండే గీత తరచూ తనకొట్లోకొచ్చి చీరలు కొంటుండేది. ఒక్కోసారి ఇద్దరు, ముగ్గురు స్త్రీలతో వస్తుండేది. ఇటీవలే గీత మహిళామండలి సభ్యురాళ్ళు 20 మందితో కల్సి గిరీశంషాపుకొచ్చింది గీత. వారిని చూసిన గిరీశం వారిషాప్‌లో పనిచేసే కుర్రాళ్ళతో ఓరే అబ్బాయిలూ! గీతగార్కి, వారి సభ్యులకి కావల్సిన చీరలన్నీ చూపండి ధరలు మాత్రం నేనే చెప్తాను అన్నాడు. గీత షాపుకెప్పుడొచ్చినా ఆమెని తమ యజమాని సాదరంగా ఆహ్వానించి, మర్యాదలు చేసి తక్కువ ధరలకి బట్టలివ్వడం ఆకుర్రాళ్ళకి తెల్సు. కానీ ఆరోజు ఓనర్‌మాటలు చిత్రంగా తోచాయి. వారికి. క్రొత్తగా మార్కెట్లోకిదిగిన చీరలన్నీ




వారిముందు పరిచారు. ఓ రెండు గంటలపాటు ఆ మహిళాసభ్యులంతా సందడిగా ఆ చీరల్నీచూసి తమకినచ్చిన ఓ 20 చీరల్నీ ప్రక్కనపెట్టి వాటిరేటెంత? అని గిరీశాన్ని అడిగారు. ప్రతీ చీరకి మామూలుగా అందరికీ చెప్పే రేటు కన్నా మరో రూ॥50/-లు ఎక్కువే చెప్పాడు గిరీశం. ఎట్టకేలకి గీచిగీచి బేరమాడి తమకినచ్చిన ధరల్లోనే ఆ 20 చీరల్ని తీసుకున్నారు. ఆ మహిళాబృందం చూశారా! గిరీశం గారు మా పొరుగు వ్యక్తి కనుక మనమెంతకడిగితే అంతకి ఇచ్చేశారు. అదే మరో చోటైతే ఎంతో నష్టపోయేవాళ్ళం! అని తనగొప్పతనాన్ని తన మిత్రబృందానికి చెప్పి గిరీశంవద్ద సెలవ్ తీసుకుని బైటకి నడిచింది గీత. తన స్నేహితురాళ్ళతో వెళ్తున్న గీతవైపు చిరునవ్వుతో చూసి వీడ్కోలు చెప్పిడు గిరీశం. కుర్రాళ్ళులు ఇదంతాచూసి గీతగారు మీ పొరుగు మనిషేకదా? మరి ఒక్కో చీరపై రూ॥50/-లు ఎక్కువ చెప్పి తక్కువకిచ్చాశారేంటి? అని ఆశ్చర్యంగా అడిగారు వారివైపు నవ్వుతూ చూశాడు గిరీశం. ప్రతీవ్యక్తి వ్యాపారం చేసేది కొంతం లాభంరావాలని, నష్టపోవాలని కాదు. గీత ఎప్పుడూ ఒక్కతే వచ్చేది. కనుక పొరుగుమనిషన్న అభిమానంతో ఆమెకి మనలాభంలో 5% నష్టానికే ఇస్తున్నాం. మరి ఈరోజు ఎందుకిలాచేశారు. అనడిగారు ఆకుర్రాళ్ళు.

అదేనోయ్ వ్యాపార రహస్యం! నేడు గీత ఒక్కర్తె కాక మా పొరుగువ్యక్తి అని చెప్పి 20 మందిని వెంటేసుకొచ్చింది. ఎప్పటిలాగే మనం అసలు ధరలే చెప్తే, వారంతా కల్సికట్టుగా బేరమాడ్తారు. గీతముఖం చూసి మనమివ్వకతప్పదు. అలా మనకెంతో

నష్టం వస్తోంది. ధరెంత చెప్పినా స్త్రీలు బేరమాడ్తారు. అందుకే ప్రతీచీరపై రూ॥50/-లు వేసి చెప్పాను. ఐనా బేరమాడి తక్కువకే తీసుకొన్నారు. అటు గీత పరువునిలుపుకుంది. ఇటు నేను పొరిగింటి మర్యాదనిలుపుకున్నాను. పైగా ప్రతీచీరపై రూ.॥10/-లు పైనే లాభమొచ్చింది. చూశారా! అన్నాడు ఓనర్ మాటలకి ఆషాప్‌లో పనిచేసే కుర్రాళ్ళు నోరెళ్ళబెట్టారు. తన యజమానిలాగే వారూ కూడా వ్యాపారకిటుకుల్ని క్రమంగా అనుసరించసాగారు.

# గుర్రాల సేద్యం

అత్తిలిలో నాని అనే యువకుడుండేవాడు. తల్లితండ్రుల తదనంతరం అతడికి సంక్రమించిన ఆస్తి ఎకరం పొలం, 2 గుర్రాలుమాత్రమే. గుర్రపుబండిలో ప్రయాణికుల్ని ఎక్కించుకుని వారిని గమ్యాలకు చేర్చి ఆ డబ్బుతో కుటుంబ జీవనాన్ని సాగించేవాడు.



ఇలా కొంతకాలం బాగానే గడిచింది. ఐతే కాలక్రమంలో వచ్చిన మార్పులవల్ల గుర్రపు బండిల స్థానంలో ఆటోలురావడంతో నాని జీవనోపాధికి ఆటంకమేర్పడింది. దాంతో అతను నిరుద్యోగిగా మారడంతో కుటుంబం గడవడం కూడా గగనమైపోయింది. ఏ పని చేయాలో తెలిక బాధపడ్డాడు. బాగా ఆలోచించి నాని తన రెండు గుర్రాల్ని అమ్మేసి, ఆ వచ్చిన డబ్బుతో ఏదైనా చిన్నవ్యాపారం చేద్దామని నిర్ణయించుకున్నాడు.

కానీ ఎంత ప్రయత్నించినా వాటిని కొనడానికెవ్వరూ ముందుకు రాకపోవడంతో తీవ్ర నిరాశక్తి గురయ్యాడు. భార్యసలహాతో నాని రెండు గుర్రాలతో తనకున్న ఎకరం పొలాన్నిసాగుచేసి పంట పండించాలని ఆలోచించాడు. తన తలంపుని ఊరి వారి ముందుంచాడు. అది అసాధ్యమని వారు పెదవి విరిచారు. ఐనానాని తన అభిప్రాయాన్ని ససే మిరా మార్చుకోలేదు.


ఓ రోజు నాని రెండు గుర్రాలతో అరకనికట్టి మెరకని దున్నడానికి ప్రయత్నించాడు. గుర్రాల్ని ఎంత అదిలించిన అవి కదల్లేదు. చెర్నాకోలతో వీపుపై చరిచినప్పటికీ అవి ఒక్కడుగుకూడా ముందుకెయ్యలేదు సరికదా ఎదురు తిరిగి బిగ్గరగా సకిలించాయి. పొలందున్నాలని నాని ఆరోజెంత ప్రయత్నించినా ఫలితం శూన్యం. ఇక లాభంలేదనుకున్న నాని ఆ గుర్రాల్తో ఇంటికొచ్చాడు. ఇది తెల్సిన గ్రామస్తులు అతడ్ని మరింత హేళనచేశారు. దాంతో అతడికి పట్టుదల పెరిగి ఎలాగైనా గుర్రాలతో సేద్యం చేయించాలని దృఢంగా నిశ్చయించుకున్నాడు. ఇలా కొంతకాలం గడిచింది.

నాని గుర్రాలతో సేద్యం చేయాలన్న దీక్షతో తన శక్తివంచనలేకుండా ప్రయత్నిస్తూనే వున్నాడు. యాదృచ్ఛికమో, దేవుని దయోగాని మర్నాడు మెరకను దున్నడానికి గుర్రాలు సహకరించాయి. దాంతో అతడి ఆనందానికి అవధుల్లేవు. క్రమంగా గుర్రాల్ని తన వ్యవసాయానికి వినియోగించి సఫలీకృతుడయ్యాడు.

నాని పట్టుదలగా గుర్రాలతో సేద్యం చేసి అవహేళన చేసిన వాళ్ళతోనే ఆదర్శప్రాయుడుగా పేర్కొనబడి ఆగ్రామంలో ఓ ప్రత్యేక గుర్తింపుపొంది తృప్తిగా ఫలసాయాన్ని అందుకోసాగాడు. ఆ తర్వాత మరికొందరు రైతులు గుర్రాలతో వ్యవసాయం చేసి మంచిఫలితాలు పొందసాగారు. అందుకే నవ్విన నాపచేనే పండుతుందన్న సామెత నాని విషయంలో నిజమైంది.

# పెంపకం

రామాపురంలో వీరయ్య అనేవాడుండేవాడు. అతడికి ఒక కొడుకు ఉండేవాడు. పిల్లాడు. పుట్టగానే తల్లి చనిపోవడం వల్ల తన కొడుకుని అల్లారుముద్దుగా పెంచి పెద్ద చేశాడు వీరయ్య. వీరయ్య తన కొడుకుని మంచి ఆధునిక భావాలుగల అమ్మాయిని చూసి పెళ్ళి చేయాలని నిశ్చయించుకుని పొరుగూరిలోగల తన స్నేహితుడు రామయ్యకు ఈ విషయం చెప్పాడు. అందుకు రామయ్య “నీ మనస్సుకునచ్చే అమ్మాయి మా గ్రామంలో ఉంది. నీవు మంచిరోజు చూసుకొని వచ్చావంటే పెళ్ళి సంబంధం మాట్లాడుకుందామన్నాడు వీరయ్యతో. రామయ్య చెప్పినట్లే వీరయ్య మంచిరోజు చూసికొని వచ్చావంటే పెళ్ళి సంబంధం మాట్లాడుకుందామన్నాడు వీరయ్యతో రామయ్య చెప్పినట్లే వీరయ్య మంచిరోజు



చేసి పెళ్ళిచూపులకు బయలుదేరి వెళ్ళగా ఆ ఊరి పొలిమేరలో ఒక సన్నివేశం అతని కంటపడింది. "ఓరే! బాబు! అది వేపకాయరా! తింటే చేదుగా ఉంటుంది" వేపకాయలు అని మారం చేస్తున్న ఒక బాలునితో అంటున్నాడు ఒక వ్యక్తి. కాని ఆ బాలుడు ఏమాత్రం వినకుండా మారం చేస్తున్నాడు. ఇంతలో అక్కడికి ఓ అమ్మాయి అక్కడికొచ్చి "నాన్నా ! మీరు మరీ పాతకాలపు మనుషులు మీరు కొద్దిగా తప్పుకోండి. తమ్ముడి విషయం నేను చూసుకుంటాను" అని ఆ వేప చెట్టుకింద రాలిన కొన్ని వేపకాయలు ఏరి ఆ బాలుడి చేతికిచ్చి తినమంది వాడు వాటిని తిని నోరు చేదయ్యే సరికి వద్దని ఉమ్మేశాడు.

"చూశావా నాన్నా వాడి చేతనే వద్దనిపించి ఏడుపు ఆపించాను" అందా ఆ అమ్మాయి.

"నీవు బలే దానివే తల్లి! అది చేదని తెలిస్తే వాడెందుకు తింటాడు" అని కూతురుతో అన్నాడు.

"దాని రుచి తెలియదు కాబట్టే కావాలన్నాడు. ఇప్పుడు తెలిసింది కాబట్టి ఇంకెపుడు కావాలని అగడు. కాబట్టి మనం చెప్పడంకంటే వారికి వారే తెలుసుకొంటేనే మంచిది. నాన్నా" అందా ఆ అమ్మాయి.

ఈ దృశ్యం చూడగానే వీరయ్య అలాంటి అమ్మాయిని కొడలిగా చేసుకోవాలనుకున్నాడు.

ఆ మర్నాడు స్నేహితులిద్దరూ పెళ్ళివారింటికి వెళ్ళి ఆశ్చర్యపోయారు. కారణం ఆ ముందు రోజు చూసిన అమ్మాయి, పెళ్ళికూతురు ఒక్కటే. ఇక సంతోషం పట్టలేక వీరయ్య వెంటనే తన వాడుకి ఆ అమ్మాయితో పెళ్ళి చేసేశాడు.

# కనువిప్పు

గజదొంగ పేరయ్య అంటే అందరికీ హడల! అతడు ఎలాంటి యింటికైనా కన్నం వేసి తప్పించుకుపారిపోగలదిట్ట. ఓ కన్నాన వచ్చి మరో కన్నాన పోయాడన్న సూక్తిని నిజంచేస్తూ పేరయ్య దొంగతనం చేసి ప్రతీ ఇంటికి రెండు కన్నాలు కనిపించేవి. ఇంట్లోకి



ప్రవేశించక ముందే ఆ ఇంటికి అనుసానాలన్నీ క్షుణంగా తెలుసుకుని ఒక గదికి కన్నం వేసి మళ్ళీ దొంగ సొత్తుతో ఆకన్నంలో రాకుండా ఆ ఇంటివారు తరచుగా ఉపయోగించని మరోగదికి కన్నం తవ్వి దాని ద్వారా పారిపోతూవుండేవాడు. అందుకే ఎంతమంది ఎన్నిరకాలుగా ప్రయత్నం చేసినా పేరయ్య పట్టుబడలేదు. అతను పట్టుబడకపోవడానికి కూడా మరో కారణం ఉంది. అతడు ధనవంతుల వద్ద దోచిన సొమ్మంతా పేదలకు పంచడం వల్ల అతనికి పేదల అండదండలుండేవి. పేరయ్యకోసం ప్రాణాలిచ్చే పేదలు అనేక మంది ఉండేవారు. ఇలా ఉండగా ఓసారి పేరయ్యకు వలపన్నిపట్టుకున్నారు. తను చేసిన ప్రయత్నాలేవీ ఫలించకపోవడంతో పేరయ్య లొంగిపోయాడు. పేరయ్యను ఎక్కువరోజులు కారాగారంలో ఉంచడం మంచిది కాదని, విచారణ జరిపి శిక్ష అమలు చేయాలని మంత్రి సలహా ఇవ్వడంతో, ఆ రాజు పేరయ్యను ఆ రాత్రికి రాత్రే విచారణ జరిపి, అతడికి మరణ శిక్ష విధించాడు. "తెల్లవారేలోగానే శిక్ష అమలు జరుగుతుంది. నీ ఆఖరి కోరిక ఏమిటి? అనడిగాడు మహారాజు.

"ప్రభూ! అపరాధిని ఒకసారే కదా దండిస్తారు? అనడిగాడు పేరయ్య

"అవును" అన్నాడు మహారాజు.

"అయితే నాకు రెండు శిక్షలు ఎందుకు?" అనడిగాడు పేరయ్య

"రెండా! ఏవీ?"

"మనిషి చేసిన పాప పుణ్యాలను విచారించి దండించేందుకు యమధర్మ రాజున్నాడు . అక్కడ నా పాపాలకి ఎలాగూ శిక్షతప్పదు. మరి మీరిప్పుడు నన్ను శిక్షిస్తే ఒకే అపరాధానికి రెండు సార్లు శిక్ష అనుభవించినట్లవుతుంది. అందువల్ల నన్ను క్షమించి వదిలిపెడితే, నా జీవితాన్ని మార్చుకోడానికి ప్రయత్నం చేస్తాను. దయచేసి నాకా అవకాశం ఇవ్వండి ప్రభూ... అంటూ ప్రార్థించాడు.

మహారాజు ఈ విషయం మీద చాలా సేపు ఆలోచించాడు. చివరి క్షణంలో కూడా పేరుఎంతో శాంతంగా తెలివితో తన ప్రాణాలు కాపాడుకోడానికి ప్రయత్నం చేస్తున్నాడు.

అంత తెలివిగల వాణ్ణి ఉరితీసి అతని తెలివితేటల్ని అవమానపరచడం ఇష్టం లేని రాజు మరణశిక్ష రద్దుచేసి తన సైన్యంలో ఉపాధ్యక్షునిగా పదవీ బాధ్యతలు అప్పగించాడు.

పేరయ్య కూడా ఆరోజునుంచి దోపిడీలు మానేసి, మంచివాడని పించుకున్నాడు.

# గొప్పలకు పోతే ...

విష్ణుశర్మ సుబ్బరాయశర్మ ఇద్దరూ ఆవూల్లో పురోహితులు, విష్ణుశర్మ కష్టపడి పొరుగూళ్ళలో కూడా పౌరోహిత్యాలు చేయించి కొంత ధనం వెనుకేశాడు. పైగా ఒక్కడే కొడుకు కావడంతో హాయిగా జీవించేవాడు సుబ్బరాయశర్మ. భార్యశాంత. సుబ్బారాయశర్మ



ఆ వూరిలో పూజారిగా ఉంటున్నాడు గంపెడు సంసారం భక్తులిచ్చే ఫలాలు, కొబ్బరికాయలు, ఫలహారాలు, భక్తులకు ఇవ్వగా మిగిలినవి ఇంటికి తీసుక వచ్చి పిల్లలకి పెళ్ళానికి పెట్టి ఇంట్లో అన్నం వండే అవసరం లేకుండా చేసుకున్నాడు. పెద్దలిచ్చిన ఓ పెంకుటింట్లో వుంటూ , దక్షిణలు, సంభావనలు దాచుకునేవాడు. అయితే భార్య శాంత ఆడబ్బుతో నగలు చేయించుకునేది. ఇలా ఉండగా విష్ణుశర్మ మంచితనం వల్ల ఇల్లు కట్టుకోవడానికి అతనికి అందరూ సహాయం చేశారు. ఎట్టకేలకు విష్ణుశర్మ ఇల్లు అనేక హంగులతో పూర్తయింది. ఇది చూసిన సుబ్బరాయశర్మ దంపతులకు కన్ను కుట్టింది. ఒక్కడే పిల్లవాడైనా విష్ణువర్మ అంత బాగా ఇల్లుకట్టిస్తే, గంపెడు సంతానం కల తమెంత పెద్ద ఎల్లు కట్టాలి? అని శాంత సుబ్బరాయ శర్మ అంది. దానితో భార్య మాటలకు వంతపాడి లక్షణంగా ఉన్న తన ఇంటిని పడగొట్టి ఇంకాస్త పెద్ద స్థలంలో ఇంటిని ప్రారంభించాడు. అయితే పునాదులు పూర్తయ్యేసరికే అతని దగ్గరున్న డబ్బంతా అయిపోయింది. సుబ్బరాయశర్మ వాళ్ళనీ, వీళ్ళనీ అడిగి చూశాడు, అంతకు ముందే విష్ణుశర్మకు సహాయం చేయడం వల్ల కొంతమందే అతనికి సహాయం చేశారు. అయినా ఇంకా ఇల్లు పూర్తికాలేదు. దానితో సుబ్బారాయశర్మ భార్యనగలను అమ్మేశాడు. ఇంకా డబ్బుసరిపోవడ పోవడంతో ఆలయంలో దేవుడి నగలు అమ్మేసి ఇంటిపని పూర్తిచేశాడు. ఓ మంచి ఇల్లు కట్టాడని సుబ్బరాయశర్మను అందరూ మెచ్చుకున్నారు. ఆ రోజు గృహప్రవేశం ఆ సందర్భంగా గ్రామంలోని వారందరికీ భోజనానికి పిలిచాడు. భోజన ఏర్పాట్లలో సుబ్బరాయశర్మ హడావిడిగా ఉన్నాడు. సరిగ్గా ఇదే సమయంలో దేవాదాయ ధర్మశాఖ అధికారులు, ఆలయాన్ని తనిఖీ చేయడం కోసం వచ్చి దేవుడి నగలు పోయాయిని గ్రహించి, ఆ ఆలయానికి పూజారైన సుబ్బరాయశర్మను సంజాయిషీ అడిగారు. సుబ్బరాయశర్మ సరిగా సమాధానం చెప్పకపోవడంతో వల్లే తనకీగతి పట్టిందని బాధపడుతూ పోలీసులతో వెళ్ళాడు సుబ్బారాయశర్మ.

# మార్పు

రంగడికి చాలా చిన్న వయసులోనే తల్లీ తండ్రీ చనిపోవడం వల్ల, వాళ్ళ తాతయ్యే పెంచాడు. తల్లి తండ్రీ లేకపోవడం వల్ల అతిగారాభంగా పెంచాడు రంగడితాత. అయితే రంగడు, అతిగారాభం వల్ల జులయిగా తిరిగి తన ఈడు పిల్లల్ని కొట్టడం, వారి పలకలు, పుస్తకాలు దాచేసి ఏడిపించడం, పెద్దా, చిన్నా తరతమ్యభేదం లేకుండా గేలిచేసేవాడు. ఏ కుంటివాడైనా బజారున వెళుతుంటే తన ఈడుపిల్లలో వాళ్ళను వెంబడించి వారి చేతుల్లో కర్రలు లాగేసి, వారు నడవలేక రోధిస్తుంటే హాయిగా నవ్వుకునేవాడు తన మనవడికి, బుద్ధిచెప్పమని, రంగడి తాత, వాళ్ళనీ వీళ్ళనీ ప్రార్థించేవాడు. ఓ రోజు ఓ గుడ్డి ముష్ఠివాడు బజారులో అడుక్కునేందుకు వచ్చాడు. కుడిచేతిలో కర్రతో రోడ్డు మీద



కొట్టుకుంటూ మెట్టపల్లాలు చూస్తూ ముందుకి సాగుతున్నాడు. ఓ చిన్న కాల్వ వద్ద గుడ్డివాడి చేతిలో కర్ర లాగేశాడు. దానికి గుడ్డివాడు భయంతో రోధిస్తుంటే, తన ఈడుపిల్లలతో కలసి నవ్వుకున్నాడు రంగడు.


ఒకరోజు రంగడు, ఊర చివరనున్న పాడపడిన నూతివద్ద ఆడుకుంటూ, హఠాత్తుగా నూతిలో పడిపోయాడు. ఈ పరిస్థితికి మిగతా పిల్లలాంతా రక్షించండి, రక్షించండి అంటూ... అరవసాగారు. సరిగ్గా అదే సమయంలో గుడ్డివాడు అటువెళ్తూ పిల్లల అరుపులు విని అక్కడికొచ్చి, మునిగిపోతున్న రంగడిని తనకర్ర సహాయంతో పైకి తీశాడు.

తను గేలిచేసినవాడే తనకీనాడు ప్రాణభిక్ష పెట్టినందుకు పశ్చాత్తాపంతో కృంగిపోయాడు రంగడు. అంతే ఆనాటి నుండి వాడు ఏనాడూ ఎవ్వరినీ బాధపెట్టలేదు. ఆనాటి నుంచి తన ప్రవర్తనలో మార్పు తెచ్చుకుని మంచి బాలుడనిపించుకున్నాడు.

# చెరపకురా చెడెదవు

రాముడు, రంగడు ఒకే తరగతిలో చదువుకుంటున్నారు. రాముడు చాలా తెలివైనవాడు. చదువులో ఎప్పుడూ తరగతిలో ప్రథముడుగా ఉంటూ ఉండేవాడు. దీనివల్ల రాముడిని అందరూ మెచ్చుకుంటూ ఉండేవారు రంగడు అందుకు పూర్తి విరుద్ధం. తిండికి తిమ్మరాజు, పనికి పోతురాజు.

అమ్మపెట్టిన భోజనాన్ని కడుపారతిని, మస్తుగా నిద్రపోయి వీలు దొరికినపుడల్లా జులాయిగా తిరిగేవాడు. దీనితో అతడి చదువకు గండికొట్టింది. అయితే రాముడు తన



కన్నా అన్ని విధాలా మంచిపేరును సంపాదిస్తుండడంతో రంగడు అతడిమీద అసూయను పెంచుకున్నారు.

ఒకసారి వారి స్కూలుకి డి.ఇ.ఓ వచ్చారు. డి.ఇ.ఓ గారు తరగతిని పరిక్షీస్తూ రెండు కాళ్ళు' దీనికి సరైన సంస్కృతపదం చెప్పండి అన్నారు. తరగతిలో ముందువరుసలో కూర్చునే రంగడు తెల్లముఖం వేస్తే చివరగా కూర్చుండే రాముడు 'నేత్రద్వయం' అని సమాధానం చెప్పాడు. 'ఈ మాత్రం చెప్పలేని వాడివి నువ్వుముందు వరుసలో కూర్చుంటే పాఠశాలకే సిగ్గు చేటు పో...పో... చివరికిపో...రామూ.... నువ్వు ముందుకి రాబాబు...నీ వంటివాడే స్కూలును ముందుకి నడపాలి అంటూ తన జేబులో ఉన్న పెన్ను రాముడికి బహుమానంగా ఇచ్చారు. ఈ సంఘటన రంగడు మరింత చలించిపోయి, రాముడి మీద మరింత ఆసూయపెంచుకున్నాడు. రాముడిని ఏ విధంగా నలుగురిలో నవ్వులపాలు చెయ్యడమూ అని ఆలోచించాడు. ఆ రాత్రంతా నిద్రపోకుండా ఓ ఆలోచన చేశాడు.

ఆమర్నాడు చివరి పేరియడ్ అయిపోయిన తర్వాత రాముడు కూర్చునే కుర్చీకాలు విరగొట్టి అలాగే వదిలేశాడు రాము ఆకుర్చీలో కూర్చుని, కుడికాలు విరగొట్టుకుని మూల కూర్చుంటాడని రంగడి అభిప్రాయం. ఆ మర్నాడు రంగడు రాముడు ఎలా కాలు విరగొట్టుకుంటున్నాడో చూద్దామని వేగంగా స్కూలుకి వచ్చిన కుర్చీలో కూర్చుని పడిపోయి కాలు విరిగిపోయిన కుర్చిని, వెనుకన రంగడు కూర్చునే స్థానంలో వేసింది.

తన పని తను చేసుకుపోతున్న రాముడ్ని పాడుచేయాలనుకుని తనే ఇబ్బందులు పాలయినందుకు, పశ్చాత్తపంతో కృంగిపోయాడు రంగడు.

# తగిన శాస్తి

రామాపురంలో భూషయ్య అనే ధనికుడు ఉండేవాడు. అతడు చాలా దయాగుణం కలవాడు. ఏవరికి ఏ ఆపదవచ్చినా లేదనకుండా ధర్మం చేసేవాడు. భూషయ్యకు ఎవ్వరూలేరు. చిన్నపుడే తల్లీ తండ్రి చనిపోవడంతో ఎన్నో కష్టాల నోర్చి ఇంతస్థాయికి




ఎదిగాడు. చిన్నప్పటి నుంచి ఎక్కువగా వ్యాపారంపై దృష్టి సారించడం వల్ల అతడు వివాహం చేసుకోలేదు. అదే గ్రామంలో వీరయ్య అనే ధనికుడు ఉండేవాడు. అతనికి చాలా ఆస్తి వుంది వీరయ్య ఊరిలో పిసినారి పేరయ్యగా పేరు తెచ్చుకున్నాడు. భూషయ్య వల్లే గ్రామంలో తనకు వచ్చే మంచిపేరు కాస్త  పోతుందని వీరయ్య ఆలోచించి అతనిని అంతం చేయాలని నిర్ణయించుకున్నాడు. దానికిగానూ అతడు నలుగురు దుండగుల్ని పిలిచి బూషయ్యను చంపమని చెప్పితర్వాత  డబ్బిస్తానని చెప్పాడు.

అది శీతాకాలపు సమయం. పొలం కోతలు కోస్తుండడంతో రాత్రిసమయంలో జనసంచారం ఉండేది. ఒక రాత్రి వీరయ్య నియమించిన దుండగలు భూషయ్య ఇంట్లోకి ప్రవేశించారు. వారు ఆ ఇంటిలోకి వెళ్ళేటపుడు ఆ దారిలో పొలంవైపు వెళ్తున్న ఇద్దరువ్యక్తులు చూశారు. భూషయ్యను చంపే ప్రయత్నం చేస్తున్నారు. ఈ పరిస్థితికి ఆశ్చర్యపోతూ, ఆ ఇద్దరు యువకులు వెంటనే దుండగుల్ని చితకబాదారు.


అనంతరం దుండగులు కాలికిబుద్ధి చెబుతూ వీరయ్య ఇంట్లోకి దౌడు తీశారు. వీరయ్య ఇంట్లోకి వెళ్ళిన దుండగుల్ని వీరయ్య చెడామడా తిట్టాడు. తన పథకమంతా పాడు

చేసినందుకు మండిపడ్డాడు. అయితే తమ దెబ్బలకు వైద్యం చేయించుకోవడానికి దుండగులు డబ్బివ్వమని వీరయ్యను అడిగారు. అయితే వీరయ్య దానికి నిరాకరించాడు. దీనితో ఆగ్రహించిన దుండగులు వెంటనే, వీరయ్యను కట్టేసి చితకబాది, అతనిఇంట్లో ఉన్న డబ్బున్నంతటినీ దోచుకుపోయారు.

ఓ మంచి వ్యక్తిని చెడు చేయాలనుకున్న తనకు తగిన శాస్తే జరిగిందని పశ్చాత్తప పడ్డాడు వీరయ్య.

# స్వయం వరం

మగధ రాజ్య యువరాణి వైదేహి అప్సరస. అందాలబొమ్మ పెళ్ళీకొడుకు వచ్చిన వైదేహిని వివాహం చేసుకోవాలని అనేక దేశాల యువరాజులు పోటీకి ఉవ్విళ్ళూరుతున్నారు. యువరాణి అందగత్తెకావడం వల్ల మగధరాజుకు తన కూతురు



వివాహం ఓ సమస్యలా పరిణమించింది. కారణం ఒక దేశ యువరాజుకి ఇచ్చి పెళ్ళిచేస్తే మిగతా దేశయువరాజులు నొచ్చుకుంటారని అందువల్ల ఏం చేద్దామా? అని ఆలోచిస్తుండగా యువరాణివైదేహి ఓ ఉపాయం ఆలోచించి తండ్రి చెవిలో ఏదో చెప్పింది.

ఆ తర్వాత యువరణా కోరిక మేరకు రాజు స్వయం వరం ఏర్పాటు చేశాడు. యువరాణిని వివాహమాడడానికి అనేక దేశాల యువరాజులు స్వయం వరం కార్యక్రమానికి వచ్చారు.

అయితే అసమయంలో యువరాణి ముసుగు ధరించి ఉంది. యువరాణి ఒక్కొక్క యువరాజు వద్దకు అతని వివరాలను తెలుసుకుంది. అయితే ముసుగు ధరించిన యువరాణిని చూడాలని యువరాజులంతా పట్టుబట్టారు.

దానితో యువరాణి తన ముసుగును తొలగించింది. ఆశ్చర్యం అపరంజి బొమ్మలా ఉండే యువరాణి రూపం అందవికారంగా వుంది. నవయవ్వనంతో నిగనిగలాడే శరీరం వృద్ధాప్యంతో ముడతలు పడ్డట్టుంది. ఇదంతా చూసిన యువరాజులంతా ఒక్కసారి బిక్కచచ్చిపోయారు. తామింతవరకూ ఓ వృద్ధురాలి ముఖంతో ఉన్న యువరాణినా పెళ్ళాడాల నుకుంది అంటూ అక్కడినుంచి వెనుదిరిగి పోయారు. సభలో కుతల దేశపు యువరాజు విజయవర్ధనుడు తప్ప మరెవ్వరూ లేరు. యువరాణి విజయవర్ధునుడి వద్దకు వెళ్ళి వివరాలడిగింది. విజయవర్ధనుడు తన వివరాలుచెప్పి యువరాణిని వివాహం చేసుకుంటానన్నాడు.

దానికి యువరాణి చిరుమందహాసం చేస్తూ "వృద్ధురాలి రూపంతో ఉన్ననేను మీకునచ్చానా!" అడిగింది.

దానికి విజయవర్ధనుడు "దేవి..నేను నీ మనో పంజరంలో ఉన్న అందమైన నీ మనస్సును ప్రేమిస్తున్నాను కానీ నీరూపాన్ని కాదు... వృద్ధురాలి రూపంలో ఉన్నా నువ్వు నాకు అందంగానే కన్పిస్తున్నావు అని చెప్పాడు.

విజయవర్ధనుడి మాటలకు వైదేహి పొంగిపోయింది. తను ఆడిన నాటకానికి ఓ అర్థము, పరమార్థమూ లభించినందుకు సంతోషించింది. మనిషికి బాహ్యసౌందర్యంకాదని అంతర సౌంధర్యమే అవసరమని, అలాంటి అర్హతలున్న వారినే తాను పెళ్ళాడగలనని తండ్రివద్ద మాట తీసుకున్న వైదేహి, తనకు విశాల హృదయుడైన వరుడు లభించినందుకు ఎంతో ఆనందించిందామె.

# రాజు-సేవకుడు

పూర్వం మగధను విష్ణుకేతుడు అనే రాజు పరిపాలించేవాడు. విష్ణుకేతుడికి రాజ్యకాంక్ష ఎక్కువ. అందువల్ల ఇతర రాజ్యాలపై దండెత్తి ఆయారాజులను జయించి ఆరాజ్యాలను తన స్వంతం చేసుకునేవాడు.ఇలా ఉండగా విష్ణుకేతుడు అక్కడికి మారుమూలగా ఉన్న ఓ రాజ్యంపై దండెత్తడానికి వెళ్ళాడు. ఆ రాజ్యం పేరు సాకేతపురి, ఆ సాకేతపురిని శ్వేతకర్ణుడు అనే రాజు పారిపాలించేవాడు. అయితే శ్వేతకర్ణుడుకి హింస ఇష్టంలేదు. అందువల్ల ఎలాగు విష్ణుకేతుడు తన రాజ్యంపై దండెత్తుతాడు కాబట్టి, రక్తపాతం జరుగుతుంది. అది శ్వేతకర్ణుడికి ఇష్టం లేదు. అందువల్ల ఏ రక్తపాతం జరగకుండా స్వయంగా సాకేతపురిని విష్ణుకేతుడికి అప్పగించాలని బయలుదేరాడు.



శ్వేతకర్ణుడు, తనతోపాటు తన అంతరంగిక సలహాదారుడ్ని కూడా తీసుకువెళ్ళాడు.

విష్ణుకేతుడు బస చేసిన ప్రాంతం చాలా దూరంగా ఉండటంవల్ల రాజు గుర్రం మీద అంతరంగిక సలహాదారుడు నడిచి వెళ్తున్నారు. కొంత సమయానికి రాజు తన అంతరంగిక సలహాదారుడ్ని గుర్రం మీదకు ఆహ్వానించి, గుర్రం ఎక్కమన్నాడు.

దానికి ఆంతరంగిక సలహాదారుడు అంగీకరించలేదు. అప్పుడు శ్వేతకర్ణుడు "ఇందులో భయపడాల్సిందేమీలేదు... మనిద్దరమూ మనుషులమే...నువ్వుమాత్రం ఎంతదూరం నడుస్తావు. కనుక కొంతదూరం, నువ్వు, కొంతదూరం నేనూ నడుద్దాం" అంటూ బలవంతంగా ఆంతరంగిక సలహాదారుడ్ని గుర్రంపైకి ఎక్కించి నడవడం మొదలు పెట్టాడు. ఇలా ఒకరి తర్వాత ఒకరు మారుతూ ఉండగా విష్ణుకేతుడు బసచేసిన గుడాలరాల ప్రాంతం వచ్చింది. ఆ సమయంలో ఆంతరంగిక సలహాదారుడు గుర్రం మీద శ్వేతకర్ణుడును నడిచి వస్తున్నారు. విష్ణుకేతుడు ఆంతరంగిక సలహాదారుడ్ని రాజనుకొని "రండి...రండి..." అంటూ ఆహ్వానించాడు.


దానికి అంతరంగిక సలహాదారుడు "రాజా ...మన్నించండి...నేను రాజునుకాదు... ఉద్యోగిని మాత్రమే....నడిచివచ్చేవారే శ్వేతకర్ణుడు" అంటూ అసలు విషయం చెప్పాడు.

విష్ణుకేతుడు విస్తుపోయాడు. విషయం తెలుసుకున్నాక అతడి కళ్ళు చెమర్చాయి.

తన తోటి ఉద్యోగి కష్టాన్ని కూడా తెలుసుకుని గుర్రం మీద కూర్చోబెట్టిన శ్వేతకర్ణుడి విశాల హృదయానికి తన్మయత్వం చెందిన విష్ణుకేతుడు శ్వేతకర్ణుడి హృదయ కౌశల్యానికి మెచ్చుకుంటూ, సాకేతపురి రాజ్య బాధ్యతలు శ్వేతకర్ణుడినే చూసుకోమని చెప్పి అక్కడి నుంచి వెనుదిరిగాడు.

# ఎవరి పని వారు చేయాలి

రామాపురంలో రంగయ్య అనే రైతు జీవించేవాడు. అతడు ఓ సామాన్య రైతు ఐదెకరాల వరకు పొలం వుంది. అతని పొలంల చాలాకాలంగా ఓ చిలకల కుటుంబం జీవిస్తుంది. ఒకసారి రంగయ్య తన పొలం చూడడానికి వచ్చి పొలాన్నంతటినీ కలియచూసి తన



సేవకుడిఓ "చూడు వీరయ్య.... పొలంలో కోతలు మొదలు పెట్టాలి. వర్షాకాలం దగ్గరపడుతోంది. వర్షాలు పడ్డాయంటే ఇక ధాన్యం మనం వదులుకోవలసిందే...అంటూ" రేపు కోత పనులు ప్రారంభించు అంటూ పురామాయించాడు.

ఈ మాటలు విన్న ఆడచిలుక మగచిలుకతో "కోతలు మొదలు పెడుతున్నారట. ...కనుక మనం పొలాన్ని వదిలి వెళ్ళాలి" అంటూ కంగారు పెట్టింది. దానికి మగచిలుక "నువ్వేమీ కంగారు పడకు... మనం నిశ్చితంగా ఉండవచ్చు" అంటూ చెప్పింది.

అనుకున్నట్టుగా ఆమర్నాడు కోతలు జరగలేదు. మరొకసారి రంగయ్య పొలంలోకి వచ్చి తన సేవకుడితో "రేపు పనులు పూర్తి చేయి" అంటూ తిరిగి పురమాయించాడు.

ఈ మాటలువిన్న ఆడచిలుక తిరిగి కంగారు పడిపోయింది. మగ చిలుకతో పొలం వదిలి వెళ్ళిపోదామని చెప్పింది.

దానికి మగ చిలుక ససేమీరా ఒప్పుకోలేదు.

మరో రెండు రోజులు గడిచిన తర్వాత "రంగయ్యే...స్వయంగా పొలంలోకి వచ్చి...రేపు నేను పని ప్రారంభించుకోవాలి. ఇతరుల మీద ఆధారపడి లాభం లేదు... నేను దగ్గరుండి

పనులు చేయించాలి. అంటూ వెళ్ళిపోయాడు. అప్పుడు రేపు ఎలానూకోతలు ప్రారంభిస్తాడు" అంది.


మగ చిలుక మాటలు అర్థంగాక అయోమయంగా చూసింది ఆడచిలుక.

అప్పుడు మగచిలుక మాట్లాడుతూ "ఎవరిపని వారు చేసుకోవాలనుకున్నప్పుడే పనులు పూర్తివుతాయి. అంతేకాని మన పనులపట్ల ఇతరులకి శ్రద్ధ ఉండదు కనుక ఎవరిపని వారే చేసుకోవాలి" అంటూ చెప్పింది.

ఆమర్నాడే రంగయ్య కోతలు మొదలుపెట్టాడు. చిలుకలజంట పొలం వదలి వేరేచోటుకి వెళ్ళిపోయింది.

# ఒకేమాట

అనగా అనగా భాగ్యనగరంలో మంచి పేరు ప్రఖ్యాతలు వున్న ఓ అందాల సినిమానటి. ఆమె అంటే ప్రేక్షకులందరికి చెప్పలేనంత మోజు. ఆమె సినిమా చూడటమన్నా ఆమె గురించి ఊసులాడుకోవడమన్నా ఆమెను గురించి కథలు, కబుర్లు వినడమన్నా




అన్నాహారాలు సైతం అక్కర్లేనంతటి ఉబలాటం. అందుకే కాబోలు సినిమా పత్రికలోనే కాక, సాధారణ అసాధారణ ప్రముఖ ప్రత్యేక సంచికలన్నింటిలో కనీసం ఒక పేజీనైనా ఉండి తీరవలసిందే.

ఇలా కాలం గడిచి పోతున్న కొద్దీ ఆమె విశేషాలు ఆమెను గూర్చిన వ్యాసాలు ఆమె మాటలు అభిప్రాయాలు దినదినాభివృద్ధి చెందుతూ, ఆమెను గూర్చిన ప్రత్యేక సంచికలు కూడా వెలువడడం సాధారణమైపోయింది.

ఒకానొక ప్రముఖ సినిమా పత్రిక రంగు రంగుల ముఖ చిత్రంలో ఉగాది ప్రత్యేక సంచికను సర్వాంగ సుందరంగా వెయ్యాలని సంకల్పించింది. ముఖపత్ర సుందరిగా ఈ ప్రముఖ సినిమా తారనే వేయాలనీ ఆమెను గూర్చిన ఓ కొత్తరకం ఫీచరు వెయ్యాలని నిర్ణయించుకున్నది. అందుకని ఓ ఫ్రోటోగ్రాఫర్నీ విలేఖరినీ ఆమె ఇంటికి మునుముందుగానే సమయాన్ని ఆమెతో నిర్ణయించి మరీ ఆమెయింటికి పంపించారు.

ఆ సీనియర్ మోస్టు జర్నలిస్టు చాయాగ్రహ ప్రవీణుడైన ఫోటోగ్రాఫరుతో బయలుదేరాడు. వారు వెళ్ళేసరికి ఆ తారామణి విద్యుత్ దీపాలతో రకరకాల వివిధ తరహాల ప్రముఖులతో కళకళలాడుతోంది. తీరా మనల్ని రమ్మల్ని ఇంతా హడావిడి పెట్టుకున్నది. ఏమిటబ్బా విశేషమని వారు విస్తుపోతూనే భవనంలో ప్రవేశించారు. వెళుతూనే అవగాహన చేసుకున్నారు. ఆ రోజు ఆమె పుట్టినరోజుని తమను ఆహ్వానించడానికి ముందుకొచ్చి మీ ఎడిటరు గారు రాలేదు. అని అడుగుతున్న తారామణికి శుభాకాంక్షలందించి ఆమె కనుసన్నలతో ముందుకొచ్చిన పెత్తందార్ల వెనుక విందుబల్లల ముందుకు చేరుకున్నారు. పసందయిన ఫలహారాదులు స్వీకరించారు.


ఆ అనంతరం ఆమెచే పుట్టినరోజు కేకును కోయించి, వినోద ప్రదర్శనలు నిర్వహించి చాలా కోలాహలంగా వేడుకచేశారు.

నటీమణి అప్పుడు ఈ విలేఖరిని ఫొట్రోగ్రాఫర్నీ పిల్చి ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చింది. రకరకాల ఫోటోలు తీశారు. దినచర్య చలనచిత్ర నటన తోటిహీరోల, కుటుంబసభ్యుల వగైరా యావత్తు విషయాలకు సంబంధించిన విలేఖరి చేసిన వివిధ ప్రశ్నలకు ఆమె చాలాకీగా తెలివిగా సమాధానలిచ్చింది.

ఆ సందర్భంలో వచ్చిన ప్రశ్నలలో ఇది మీ ఎన్నో జన్మదినోత్సవం అనడిగాడు. విలేఖరి వెంటనే ఆమె 24వ జన్మదినోత్సవం అని అతివయ్యారంగా చెప్పింది. విలేఖరి విస్తుపోయాడు. అమ్మా గత ఐదు సంవత్సరాలకు పూర్వం కూడా 24 అని చెప్పినట్లు గుర్తన్నాడు సంకోచిస్తూ ఆమె చట్టాల్ని "అప్పుడోమాట ముక్కుమీద వేలు వేసుకోబోయి ఆగి చిరుహాసతో ఆమెకు అభినందనలు పలికేసి ఆమెనపు మాట నిలకడనూ ప్రశంసించేశారు.

# తారతమ్యం

ఓ సాధూగారి దగ్గర అనేకమంది శిష్యులు ఉండేవారు. ఆయన అందరికి దర్మోపదేశాలు చేస్తు దేశం అంతా తిరిగేవాడు.



ఒక ఊరిలో సాధువుగారు ఉపదేశం చేయడానికి బసచేశారు. అది విని ఒకాయన భక్తితో వాళ్ళయింట్లో వండుకున్న మాంసం తెచ్చిపెట్టాడు.

సాధువుగారు చిరనవ్వు నవ్వుతూ అది తినేశారు. ఇది చూసేసరికి శిష్యులలో కలకలం బయలుదేరింది.

ఇదేమిట్రా గురువుగారు యిలాంటి పనిచేశారు? మన అందరికీ మాంసాహారం తినొద్దని చెప్పారు. ఆయన తినేసారు అన్నాడు ఒకడు. తినకపోతే భక్తులు ఏమన్న అనుకుంటారని తిని ఉంటార్రా? అన్నాడు.

"అబ్బే! గురువుగారికి మాంసాహారం, శాఖాహారం అనే భేదం లేదురా సాధూగారికి ప్రపంచమంతా ఒకటే అన్నాడు మరొకడు. నాల్గోవాడు ఒప్పుకోలేదు., నాకు అంతే నాకూ అంతా ఒకటే అదీగాక గురువుగారు ఎలా నడుచుకుంటే నేనూ అలాగే నడుచుకుంటాను. నేను తింటాను మాంసం" అన్నాడు మరికొంత మంది ఔను మేమూ తింటాం అన్నారు.

సరే ఇంకో ఊరు వెళ్ళాక అక్కడ శిష్యులందరు కల్సి మాంసం తెచ్చుకుని వండుకున్నారు. తింధాం అని పెట్టుకున్నారు. అందులో ఒకడు లేచి "ఓరే! ఎటూ తింటున్నాం మాంసం దీనితో బాటు కొంచెం కల్లుకూడా తాగుదాంరా బాగుంటుంది! అన్నాడు. మళ్లీశిష్యులల్లో రెండు పార్టీలొచ్చేశాయి. కొంతమంది కల్లుతాగివచ్చి మాంసం తిన్నారు.

బాగా తాగితిన్నారేమో, ఒకళ్ళ మీద ఒకళ్ళు తూలిపోసాగారు. ఇంతలో ఆ వూరి పెద్దగారి అమ్మాయి చెరువులో నీళ్ళుతేవడానికి వెళుతోంది.. శిష్యులు ఆ అమ్మాయిని చూశారు అల్లరి పెట్టారు. ఆ అమ్మాయి వాళ్ళతండ్రికి చెప్పింది. ఊరి జనం వచ్చి శిష్యుల్ని చితక్కొట్టారు.

ఈ సంగతి కనిపెటిన సాదూజీ శిష్యుల్ని మందలించాడు. వాళ్ళంతా ఘల్లున ఏడ్చేసి జరిగింది. చెప్పారు. సాధూజీ నవ్వారు. తప్పులేదునాయనా, నేను చేసినట్టల్లా మీరు చేయవలసిందే, నేను మాంసం తింటే మీరు తినాల్సిందే కాని నేను కల్లు తాగలేదు కదా! ఎందుకు తాగారు మీరు? నిజం చెప్పాలంటే మాంసం తినిన పాపం పోవడానికి నేనో పనిచేస్తాను మీరు ఆ పనిచేయండి?" అన్నాడు.

అలాగే అన్నారు శిష్యులు. వెంటనే సాధూజీ బాగా మరుగుతున్న సీసం తెప్పించాడు. "మాంసం తిన్న పాపం పోవడానికి వేడి వేడి సీసం స్వాహా అనేసి గడగడా తాగేశాడు."

శిష్యులకి మతిపోయింది. "సీసం తాగేస్తే ఇంకేమైనా ఉందా! మేంచచ్చిపోతాం మీరంటే మహత్మ్యం ఉన్నవారు గనుక తాగారు" అన్నారు.

"అలాగే మాంసం కూడా నా అంతవాళ్ళు అయితేనే గాని నేను చేసినవి చెయ్యకూడదు పరిస్థితులను బట్టి భక్తుల ప్రేమను బట్టి కొన్ని చేస్తూంటాం. మీలాంటి చిన్న వాళ్ళందరూ ఈలాగే చేస్తే పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లువుతుంది అని శిష్యులతో గుణపాఠం చెప్పాడు సాధూజి.

# కల్తీ పండితులు

అనీత, వినీత చాలా తెలివైన పిల్లలు. తండ్రి చాలా కాలం విదేశాల్లో ఉండేవారు. పిల్లలకి బొత్తిగా మాతృభాష తెలుగుసరిగా రావడం లేదని మాతృభాష మరిచిపోకూడదని మన దేశం వచ్చారు.

అనీత, వినీతలను ఫస్టు ఫారంలో చేర్పించారు. ముందుగా తెలుగు మాష్టారు వచ్చారు. ఆయన పాఠం మొదలుపెట్టారు. ముందుగా పద్యాలు చెప్పసాగారు.

"చతురంబోధి పరీత భూవలయు" అంటూ చెప్పారు.

అంటే నాలుగు సముద్రలున్నాయని చెప్పారు.

తర్వాత పద్యంలో యిలా ఉంది సప్తపాదోధి వేలాపలయిత అంటే దీని ఆకారం 7 సముద్రాలున్నాయి. అని తెలుస్తోంది.

అనీత, వినీత లేచి నిలబడి మాష్టారూ ఇందాక చదురంభోధి అన్నారు. యిప్పుడు సప్తపాధోధి అంటున్నారు. ఇంతకీ సముద్రాలు నాలుగా? ఏడా? అని ప్రశ్నించారు.

ఉలిక్కి పడ్డారు తెలుగు మాష్టారు. "ఇలాంటి వెదవ ప్రశ్నలు వెయ్యకూడదు చెప్పింది వినండి అంతే" అని కోపడ్డారు ఇంతలో బెల్ అయింది. తెలుగుమాష్టారు వెళ్ళారు. సోషల్ మాష్టారు వచ్చారు.



మాష్టారు పాఠం మొదలు పెట్టారు. ప్రపంచంలో పసిఫిక్, అరేబియా, ఆర్కిటిక్, అంట్లాంటిక్, బంగాళాఖాతం అని ఐదు సముద్రాలున్నవి.

మన దేశానికి మూడు వైపులా సముద్రము, ఒకవైపు కొండలూ కలవు. ఉత్తరాన, హిమాలయ కొండలు, తూర్పున బంగాళఖాతం, పశ్చిమమున అరేబియా సముద్రం, దక్షిణమున హిందూ సహా సముద్రము కలవు. అని చెబుతున్నారు సోషల్ మాష్టారు.

అనీత, వినీత లేచి మాష్టారు సముద్రాలు ఐదు అని చెప్పారు. అందులో హిందూ మహాసముద్రం లేదు. ఇండియా సరిహద్దుల్లో హిందూ మహాసముద్రం ఉందంటున్నారు. తెలుగు మాష్టారు ఒకసారి నాలుగు అని ఓసారి ఏడు అనీ చెప్పాడు. మేము చిన్న పిల్లలము దయచేసి చెప్పండి. ఇంతకీ నాలుగా? ఐదా? ఆరా? ఏడా? అని అడిగారు.

"ఏడుసారు నోరుముయ్యండి పెద్ద తెలిసినట్లు?" అని సోషల్ మాష్టారు ఆ చిన్న పిల్లల్నిద్దర్ని మందలించబోయాడు. ఇంతలో బెల్ మ్రోగడంతో ఆయన వెళ్ళిపోయాడు.

ఈ సారి లేక్కలు మాష్టారు వచ్చారు. వస్తూనే లాభనష్టాల మీద లెక్కలు చెప్పడం ప్రారంభించారు.

మాష్టారు : ఒకడు ఒక లీటరు రెండు రూపాయిల చొప్పున పది లీటర్లు పాలుకొని అందులో పది లీటర్లు నీళ్ళు కలిపి 1 లీటరు 3 రూపాయలకు చొప్పున అమ్మిన లాభమా? నష్టమా? ఎంత అని పిల్లలను అడిగారు. ఎవ్వరూ తెలియదని చెప్పారు. వెధవల్లారా ఎవ్వరికీ తెలియదు. ఏవోయ్ విదేశాలునుండి వచ్చిన పిల్లలూ మీరు చెప్పండి.

అనీత చెప్పింది. లాభమో నష్టమో నాకు తెలియదు కాని మష్టారు, పాలల్లో నీళ్ళు కలిపితే 6 నెలలు జైలు శిక్ష మాత్రం వేస్తారండి.

వినీత చెప్పింది అంతేకాదు మాష్టారు, ఇలా పాలల్లో నీళ్ళు కలిపితే లాభాలు వస్తాయి అని లెక్కలు చెప్పడం వల్ల పిల్లలకి కల్తీ వ్యాపారం నేర్పుతున్నారని కేసుపెట్టి మాష్టారుకి రెండునెలలు జైలు శిక్ష వేస్తారండి.

అనీత వినీత ఇలా చెప్పేసరికి మాష్టారుకి మతిపోయినట్లయింది. “ఏడిసార్లెండోయ్ లెక్కను లెక్కలా చూడాలి అంతే” అన్నాడు. ఇంతలో బెల్ కొట్టారు. ఆయన వెళ్ళిపోయారు.

ఆ రాత్రి భోజనాల దగ్గర అనీత వినీతలను వాళ్ళనాన్న అడిగాడు. “ఏలా వుంది స్కూలు? ఎలా ఉంది చదువు? అని ! కల్తీ స్కూలు కల్తీ చదువులు, కల్తీ మాస్టర్లు ఇంకేం అడక్కు” అని గబగబ లేచి నిద్రకి వెళ్ళిపోయారు అనీత వినీతలు.

# అవసరానికే నీతులు

వెనకటికి ఓ గొప్ప మతాధికారి– విదేశాలలో ప్రయాణం చేస్తూన్నాడు. ఒక దరిద్రుడు ఆయన్ని చూశాడు. చూసి “ఓహో! ఆయనెవరో నామతానికి చెందిన వారిలా వున్నాడు ఈయన్ని సహాయం అడిగితే చేస్తాడు” అనుకున్నాడు.



అనుకోగానే ఆదరిద్రుడు మతాధికారిని కల్సుకున్నాడు. తన దరిద్రం గురించి కష్టాల గురించి చెప్పుకున్నాడు. మతాధికారి జాలి పడ్డాడు. రోజు పూజలు అవీ చెయ్యాలి అలా చేస్తే  కష్టాలు తీరతాయి.

దరిద్రుడు ఆలోచనలో పడ్డాడు. పూజలు అవీ చేసేటన్నిడబ్బులుంటే కష్టాలెందుకుకొస్తాయి. కాని అని మతాధికారి చెప్పాడు గనుక. 'అలాగేలెండి' అనేశాడు.

ఇలా మాట్లాడుకుంటూ ఉండగానే మధ్యాహ్నం అయిపోయింది. దరిద్రుడికి ఆకలి దంచేయసాగింది. ఏమైనా తిందామంటే డబ్బులులేవు. మతాధికారిని డబ్బురూపంలో అడగాలంటే కొంచెం అభిమానం అడ్డువచ్చింది.

ఇంతలో చాలామంది పెద్దలూ ధనవంతులూ కల్సి మంచి మంచి పలావులూ అవీ తెచ్చియిచ్చారు. మతాధికారి వారితో మాట్లాడుతూనే తినసాగారు. ఇంక ఉండలేకపోయాడు. దరిద్రుడు.

"అయ్యా! నాక్కూడా ఆకలేస్తోంది కొంచెం పెట్టండి" అని అడిగేశాడు. చుట్టూ ఉన్నజలం కసిరేశారు.

"తప్పు అలా అడక్కూడదు గొప్పవాల్ళు పెడితేనే తినాలి" అన్నారు. నిజమే అన్నాడు మతాధికారి

అదేమిటండి! అలా అంటారు. మనకు కలిగిన దానిని ఇతరులతో పంచుకొని తినాలి అని మన మత గ్రంథంలో ఉంది కదా! మరి ఈ మతాధికారి ఇలా ఎవరికీ కొంచెం కూడా పెట్టకుండా తినవచ్చున్నా? అని అడిగాడు దరిద్రుడు.

మతాధికారి నవ్వి "నా సంగతి సరే నువ్వు చెప్పిన నీతి క్రిందే మరో నీతి ఉంది గుర్తుందా పరుల సొమ్ముకు ఆశించకుము అని అందువల్ల ఈ పలావుకు ఆశపడటం తప్పునాయనా ఇతరులతో పంచుకుతినుము అంటే నీలాంటి దరిద్రులతో కాదు మా అంతస్తుకు తగ్గ వాళ్ళతో అని అర్థం అని చెప్పి పంపేశాడు.

నీతి నీతులు చెప్పేవాళ్ళేగాని ఆచరించేవాళ్ళు లేరు.

నీతులు సామాన్యులు కోసమే కాని గొప్పాళ్ళకోసం కాదు.

నీతులు నీళ్ళలాంటివి చెంబులో వేస్తే చెంబులాగా, గ్లాసులోపోస్తే గ్లాసులాగా అయిపోతాయి. నీళ్ళులాగే నీతులు కూడానూ, ఎవడి అవసరానికి వాడో నీతి వాడుకుంటున్నాడు.

# లంచం తీసుకునేవాడు

కామేశం ప్రభుత్వోద్యోగం చేస్తున్నాడు. ఉద్యోగం చేస్తున్నంతకాలం లంచం లేనిదే ఏ ఫైలు కదిపేవాడు కాదు. పాపం పుణ్యం లేకుండా ఇష్టమొచ్చినట్లు లంచాలు తీసుకుంటూ రిటైర్ అయ్యేసరికి చాలా ధనము కూడబెట్టాడు.



కొద్ది కాలానికి కామేశం మంచంపట్టాడు. అతనికి బి.పి., షుగరు మొదలగు జబ్బులతో చివరి దశలో ఉన్నాడు. అతనిని నరకానికి తీసుకువెళ్ళటానికి యమభటులు వచ్చారు. వారిని చూడగానే కామేశం విషయం గ్రహించి "బాబ్బాబూ' మీకెంత డబ్బు కావాలన్నా ఇస్తాను. ఎంతకావాలో చెప్పండి  నన్ను మాత్రం నరకానికి తీసుకెళ్ళకండి. స్వర్గానికి తీసుకెళ్ళండి" అన్నాడు.


యమభటులు కామేశం వైపు కోపంగా చూసి ఇలా అన్నారు. "లంచాలు తీసుకున్న పాపానికి నీవు కొంతకాలం నరకంలో వుండాలి. ఆ తరువాత కొంతకాలానికి స్వర్గానికి పంపాలనుకున్నాము. నీవు చేసుకొన్న కొంత పుణ్యంతో కొంతకాలం స్వర్గంలో ఉండేవాడివి కానీ ఇప్పుడు మాకు లంచమివ్వాలనుకున్నందుకు ప్రతిఫలంగా ఎప్పుడూ నరకంలోనే వుండిపోతావు" అన్నారు.

"లంచం తీసుకోవటమే కాదు, ఇవ్వటం కూడా నేరమే అని మా భూలోకంలో ప్రభుత్వం చట్టం చేసింది. అయితే ఇక్కడ కూడా మీకు ఆ రూలు ఉందా! అని అనుకుంటూ బిక్కచచ్చిపోయాడు  కామేశం.

"రూల్ ఈజ్ రూల్‌ఫర్ ఆల్" అని బిగ్గరగా నవ్వి కామేశాన్ని నరకానికి తీసుకుపోయారు యమభటులు.

# దెయ్యం చేసిన మేలు

రంగాపురంలో వీరయ్య అనే రైతుండేవాడు అతడి భార్య కామాక్షమ్మ అని విధాల భర్తకు తగిన భార్య ఆ దంపతులకు రాధ ఒక్కతే కూతురు. ఆ ఏడు వర్షాలు పడకపోవడంతో పంటలు పండలేదు. ఫలితంగా వీరయ్య అప్పులు చేయాల్సి వచ్చింది. అతడి అవసరం కనిపెట్టిన వడ్డీవ్యాపారి భూషయ్య ఎక్కువ వడ్డీమీద అప్పిచ్చాడు.



రెండో సంవత్సరం కూడా వానలపడకపోవడంతో వీరయ్య తన పొలం పక్కనే ఉన్న మోతుబరి పుల్లయ్య పొలంలోని నీరు కావాలని ఆడిగాడు. పుల్లయ్యకు చాలా ఎక్కువ పొలముంది. అందులో ఒక మూలగా ఆయన పెద్ద చెరువు తవ్వించుకున్నాడు.

వీరయ్య ఎంత అడిగినా పుల్లయ్య ససేమిరా అన్నాడు. ఈలోగా భూషయ్య తనబాకీ తీర్చకపోతే పొలం స్వాధీనం చేసుకుంటానంటూ గొడవ చేశాడు. ఇవన్నీ అలాగుంటే విమలకు అనుకోకుండా ఓ చక్కని సంబంధం కుదిరింది. కుర్రాడు అందగాడు. ఆస్థిపరుడు, రాధంటే ఇష్టపడ్డాడు. కాని కుర్రాడి తండ్రికి ఐదువేల వరహాలు ఉన్నపళంగా కట్నంకావాలిట.

ఇలాంటి పరిస్థితులో ఏం చేయాలో తోచక వీరయ్యకు తలనొప్పిగా తయారయ్యింది. అప్పుడు కామక్షమ్మ భర్తతో “మీ చిన్ననాటి స్నేహితుడు రంగయ్య మాధవాపురంలో ఉంటున్నాడుగా ఆయన భాగ్యవంతుడు ఇప్పుడు నీ కష్టాలు ఆయనే తీర్చగలడు ఆయనకు కబురుపంపు” అంది.

వీరయ్య రంగయ్యకు పరిస్థితి తెలియ చేస్తూ కబురుపంపాడు. నాలుగురోజులు గడిచినా ఎలాంటి బదులు రాలేదు. భార్య హెచ్చరించగా ఇక లాభం లేదని తనే బయల్దేరి కొంత దూరం వెళ్లాక విశ్రాంతి కోసమని ఓ చెట్టుకింద అగి "ఇప్పుడు  నా పరిస్థితి ప్రయాణం చేసేదిలా లేదు. రంగయ్య పెద్ద వరహాల మూటతో నాకెదురు వస్తే ఎంత బావుండును. " అని అనుకున్నాడు.

అంతలోనే చిత్రంగా రంగయ్య అలా వచ్చాడు. అతని చేతిలో పెద్ద సంచి ఉంది. అతడు వీరయ్యను అప్యాయంగా పలకరించి "నేను ఇబ్బందుల్లో సాయపడాలని వచ్చాను... ఇంటికి పోదాం పద" అన్నాడు వీరయ్య సంతోషంగా రంగయ్యను తనింటికి తీసుకువెళ్ళాడు. ముందుగా రంగయ్య పెద్ద మనుషులను పిలిపించి, భూషయ్య బాకీ చెల్లుచేసి పత్రాలను చింపివేశాడు. ఆతర్వాత వియ్యంకుడ్ని పిలచి నలుగురి సమక్షంలో ఆయన కోరిన డబ్బిచ్చి పెళ్ళి మూహూర్తాన్ని పెట్టించాడు. రంగయ్య తిన్నగా భూపతి ఇంటికి వెళ్ళి వీరయ్య పొలంలోకి నీరు విడిచి పెట్టమన్నడు. పుల్లయ్య దానికి ఒప్పుకోలేదు.

'సరే –అనుభవిస్తావు' అంటూ రంగయ్య అక్కడి నుంచి వచ్చేశాడు. ఆ తర్వాత పాలేళ్ళు పుల్లయ్య పొలానికి నీరు తోడుతుంటే అది తిన్నగా వీరయ్య పొలానికి చేరుకుని అతని పొలం చక్కగా తడిసింది. విషయం తెలుసుకున్న పుల్లయ్య మండిపడ్డాడు. ఈ విషయాన్ని గ్రాధికారికి ఫిర్యాదు చేశాడు.

గ్రామాధికారి పుల్లయ్య ఫిర్యాదును కొట్టిపారేసేవాడు, కాని అప్పటికే ఆయనకు మరో ఇద్దర్నించి ఫిర్యాదులందాయి రంగయ్య నుండి అందుకున్న వరహాలు భూషయ్యకు, వీరయ్య వియ్యంకుడికి అచ్చిరాలేదు. అవి చిల్లపెంకులుగా మారిపోయాయట. వీరయ్య తమపై మంత్రగాడిని ప్రయోగించాడని వారు గ్రామాధికారికి  ఫిర్యాదు చేశారు.

దానితో గ్రామాధికారి వారిని వెంటబెట్టుకుని వీరయ్య ఇంటికి బయలుదేరితే మార్గం మధ్యలో రంగయ్య ఎదురయ్యాడు.

"వీడేమంత్రగాడు! అంటూ రంగయ్యకు ఫిర్యాదు చేసిన వారు పట్టుకున్నారు."


"మీరేమంటున్నారో నాకు తెలియండంలేదు. నా మిత్రుడు వీరయ్య కబురుపంపితే చుడ్డానికి వస్తున్నాను. ఇంకా అతడిని నేను చూడనేలేదు" అన్నాడు రంగయ్య.

నిజా నిజాలు తేల్చడానికి  అందరూ వీరయ్య ఇంటికి వెళ్ళి ఆశ్చర్యపోయారు. వీరయ్య ఇంట్లో వీరయ్య, రంగయ్య కులాసాగా కబుర్లు చెప్పుకుంటున్నారు. గ్రామాధికారి వద్ద ఒక రంగయ్య వీరయ్య  వద్ద ఒక రంగయ్య అందరూ ఆశ్చర్యపడి చూస్తుండుగా వీరయ్య వద్ద నున్న రంగయ్య" నేను మంత్రగాడినికాదు. ఒక దెయ్యాన్ని  మూడు మంచి పనులు చేస్తే నాకీ రూపం పోతుందని ఓ  యోగి చెప్పాడు. అందుకే చెట్టు కింద వీరయ్య మాటలు విని, రంగయ్య రూంలో అతనికి సాయ చేసి, అనుకున్నది సాధించాను అని పొంగిపోయింది.

విషయం తెలుసుకున్న అందరూ ఎవరిదారిన వారు వెళ్ళిపోయారు.

# రాము ఔదార్యం

రామాపురంలో ఓ ఉన్నతపాఠశాల వుండేది. ముత్యం మాస్టారు ఆ పాఠశాలలో ఏడు, ఎనిమిది తరగతులలో తెలుగు బోధించేవారు. ఆయన ఆదర్శ ఉపాధ్యాయుడు కూడా.




సూర్యం మాస్టారు పిల్లలకు చక్కగా అర్థమయ్యేలా బోధించడమేగాక పిల్లలో క్రమశిక్షణ, నైతిక విలువలు, పెద్దలపట్ల గౌరవం, వినయ విధేయతలు పెంపొందించేందుకు మోరల్ పీరియడ్‌లో అనేక కథలు చెప్పేవారు.

సూర్యం మాస్టారు సత్యం విలువను బోధించేందుకు సత్యహరిశ్చంద్రుడి కథను, దయాగుణాన్ని దాని ప్రోస్థ్యాన్ని తెలుసుకునేందుకు రంతి దేవుని కతను చెప్పేవారు. జీవకారుణ్య సిద్దాంతాన్ని అహింసను ప్రబోధించిన సిద్ధార్ధుడి కథను, దాతృత్వాన్ని వివరించే శిబి, కర్ణుల గాధలను చెప్పేవారు. అంతేకాకుండా దేశభక్తుల గాధలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారు.

పిల్లలు సూర్యం మాస్టారు చెప్పేకథలను శ్రద్ధగా వినేవారు. రాము అనే విద్యార్థిని సూర్యం మాస్టారంటే విపరీతమైన అభిమానం. సూర్యం మాస్టారు కథలంటే అతడు చెవికోసుకునేవాడు. రాము పేదవాడైనప్పటికీ చదువులోనూ, ఆటలలోనూ మంచి ప్రతిభ కనపరచడం వల్లే ఉపాధ్యాయులంతా అతనిని ఎంతగానో అభిమానించేవారు.

రాముని తమ దగ్గరకు పిలిచి అతనికి ఉచితంగా పుస్తకాలు ఇచ్చేవారు. తెలియని పాఠాలు ఇంటి కొచ్చి మరీ చెప్పించుకోమనేవారు. సూర్యం మాస్టారైతే రాముకు తన ఇంట్లో భోజనవసతి కూడా ఏర్పాటు చేశారు.

దాంతో రాము ఎప్పుడూ సూర్యం మాస్టారు ఇంటిలోనే ఉంటూ వారింట్లోనే మనిషిలా మెలుగుతూ చక్కగా చదువుకోసాగాడు.

ఒకసారి సూర్యం మాస్టారు తన క్లాసులో అహింసా పరమోధర్మః! అన్న విషయాన్ని చెబుతూ గౌతమ బుద్ధుని గురించి తెలుపుతూ, బుద్ధుడి పేరు మొదట సిద్ధార్థుడని, అతడు రాజభోగాలను త్యజించి బోధివృక్షం కింద పన్నిండేండ్లు తపస్సు చేసి బుద్ధివికసించాక బుద్ధుడయ్యాడని చెప్పారు. జీవహింసను మాన్పడానికి ఎంతో కృషి చేశారు. అతడి బాల్యంలో దేవదత్తుడనే రాజకుమారుడు ఆకాశంలోని రాజహంసకు బాణంతో కొట్టి నేలపడవేయగా దానిని రక్షించాడు. నాదంటే నాదని ఇద్దరూ వివాదం పడగా చివరకు రక్షించినవాడే సిద్ధార్థుడే గొప్పవాడు. అతడికే రాజ హంస చెందుతుందని రాజైన శుద్ధోదనుడు తీర్పు ఇచ్చిన కథను సూర్యం మాస్టారు చెప్పి భూతదయ ఎంతో గొప్పది. ఎందుకంటే మనిషికి జ్ఞానముంది, నోరు వుంది, అడిగి మరీ తన అవసరాలు తీర్చుకోగలడు. కానీ జంతువులకు, పక్షులకు ఆశక్తిలేదు కదా! అని పిల్లలకు బోధించారు సూర్యం మాస్టారు,

రాము మనసులో సూర్యం మాస్టారి మాటలు గాఢంగా నాటుకున్నాయి. అతడి హృదయం పశుపక్ష్యాదుల పట్ల ప్రేమతో నిండిపోయింది. ఒకసారి సూర్యం మాస్టారు తనవాచీ చెడిపోగా దానిని రాముకిచ్చి షాపులో ఇచ్చిరమ్మన్నారు.

వాచీతో బయలుదేరిన రాముకి నడిబజారులో రోడ్డుపై ఒక అందమైన పిల్లి పిల్ల పడుకుని ఉండటం కనిపించింది. కాస్త దూరంలో ఓ కారు స్పీడుగా వస్తోంది. అంతే రాము మరేమీ ఆలోచించక ఆ పిల్లిపిల్లను తన చేత్తోపట్టుకుని దూరంగా విసిరేశాడు. పిల్లిపిల్ల  ఎతికింది. కాని రాము కాలు కారు కిందపడి నజ్జునజ్జయింది. వాచీ ముక్కలు ముక్కలైంది. రాముని వెంటనే ఆసుపత్రిలో చేర్చి ఈ విషయాన్ని  సూర్యం మాస్టారుకి చెప్పారు. అక్కడిజనం విషయం తెల్సిన సూర్యం మాస్టారు  హుటాహుటిన ఆసుపత్రికి వచ్చి రాముని పలకరించి పరామర్శించారు.

బాధతో ఉన్నరాము "నేను చేసింది తప్పా! పిల్లిపిల్లను ఆపద నుండి కాపాడాను. కానీ మీ వాచీ ముక్కలైంది. క్షమించండి? అన్నాడు. ఆ మాటలకు సూర్యం మాస్టారు చలించిపోయి" వెధవ వాచీ పోతే  పోయింది. నువ్వు చేసింది. ఒప్పే బాబూ! కాకపోతే మంచితోపాటు చెడు కూడా వుంటుందని అర్థమైంది' అన్నాడు. పేపరు ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న అధికారులు రాముకి, కృత్రిమకాలు పెట్టించారు.

అనంతరం రాముకి ప్రతీ ఏటా సాహస బాలలకు ఇచ్చే అవార్డును ఇచ్చి సత్కరించారు.

# జంటను కలిపిన దెయ్యాలు

రాయగూడెం అనేగ్రామానికి దక్షిణ ప్రాంతంలో మగదెయ్యాలు, ఉత్తరప్రాంతంలో ఆడదెయ్యాలుండేవి. తూర్పుదిక్కున అంతా అడవి. ఆ ఊరి నుంచి రాకపోకల పశ్చిమదిక్కున మాత్రమే బాటసారులు సాగిస్తుండేవారు. ఆదారి చాలా చుట్టుదారి కావడం వల్ల ఆ ఊరునించి రాకపోకల తక్కువగా ఉండేవి.



రాయగూడెంలోనే వనజ, సూర్యం అనే దంపతులు నివసిస్తూ ఉండేవారు. వారు అస్తమానూ గొడవపడుతూ ఉండేవారు. అయినదానికీ, కానిదానికీ దెబ్బలాడుకునేవారు. కోపం వచ్చినప్పుడల్లా సూర్యం “నీకు బదురు ఉత్తర ప్రాంతంలో ఉన్న ఆడదెయ్యాన్ని పెళ్ళిచేసుకోవాల్సిందే” అంటుండేవాడు. భర్తతో గొడవ పెట్టుకున్నప్పుడుల్లా దక్షిణ ప్రాంతంలో ఉన్న మగదెయ్యాన్ని పెళ్ళిచేసుకుంటే సుఖపడేదానిని వనజ అంటూ ఉండేది. అర్ధరాత్రి వరకూ వారలా వాదులాడుకుంటూ ఉండేవారు.

అయితే రాత్రిపూట తిరిగే దెయ్యాలు కొన్ని వీరి మాటలు విన్నాయి. వెంటనే తమరాజు, రాణిలకు ఈ విషయాన్ని చేరవేశాయి.

దెయ్యాల రాజుకు మానవ యువతిని, దెయ్యాలరాణికి మానవ యువకుణ్ణి పెళ్ళి చేసుకోవాలని కోరిక కల్గింది. వెంటనే అంతకు కోరిక తీరే సమయం ఎదురు చూడసాగాయి.

ఇలా ఉండగా ఒక రోజు వనజ సూర్యంల గొడవ శృతిమించింది. కోపంతో ఇద్దరూ ఇల్లు వదిలిపెట్టి బయటకు వెళ్ళిపోయారు. సూర్యం ఉత్తర ప్రాంతంవైపు, వనజ దక్షి ప్రాంతంవైపు దారితీశారు.

వనజ తాముండే చోటుకురాగానే తమ రాజుకు తగిన భార్య లభించిందన్న ఆనందంతో ఈ కబురు రాజుకి అందించి, వనజ చేతిలో పెద్ద పళ్ళానుంచాయి. పళ్ళెంలో ముళ్ళతో చేసిన కిరీటాలున్నాయి.

దెయ్యాలను చూడగానే వనజకు గుండెదడ పట్టుకుంది. ఆమె బిత్తర చూపులు చూస్తుంటే "నీ మనసులో కోరిక మాకు తెలుసు. మారాజు నిన్ను పెళ్ళిచేసుకోవాలని ఎదురుచూస్తున్నారు. ఈ నగలు అలంకరించుకో.,... అవతల విందు భోజనం తయారౌతుంది. అంటూ చెప్పాయి.

తాను నిజంగా దెయ్యాల మధ్య పడ్డానని తెలుసుకుంది వనజ. అయితే వాటినుంచి ఎలా తప్పించుకోవాలా? అని ఎదురు చూస్తుండగా దెయ్యాల వంట ప్రారంభమయింది. రకరకాల జంతువులను చంపి కూరగా వండుతున్నాయి. తేళ్ళను, మండ్రగబ్బల్ని పచ్చడి చేస్తున్నాయి. ఈ దృశ్యాన్ని చూడలేలేక వనజ పళ్ళాన్ని పారేసి అక్కడి నుంచి పారిపోనారంభించింది. అయితే ఇది గమనించిన దెయ్యాల రాజు మాత్రం వనజ వెంట పడ్డాడు.

దెయ్యాలరాజు తనను వెంబడిస్తూన్నాడని అర్థంకాగానే వనజ, తన శక్తినంతటినీ కూడగట్టుకునిపరుగు తీసింది.

అర్థరాత్రి కావడం వల్ల వీధులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. వనజ వెంట దెయ్యాలరాజు పరుగు తీస్తున్నాడు. సరిగ్గా ఇలాంటి అనుభవమే. అటు సూర్యానికి ఎదురైంది. సరిగ్గా ఇద్దరూ ఒకే సమయానికి ఇల్లు చేరుకుని తలుపులు మూసుకున్నారు. అప్పుడు తెలిసొచ్చింది. ఇద్దరూ ఒకరినొకరు క్షమాపణలు చెప్పుకొని ఇక ముందు వాదులాడుకోకూడదని ఒట్టుపెట్టుకున్నారు.

దానికి దెయ్యాల రాణి సరేనంది.

ఇద్దరూ పెళ్ళి చేసుకోవడం వల్ల మనసంతా కలసినట్టుగా ఉండడానికి మార్గం దొరికింది. ఈ విషయంలో సహకరించే నీకు కృతజ్ఞతలు అంటూ దెయ్యాలరాణిని మెచ్చుకున్నాడు.

అనంతరం ఆ రెండు దెయ్యాలు ఘనంగా పెళ్ళిచేసుకున్నాయి. రెండు దెయ్యాలు ఒకటి కావడంతో, ఇక రాయగూడెం శివారు ప్రాంతంలో ఉండడానికి ఇష్టంలేక దెయ్యాలు ఆగ్రామం వదిలి వెళ్ళిపోయాయి వనజ, సూర్యాల వల్ల గ్రామానికి దెయ్యాల బెడద తగ్గిందని గ్రామస్తులు సంతోషించారు.

# పారని పథకం

ఓకీకారణ్యంలో ఓ నక్కకి తాను మృగరాజులా అయ్యి పెత్తనం చెలాయించాలన్న కోరిక పుట్టింది. అయితే తన కోరిక తీరే మార్గం కోసం వెదుకుతుండగా అనుకోకుండా ఆ అడవిలో నివసించే మృగరాజుకి జబ్బుచేసి జంతువులను వేటాడడానికి బయటకు




రావడం మానేసింది. నక్కకి ఇది మంచి అవకాశం. తన కోరికను వెంటనే తీర్చుకోవాలన్న నిర్ణయానికొచ్చింది నక్క.

అది వెంటనే మృగరాజులా రంగులు పూనుకొని ఆడవిలోకి వచ్చి చిన్న చిన్న జంతువుల్ని బెదిరిస్తూ" నాకు ఆకలిగా ఉంది. వెంటనే నాకు భోజన ఏర్పాట్లు చేయండి" అంది.

నక్కను నిజంగా మృగరాజే అనుకున్న చిన్న చిన్న జంతువులన్నీ ఆ రోజు నక్కకు భోజన ఏర్పాట్లు చేశాయి.

ఆమర్నాడు నక్క మరలావచ్చి "తాను బయటకు రాలేకపోతున్నాని, కనుక తనకు భోజనం తనుండే నివాసం వద్దకే పంపించమని గర్జించింది.

నక్కరూపంలో ఉన్న మృగరాజు వల్ల అనేక ఇబ్బందులు కల్గుతున్నా, అవేమీ పట్టించుకోకుండా రోజు ఆహారం పంపిస్తూన్నాయి.

ఆ ఆహారాన్ని తిని నక్కబాగా బలిసింది.

ఇలా ఉండగా కొంతకాలానికి అసలైన మృగరాజుకి ఆరోగ్యం చేకూరింది. అది ఎప్పటిలా అడవిలోకి వచ్చింది. మృగరాజులిద్దరూ తమ కళ్ళముందుకు కనిపించేసిరిక ఏది నకిలిదో తెలియలేదు జంతువులకు.


నక్కతానే అసలైనమృగరాజంటే, తానే అసలైన మృగరాజని మృగరాజు వాదింపులు సాగాయి. సరిగ్గా ఇదే సమయంలోఉన్నట్టుండి వర్షం కురవడం మొదలు పెట్టింది.

అయినప్పటికీ వాటి వాదనను ఆరెండూ విరమించుకోలేదు. అయితే వర్షం నీళ్ళకి మాత్రం తనవంటికి పూసుకున్న రంగులన్నీ నీటిలో కొట్టుకుపోయాయి.

విషయం తెలుసుకున్న మృగరాజు, ఆగ్రహిస్తూ నక్కను వెంటనే చంపేసింది.

# కలిప్రభావం

ఒక సారి కైలాసంలో పార్వతి పరమేశ్వరులు కొలువతీరి ఉండగా నారదుడు వచ్చి "పరమేశ్వరా...కలియుగంలో నానాటికీ అధర్మం పెరిగిపోతుంది. ఇక సత్యమంటారా మచ్చుకైనా కనిపించదు రాత్రిమాట పగలు, పగలు మాట రాత్రి అనలేందటూ బొంకే



స్వార్థపరులున్నారు. స్వయాన ఒక కడుపున పుట్టిన బిడ్డల్లోనే ఐక్యత లోపించింది ప్రభూ..." అన్నాడు.

"అవును....నారదా...పూజలు, వ(త్రాలు అసలే లేవు. కేవలం డబ్బు సంపాదనకై నానాగడ్డి పరుస్తున్నారు. ఇది కలియుగ ప్రభావం" అన్నాడు పరమేశ్వరుడు.

తల్లి తండ్రుల మధ్య, భార్య భర్తల మధ్య, అన్నదమ్ముల మధ్య, అవగాహన లోపించి స్వార్థం చోటు చేసుకుంటోంది.... ప్రభూ పార్వతి చెప్పింది. "వీధికో దేవాలయాన్ని నెలకొల్పి ఆ డబ్బును తమ స్వార్థానికి వాడుకుంటున్నారు ప్రభూ...."" అన్నాడు నారథడు.

'కర్మను తప్పించుకోలేదు నారదా' ని చిరునవ్వుతో పలికాడు పరమేశ్వరుడు అనంతరం నారదుడు వెళ్ళిపోయాడు.

అయితే తనకు భూలోకం వెళ్ళాలనివుంది. అనుమతి ఇవ్వమని పరమేశ్వరుడ్ని అడిగింది. పార్వతి.

పరమేశ్వరుడు సరేనన్నాడు.

పార్వతి, పరమేశ్వరులిద్దరూ నందిపై భూలోకంలో విహరిస్తూన్నారు. కొంతదూరం వెళ్ళేసరికి "ఆ ప్రాణిపై ఇద్దరూ వెళుతున్నారు–ఆ ప్రాణిని బాధపట్టేవారు వీరు దేవుళ్ళా" అన్నారు కొందరు.

ఆ మాటలు విన్న పార్వతీ పరమేశ్వరులు కాలినడక నడుస్తున్నారు. ప్రక్కన నంది నడుస్తోంది.

"ప్రక్క వాహనం పెట్టుకుని నడిచివెళ్తున్నారు ఇంత తెలివి తక్కువ వాళ్ళు దేవుళ్ళా" అన్నారు మరి కొంతమంది.

ఆ మాటలు విని పరమేశ్వరుడు నంది ఎక్కి పక్కన పార్వతి నడిచివెళుతోంది. "చూడండి... అర్థనారీశ్వరుడట భార్యని నడిపిస్తూ తానుమాత్రమే వాహనమెక్కాడు" అన్నాడు కొందరు.

అప్పుడు పరమేశ్వరుడు వాహనందిగి పార్వతిని ఎక్కించి పక్కన నడుస్తున్నాడు. పతియేదైవంగా కొలిచే స్త్రీ భర్తను గౌరవించక ఎలా వాహనం మీద వెళుతుందో అన్నారు కొందరు.

చూశావా పార్వతి... మనుషుల మనస్తత్వాలు. మనము ఏ పని చేసినా ఏదో ఒక వంక పెడతారా... కనుక మనం వారి మాటలను పట్టించుకోకుండా మానవ సేవే మాధవ సేవని భావించి కృషిచేయాలి. అలాంటి వారి జీవితాలు ధన్యమౌతాయన్నాడు.

"ఔను ప్రభూ మీరు చెప్పింది వాస్తవమే" స్వార్థాన్ని విడనాడి అంకిత భావంతో ఏ మానవుడు జీవితాన్ని గడుపుతాడో అతనిని కలిపురుషుడు ఏమీ చేయలేడు అంది పార్వతి.

# మాతృ భాష

శ్రీకృష్ణ దేవరాయులు అష్టదిగ్గజాలటా కొలువు తీరి కవితా గోష్ఠి సాగిస్తున్న సమయంలో ఓ పండితుడు వచ్చాడు. ఆ పండితునికి రాని భాషంటూ లేదు. విశేషం ఏమిటంటే యే భాషనైనా అవలీలగా ఆ భాష వారు పలికేటంత జాసువుగా, సరళంగానూ ఏలగల ప్రజ్ఞాశాలి.




ఆయన సభలోకి ప్రవేవించడంతో శ్రీకృష్ణదేవరాయులు స్వాగతం పలికి ఆసనమున కూర్చుండిబెట్టి కవిదిగ్గజాలనందరిని పరిచయం చేసి, అతనికి కుశల ప్రశ్నలను అడిగారు. అందుకా పండితుడు మహారాజా నాదే దేశం, నేనెచటివాడిని అన్నది కాదు నా యొక్క విశేషం సంస్కృతాంధ్రం, ద్రవిడ, కొంకణ, సింహళాది అనేక భాషలు నేర్చినవాడిను ఆయా భాషలు ధారాళంగా మాట్లాడగలను. ఎంత ధారాళంగా అంటేవాటిలో నా మాతృభాష యేదో గుర్తించలేనంతగా అన్ని భాషలను ఎంతో స్పష్టంగా ప్రౌఢంగా మాట్లాడగలగడం నాకున్న ప్రజ్ఞ. ప్రభువులు గ్రహిస్తే ఆయాభాషల్లో ప్రవచిస్తాను. మీరు మీ కవిదిగ్గజాలు అవధిరించాలని విజ్ఞప్తి అయితే నాదొక కోరిక మీ కవి దిగ్గజాలు ఆసాధారణ ప్రతీభా సంపన్నులని మీరు సారస్వత సరసులని మీ కొలవుకు వచ్చాను.

నా మాటలు విని నేనే భాషకు చెందినవాడినో చెప్పగలిగితే వారికి నా జోహారు, కాని నాడు గుర్తించలేనంత ప్రౌడిమ నీకున్నదని గమనించి నన్ను సత్కరించి మీ వారికున్న మిన్నయైన బిరుదునివ్వాలి అన్నాడు.

ఈ అద్భుత విద్యా ప్రావీణ్యత పట్ల ఆశక్తి కలిగి ఉపక్రమించమన్నారు. పండితుడు అనర్గళంగా విక్రమించి చెప్పండి. నా మాతృభాష ఏదీ? అన్నాడు ఎవరికి చిక్కలేదు. ఒకర్నొకరు చూసుకున్నారు. రామలింగడు రేపటి ఉదయం చెబుతాను. అంత వరకూ వీరిక సకల మర్యాదలతో విడిచి ఏర్పాటు చేయించండి అన్నాడు. ఆ ప్రకారం శ్రీకృష్ణదేవరాయులు ఏర్పాటు చేశారు.

ఆ రాత్రి రెండు  జాముల గడిచేసరికి అందరూ గాఢనిద్రలో వుండగా రామలింగడు పండితుని వసతిలోనికి వెళ్ళాడు. రాజు చేత విందు సత్కారులతో ఆ పండితుడు హింసతూలికా తల్పం మీద గాఢ నిద్రలో వున్నాడు. వెళుతూనే రామలింగడు ఆ పండితుని వెన్ను మీద ఫెడీలుమనేల చరిచాడు. చచ్చానురా తండ్రీ అంటూ గట్టిగా అరిచాడు.

పండితున్ని పరుండండి స్వామి అని ఓదార్చి మర్నాడు దుర్బారుల తమరు తెలుగువారు అన్నాడు. అదెలా అని అడ్డు ప్రశ్నవేయగా, ఎవరికైనా ఆనందమైనా, బాధ అయినా మాతృభాషలోనే పలకడం జన్మలక్షం  అని వివరించి గతరాత్రి అది గుర్తించడానికి తమవారి వెన్ను చరిచినందుకు క్షమించమని అన్నారు.

రామలింగడి యుక్తికి రాయులు, కవులతో పాటు పండితుడు కూడా ఎంతో అనందించాడు.

